PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 290 | విజయవాడ, మంగళవారం 23 మే 2023 | 8 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Tuesday 23 May 2023 | Rs

ఓపెన్ స్కూల్ ఫలితాలు విడుదల

- టెన్త్‌లో 48.82, ఇంటర్‌లో 58.78 శాతం ఉత్తీర్ణత

• లోపలి పేజీలో.. •

ఇఎపి సెట్‌కు 90.35 శాతం హాజరు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇఎపి సెట్-2023 బైపిసి విభాగం పరీక్షకు 90.35 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ మేరకు ఉన్నత విద్యామండలి కార్యదర్శి నజీర్ అహ్మద్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు నిర్వహించిన తొలి సెషన్‌కు 24,355 మందిని ఉన్నత విద్యామండలి కేటాయించింది. వీరిలో 24,267 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం 3 నుంచి 6 గంటల వరకు నిర్వహించిన రెండో సెషన్‌కు 24,267 మందిలో 21,932 మంది హాజరయ్యారు. మొత్తం 48,622 మందికి 43,929 (90.35 శాతం) హాజరయ్యారు. ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఈ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 136 పరీక్ష కేంద్రాలను ఉన్నత విద్యామండలి ఏర్పాటు చేసింది.

కేతు విశ్వనాథ్‌రెడ్డి కన్నుమూత

ప్రజాశక్తి- కడప అర్బన్

దిగ్గజ సాహితీ వృక్షం నేలకొరిగింది. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, ప్రముఖ కథా రచయిత, రాయలసీమ కథారత్న ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి (84) సోమవారం తెల్లవారు జామున 5.30 గంటలకు ప్రకాశం జిల్లా ఒంగోలులోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో గుండెపోటుతో హఠాన్మరణం చెందారు.

ఆయనకు భార్య పద్మావతమ్మ, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తెలుగు సాహిత్యంలో కథకునిగా, విద్యావేత్తగా, పరిశోధకునిగా నిరంతర సృజనశీలిగా సుప్రసిద్ధులైన ఆయన 1939 జులై 10న కడప జిల్లా ఎర్రగుంట్ల మండలం రంగసాయిపురంలో కేతు వెంకటరెడ్డి, నాగమ్మ దంపతులకు జన్మించారు. విద్యార్థి దశ నుంచి విశ్వవిద్యాలయ ఆచార్యుల వరకు తెలుగు భాషను, సాహిత్యాన్ని గ్రంథ రచనల ద్వారా, సాహిత్య సభల ద్వారా, ఆకాశవాణి ద్వారా దూర విద్య ద్వారా అందించడానికి కేతు నిరుపమాన కృషి చేశారు. విశ్వనాథరెడ్డి అంత్యక్రియలు ఆయన సొంతూరులో బుధవారం మధ్యాహ్నం జరగనున్నాయి. ఆయన మృతికి రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి తదితరులు సంతాపం తెలిపారు.

శరత్ బాబు ఇకలేరు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

టాలీవుడ్ సీనియర్ నటులు శరత్‌బాబు (71) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో ఇబ్బందిపడుతోన్న ఆయనను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో కుటుంబ సభ్యులు చేర్పించారు. చికిత్స పొందుతూ సోమవారం తుదిశ్వాస విడిచినట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. శరీరం మొత్తం విషతుల్యం (సెప్సిస్) కావడంతో కిడ్నీలు, ఊపిరి తిత్తులు, కాలేయం ఇతర అవయవాలు దెబ్బతిని ఆయన మరణించారని వైద్యులు వెల్లడించారు. శరత్‌బాబు మరణవార్తతో తెలుగు చిత్రపరిశ్రమలో విషాదం నెలకొంది. ఆయన మృతికి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. శరత్‌బాబు భౌతికకాయాన్ని ఆస్పత్రి నుంచి ఫిల్మ్ చాంబర్‌కు తరలించారు. సోమవారం రాత్రి చెన్నైకి తీసుకెళ్లి మంగళవారం అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు. శరత్‌బాబు తల్లిదండ్రులు సుశీలాదేవి, విజయశంకర దీక్షితులది శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస. 1973లో విడుదలైన రాజరాజ్యం సినిమాతో హీరోగా సినీ ప్రస్థానం ప్రారంభించారు. 250కు పైగా చిత్రాల్లో నటించారు. నటి రమాప్రభను వివాహమాడిన శరత్‌బాబు..వ్యక్తిగత కారణాలతో విడిపోయారు.

కర్నూలు కలెక్టరేట్‌కు ప్రదర్శనగా వెళ్తున్న ఉపాధి కూలీలు అగ్రభాగాన బివి.రాఘవులు

బందరుకు పూర్వవైభవం

- నిర్మాణ పనుల ప్రారంభోత్సవంలో సిఎం జగన్
- 26న అమరావతిలో 50 వేల మంది పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి- కృష్ణా ప్రతినిధి, కలెక్టరేట్ (కృష్ణా)

మరో రెండేళ్లలో బందరుకు పూర్వవైభవం రాబోతోందని, దాని రూపురేఖలు మారబోతున్నాయని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి అన్నారు. ఈ నెల 26న రాజధాని అమరావతిలో 50 వేల మందికి ఇళ్ల పట్టాల పంపిణీ చేయనున్నామని తెలిపారు. కృష్ణా జిల్లా మచిలీపట్నం ఉత్తర మండలం తపిసపూడి గ్రామంలో రూ.5,254 కోట్లతో చేపట్టిన బందరు గ్రీన్ ఫీల్డ్ పోర్టు నిర్మాణ పనులకు సోమవారం ఆయన భూమి పూజ చేశారు. ముందుగా తపసిపుడి గ్రామానికి చేరుకున్న ముఖ్యమంత్రి... సముద్రుడికి పట్టు వస్త్రాలు సమర్పించి పూజలు చేశారు. మచిలీపట్నం పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పైలాన్‌ను ఆవిష్కరించారు. 2.2 కిలోమీటర్ల పొడవైన పోర్టు బ్యాక్ వాటర్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మచిలీపట్నంలో జరిగిన బహిరంగ సభలో ఇక్కడ సముద్ర వర్తకానికి వందల సంవత్సరాల చరిత్ర ఉందన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా తొలిదశలో ఇక్కడ రూ.5,550 కోట్లతో పోర్టును నిర్మిస్తున్నట్లు తెలిపారు. నాలుగు బెర్తుల ద్వారా 35 మిలియన్ టన్నుల సరకు రవాణా జరగనుందన్నారు. ట్రాఫిక్ పెరిగే కొద్దీ బెర్తుల సంఖ్య పెంచుతూ 116 మిలియన్ టన్నులకు సరుకు రవాణాను విస్తరించుకునే అవకాశం ఉందని తెలిపారు. దీంతో, మన రాష్ట్రంతోపాటు తెలంగాణ, ఛతీస్‌గఢ్, కర్ణాటక రాష్ట్రాలకు ప్రయోజనం ఉంటుందన్నారు. పోర్టుకు కనెక్టవిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణంలో భాగంగా 6.5 కిలోమీటర్ల దూరంలో ఉన్న 216 జాతీయ రహదారిని, 7.5 కిలోమీటర్ల దూరంలో ఉన్న గుడివాడ-మచిలీపట్నం రైల్వే లైన్‌ను, బందరు కాలువ నుంచి రోజుకు 0.5 మిలియన్ లీటర్ల నీటిని తీసుకురావడానికి 11 కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మించి అనుసంధానం చేస్తామని తెలిపారు. గతంలో బందరు జిల్లా కేంద్రంగా ఉన్నా ఒక్క అధికారీ ఇక్కడ ఉండేవారు కాదని, ఇప్పుడు కలెక్టర్‌తో సహా యంత్రాంగం మొత్తం ఇక్కడే ఉంటోందన్నారు. బందరులో ఇప్పటికే రూ.420 కోట్లతో ఫిషింగ్ హార్బర్ పనులు, రూ.550 కోట్లతో మెడికల్ కళాశాల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.

బందరు గ్రీన్ ఫీల్డ్ పోర్టు నిర్మాణ పనుల ప్రారంభోత్సవంలో భాగంగా తపసిపుడి గ్రామంలో సముద్రుడికి పూజలు చేస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి

మచిలీపట్నానికి చంద్రబాబు ద్రోహం

మచిలీపట్నానికి చంద్రబాబు తీరని ద్రోహం, తీవ్ర అన్యాయం చేశారని, పోర్టు రాకుండా ఆటంకాలు సృష్టించారని జగన్ విమర్శించారు. బందరుకు పోర్టు రాకపోతే అమరావతికి డిమాండ్ ఉంటుందని భావించి కుట్ర చేశారన్నారు. పోర్టు రాకూడదని వేల ఎకరాలను కొనుగోలు చేశారని, తాను అమరావతిలో కొన్న భూముల రేట్లు పెంచుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు. ఇప్పుడు బందరు మిగతా 2లో

ఐక్య పోరాటాలతో 'ఉపాధి' పరిరక్షణ

వ్యకాస నాయకులు బివి రాఘవులు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ఐక్యపోరాటాల ద్వారా ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పరిరక్షణకు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కర్నూలు ధర్నా చౌక్‌లో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ అధ్యక్షతన సోమవారం ధర్నా జరిగింది.

ఈ ధర్నాలో బివి.రాఘవులు మాట్లాడుతూ వామపక్షాలు, పేదల పోరాట ఫలితంగా ఉపాధి హామీ చట్టం వచ్చిందని తెలిపారు. కాంట్రాక్టర్లు, పెట్టుబడిదారులు ఈ చట్టం పోవాలని కోరుకుంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధి కార్మికులు పట్టణానికి వెళ్లేలా, చట్టాన్ని నిర్వీర్యం చేసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తోందని విమర్శించారు. కనీసం వంద రోజులు పని కల్పించాల్సి ఉన్నా 80 రోజులే పని కల్పిస్తున్నారని, వేతనాలు సకాలంలో చెల్లించడం లేదని, వేసవి అలవెన్స్ ఇవ్వడంలేదని తెలిపారు. నిత్యం కరువుతో అల్లాడే కర్నూలులాంటి ప్రాంతాల్లోని పేదలను ఉపాధి చట్టం ఆదుకొంటోందని, వలసల నివారణను కొంతవరకు దోహదం చేస్తోందని అన్నారు. పని ప్రదేశాల్లో నీరు, నీడ, మెడికల్ కిట్ వంటి కనీస సౌకర్యం కల్పించాలని చట్టం చెప్తున్నా ఎక్కడా అమలు కావడం లేదని తెలిపారు. ఉపాధి కార్మికుల మధ్య కులం, మతం చిచ్చుపెట్టి తగదాలు రాజేయాలని కేంద్రం చూస్తోందని విమర్శించారు. చేసిన పనికి సకాలంలో డబ్బులు ఇవ్వకుండా ఈ చట్టాన్ని నాశనం చేయాలని చేస్తోందని, జగన్ ఢిల్లీ వెళ్లి ప్రదక్షిణలు చేస్తున్నారు తప్ప ఉపాధి కార్మికుల కూలి బకాయిల గురించి అడగడం లేదని, మోడీని నిలదీసే దమ్ము, ధైర్యం జగన్‌కు లేదని దుయ్యబట్టారు. ఉపాధి హామీ చట్టం వ్యవసాయ కార్మికుల హక్కని, దాని పరిరక్షణకు కేంద్రాన్ని ఎదురొడ్డి పోరాడాలని కోరారు. అదానీ, అంబానీలకు ఉపయోగపడే చట్టాలను అమలు చేస్తూ వారికి ఉపయోగపడని చట్టాలను తీసేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు.

అనంతరం ధర్నా చౌక్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ డాక్టర్ జి.సృజనకు వినతిపత్రం అందజేశారు. పని ప్రదేశంలో పడి గాయపడిన చిన్న తుంబలానికి చెందిన ఈశ్వరమ్మ... రాఘవులును కలిశారు. తనకు ప్రభుత్వం నుంచి ఏ పరిహారమూ అందలేదని ఆమె తెలిపారు. వినతిపత్రం ఇస్తున్న సమయంలో ఆమె సమస్యను కలెక్టర్‌కు రాఘవులు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి.నారాయణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ, సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి అంజిబాబు, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గురుశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

భర్తే హంతకుడు

- ఆర్థిక లావాదేవీలు, అనుమానంతో హత్య
- స్నేహితుడిపై నెట్టేసే యత్నం • నిందితుడి ఆచూకీ లభ్యం : ఎస్పి

లోపలి పేజీలో..

రూ.1,000 నోట్లను ప్రవేశపెట్టం



న్యూఢిల్లీ : రూ.1,000 నోట్లను తిరిగి ప్రవేశపెట్టబోమని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రూ.2,000 నోట్ల స్థానంలో ఇతర నగదును ఇవ్వడానికి బ్యాంక్‌ల వద్ద సరిపడ మూల్యం అందుబాటులో ఉందన్నారు. చలామణిలో ఉన్న కరెన్సీలో రూ.2,000 నోట్ల వాటా కేవలం 10.18 శాతం మాత్రమేనని దాస్ పేర్కొన్నారు. క్లీన్ నోట్ పాలసీలో భాగంగా వివిధ విలువ చేసే నోట్లలో కొన్ని సిరీస్‌లను ఆర్‌బిఐ అప్పుడప్పుడూ ఉపసంహరిస్తుందని, ఆ స్థానంలో కొత్త సిరీస్‌లను విడుదల చేస్తుందని తెలిపారు. అదే విధంగా రూ.2 వేల నోట్లను కూడా ఉపసంహరించినట్లు తెలిపారు. గతంలో రూ.1000, రూ.500 నోట్లను రద్దు చేసినప్పుడు ఏర్పడిన నగదు కొరతను ఎదుర్కోవడానికి రూ.2000 నోట్లను ప్రవేశపెట్టామని, ఆ లక్ష్యం నెరవేరడంతో ఉపసంహరించుకుంటున్నామని చెప్పారు. సెప్టెంబర్ 30 వరకూ రూ.2,000 నోట్లను బ్యాంకుల్లో డిపాజిట్ చేయవచ్చన్నారు. పెద్ద మొత్తంలో చేసే డిపాజిట్లను తనిఖీ చేసే అంశాన్ని ఆదాయ పన్ను శాఖ చూసుకుంటుందన్నారు.

కర్నూలు విశ్వభారతి హాస్పిటల్ ముందు అవినాష్ రెడ్డి అనుచరులు

కర్నూలులో టెన్షన్... టెన్షన్

- సిబిఐ బృందం రాకతో ఉత్కంఠ
- అవినాష్‌రెడ్డి అరెస్ట్ కోసం అంటూ ప్రచారం

ప్రజాశక్తి- యంత్రాంగం

కర్నూలులో సోమవారం ఉద్రిక్తత నెలకొంది. సిబిఐ బృందం రాకతో వాతావరణం వేడెక్కింది. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఎంపి అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేస్తారన్న ప్రచారంతో అవినాష్‌రెడ్డి తల్లి లక్ష్మమ్మ చికిత్స పొందుతున్న కర్నూలులోని విశ్వభారతి ఆస్పత్రి వద్దకు ఆదివారం అర్ధరాత్రి నుంచే వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. దీంతో, ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. ఆస్పత్రి వద్దకు వెళ్లే మార్గాన్ని తమ ఆధీనంలోకి తీసుకొని పహారా కాశారు. కొత్త వ్యక్తులను ఎవరినీ లోపలికి అనుమతించలేదు. సోమవారం ఆరుగురు సిబిఐ అధికారులు కర్నూలుకు చేరుకున్నారు. కర్నూలు ఎస్‌పి జి.కృష్ణకాంత్‌తో చర్చలు జరిపారు. మూడుసార్లు నోటీసులు ఇచ్చినా అవినాష్‌రెడ్డి విచారణకు హాజరు కాకపోవడంతో అరెస్టు చేసేందుకు సిద్ధమవుతున్నట్టు ఎస్‌పికి తెలిపినట్లు సమాచారం. అవినాష్‌రెడ్డిని అరెస్ట్ చేస్తే శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందని వారికి ఎస్‌పి తెలిపినట్లు తెలుస్తోంది. దీనిపై డిజిపిని సంప్రదిస్తామని ఎస్‌పి చెప్పినట్లు సమాచారం. అవినాష్‌రెడ్డి అరెస్ట్‌కు రాష్ట్ర పోలీసులు సహకరించడం మిగతా 2లో

ఆ లావాదేవీలు అనుమానాస్పదం

- సుప్రీంకోర్టుకు తెలిపిన నిపుణుల కమిటీ
- విచారణ జరుగుతోందని నివేదన

• లోపలి పేజీలో.. •

నిషేధిత కార్బిన్ చిత్రం జూన్ 25న ప్రదర్శన

• లోపలి పేజీలో.. •

నార్కోటిక్ పరీక్షలకు సిద్ధం

- బ్రిజ్ భూషణ్ ఛాలెంజ్‌ను స్వీకరించిన రెజ్లర్లు

ఉదారవాద విధానాలతో దేశానికి ముప్పు

- ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా బహిరంగ సభలో వక్తలు
- విశాఖలో ప్రారంభమైన ఆరో జాతీయ మహాసభ

ప్రతినిధుల సభలో మాట్లాడుతున్న హేమలత

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

నయా ఉదారవాద ఆర్థిక విధానాలతో ప్రభుత్వ రంగం, సహజ వనరులన్నీ కార్పొరేట్లచే లూటీ చేయబడి దేశ ఆర్థిక వ్యవస్థకు ముప్పు వాటిల్లుతుందని సిఐటియు జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.హేమలత ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం విశాఖలోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆరో అఖిల భారత మహాసభ ప్రతినిధుల సభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోపన్యాసం చేశారు. ప్రపంచం ఆర్థిక సంక్షోభంలో ఉందని, తాజాగా అమెరికాలోని మూడు బ్యాంకులు మూతపడ్డాయని, స్విట్జర్లాండ్‌లోనూ ఇదే స్థితి కనిపిస్తోందని అన్నారు. దేశంలోని పెట్టుబడిదారులు ఈ సంక్షోభం నుంచి బయటపడేందుకు ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి కార్మికుల హక్కులపై దాడి చేయడం, ఆర్థిక వ్యవస్థలను కాజేసే పథక రచనలు, సహజ వనరులను దోచేసే వ్యూహాలతో ముందుకెళ్తూ మరింత బలోపేతమవుతున్నారన్నారు. కార్మికులు, రైతాంగం ఐక్యమై పోరాటాల్లో పాల్గొని విశాల ప్రజానీకం మద్దతును కూడగట్టి ఉద్యమిస్తే తప్ప ఈ ప్రయివేటీకరణ విధానాలను తిప్పికొట్టడం సాధ్యమని తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయాలనుకోవడం దారుణమన్నారు. రానున్న కాలంలో దేశ కార్మికవర్గం నయా ఉదారవాద విధానాలను ఓడించేందుకు పోరాటాలను ఉధృతం చేయాలని కోరారు.

సిఐటియు జాతీయ కార్యదర్శి కె.ఉమేష్ మాట్లాడుతూ.. దేశంలో 2019లో రెండోసారి మోడీ అధికారం చేపట్టాక ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ నేషనల్ మానిటైజేషన్ పాలసీ కింద కార్పొరేట్లకు కట్టబెట్టడం, అందుకు తగ్గట్టుగా కార్మిక చట్టాలను మార్చేసి ఉద్యోగులు, కార్మికులపై దాడిచేయడం ఉధృతమైందన్నారు. కర్ణాటకలో విద్యుత్, ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్లను అసెట్స్ మానిటైజేషన్ పేరుతో రూ.29 వేల కోట్ల విలువైన ఆస్తులను అమ్మకానికి పెట్టిన ఫలితంగా అక్కడి ప్రజలు బిజెపికి బుద్ధి చెప్పారన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 5న బిజెపి ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై ఢిల్లీలో లక్షల మంది కార్మికులు, ఉద్యోగులతో జరగనున్న కన్వెన్షన్‌లో 'దేశ రక్షణ నినాదాలు' మార్మోగనున్నాయన్నారు. బిజెపికి లోక్‌సభలో మెజారిటీ ఉండొచ్చేమోగానీ వీధుల్లో లేదని తెలుసుకోవాలన్నారు. సిఐటియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగానికి, పోరాటాలకు మిగతా 2లో

ఉపాధ్యాయ బదిలీల ఉత్తర్వులు విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయ బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతిచ్చింది. ఇందుకు సంబంధించిన జిఓ 47ను పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ సోమవారం విడుదల చేశారు. ఎనిమిదేళ్లు ఒకే పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు, ఐదేళ్లుగా ఒకే పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు కచ్చితంగా బదిలీ కావాల్సి ఉంటుంది. గతంలో బదిలీకి దరఖాస్తు చేసుకోవాలంటే రెండేళ్ల సర్వీస్ నిబంధన ఉండేది. కొత్తగా ఈ నిబంధనను తొలగించింది. సున్నా సర్వీస్ ఆధారంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కలిగించింది. జిల్లా యూనిట్‌గా వెబ్‌కౌన్సెలింగ్ ఆధారంగా ఈ బదిలీలు జరగనున్నాయి. 2023 మే 31 నాటికి ఉన్న ఖాళీల ఆధారంగా జరుగుతాయి. ఎయిడెడ్ నుంచి విలీనమైన ఉపాధ్యాయులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. 2025 మే నాటికి ఉద్యోగ విరమణ పొందేవారికి బదిలీల నుంచి మినహాయింపు ఉంటుంది. కేటగిరి 1, 2, 3లలో 10 శాతం పోస్టులను ప్రభుత్వం బ్లాక్ చేస్తుంది. ప్రతి ఏడాదికీ సర్వీస్ పాయింట్లు 0.5గా ఉంటాయి. 4వ కేటగిరికి 5 పాయింట్లు, మూడో కేటగిరికి 3, 2వ కేటగిరికి 2 చొప్పున పాయింట్లు ఉంటాయి. 70 శాతం కంటే అంగవైకల్యం ఉన్నవారికి, వితంతువులకు, కేన్సర్, గుండె, న్యూరో వంటి మిగతా 2లో

దుండగులు దగ్ధం చేయడంతో అగ్నికి ఆహుతి అవుతున్న ఇళ్లు

మణిపూర్‌లో మళ్లీ హింసాకాండ

- ఇళ్లను తగలబెట్టిన దుండగులు
- మరోసారి కర్ఫ్యూ అమలు

ఇంఫాల్ : బిజెపి పాలిత మణిపూర్‌లో హింసాకాండ ఆగడం లేదు. రాష్ట్రంలో మళ్లీ తాజాగా అల్లర్లు చెలరేగాయి. ఇంఫాల్ తూర్పు జిల్లాలో న్యూ చెకాన్ ప్రాంతంలో సోమవారం రెండు ఇళ్లను దుండగులు తగులపెట్టారు. సోమవారం మధ్యాహ్నం బలవంతంగా దుకాణాలను మూయించిన సాయుధ దుండగులు ఆ తరువాత వారి ఇళ్లను దగ్ధం చేశారు. సమాచారం తెలిసిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న ఆర్మీ సిబ్బంది పరిస్థితిని అదుపులోకి తేవడానికి బాష్పవాయువును ప్రయోగించారు. దీంతో కొంతమంది గాయపడ్డారు. మరోవైపు ఇళ్లను తగులబెట్టిన సంఘటనకు నిరసనగా స్థానికులు ఆందోళనకు దిగారు. రోడ్లపై టైర్లను తగులబెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సంఘటనతో ఇంఫాల్ తూర్పు జిల్లాలో మళ్లీ కర్ఫ్యూను అమల్లోకి తెచ్చారు. గతంలో సడలించిన నిబంధనలను మళ్లీ కఠినతరం చేశారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ 'రాష్ట్రంలో సాధారణ స్థితిని పునరుద్ధరించడానికి ఇదే సమయం' అని చెప్పిన కొన్ని గంటల్లోనే మళ్లీ హింసాకాండ చెలరేగడం విశేషం. బిజెపి ప్రభుత్వ అసమర్థతతోనే మళ్లీ హింస చెలరేగిందని విమర్శలు వెళువెత్తుతున్నాయి. ఈ నెల 3 నుంచి కుకీలు, మైతీలకు మధ్య ఘర్షణలు ప్రారంభమైన మిగతా 7లో

విమానంలో గుండెపోటుతో ప్రయాణికుడు మృతి

ప్రజాశక్తి-గన్నవరం

ఏలూరు జిల్లా నిడదవోలుకు చెందిన వృద్ధుడు చుక్క నూకరాజు (85) సోమవారం ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానంలో గుండెపోటుతో మతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. నూకరాజు గత కొంతకాలంగా షార్జాలో కూలి పనులు చేసుకుంటూ అక్కడే ఉంటున్నారు. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానంలో షార్జా నుండి గన్నవరం బయలుదేరి వచ్చారు. ఎయిర్‌పోర్టుకు విమానం చేరుకునే సమయంలో అకస్మాత్తుగా అతనికి గుండెపోటు రావడంతో మృతిచెందారు. మృతదేహాన్ని బంధువులు ఆయన స్వగహం తీసుకెళ్లారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

బందర్ పోర్టుకు ఉత్తుత్తి శంకుస్థాపన

- టిడిపి మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సిఎం జగన్ మూడోసారి బందర్ పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గతంలో ఈ పోర్టు నిర్మాణాన్ని తప్పుపట్టి ఇప్పుడు నిర్మిస్తున్నానంటూ కొత్తనాటకానికి తెరలేపారని విమర్శించారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పవర్ పర్చేజ్ కార్పొరేషన్ నుంచి రుణం తీసుకోవడానికి, కమీషన్ల కోసమే జగన్ బందర్ పోర్టు నిర్మాణానికి ఉత్తుత్తి శంకుస్థాపన చేశారని ఆరోపించారు. బందర్ పోర్టు సహా ముఖ్యమంత్రి చేస్తున్న ప్రారంభోత్సవాలన్నీ గతంలో చంద్రబాబు చేసినవేనని మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ప్రభుత్వాన్ని రద్దు చేసుకునే పరిస్థితిలో ఉన్న జగన్ ఆఖరి నిమిషంలో హడావుడి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు.

పండ్ల తోటల రైతులను ఆదుకోవాలి

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దెబ్బతిన్న పండ్ల తోటల రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు వి కృష్ణయ్య, కార్యదర్శి కె ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ నెల 21న సాయంత్రం నుంచి రాత్రి వరకు రాష్ట్రంలోని తూర్పుగోదావరి, అన్నమయ్య, నంద్యాల, సత్యసాయి, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కురిసిన వడగండ్ల వాన, గాలి భీభత్సానికి వందలాది ఎకరాల్లో బొప్పాయి, మామిడి, అరటి, వరి, బంతిపూలు, టమోటా వంటి పంటలు దెబ్బతిన్నాయని, పలుచోట్ల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు నేలకొరిగాయని పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వైఎస్ఆర్ జిల్లా కలసపాడు మండలం తెల్లపాడు గ్రామానికి చెందిన గొర్రెల కాపరి కాకర్ల గురవయ్య పిడుగు పడి మరణించారని, చిత్తూరు జిల్లాలో గాలివాన భీభత్సానికి ఇంటి పైకప్పు ఎగిరి రెండేళ్ల చిన్నారి సావిత్రి మృతి చెందారని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

టిసిఎస్‌కు బిఎస్ఎన్ఎల్ 4జి ఆర్డర్

- రూ.1500 కోట్ల పరికరాల సరఫరా

న్యూఢిల్లీ : టిసిఎస్ నేతృత్వంలోని కన్సోరియం రూ.1500 కోట్ల విలువ చేసే బిఎస్ఎన్ఎల్ 4జి నెటవర్క్ ఆర్డర్‌ను సొంతం చేసుకుంది. టాటా గ్రూప్ అనుబంధ సంస్థ అయిన తేజస్ నెట్‌వర్క్స్ కన్సార్టియం బిఎస్ఎన్ఎల్‌కు రేడియో యాక్సెస్ నెట్‌వర్క్ పరికరాలను సరఫరా చేయనుంది. అదే విధంగా సేవలను అందించనుంది. బిఎస్ఎన్ఎల్ నుండి రూ.15,000 కోట్ల విలువైన ముందస్తు కొనుగోలు ఆర్డర్‌ను పొందినట్లు టిసిఎస్ సోమవారం తన రెగ్యూలేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. బిఎస్ఎన్ఎల్ పాన్ ఇండియా 4జి ప్రాజెక్ట్ కోసం వేసిన వేలంలో తేజస్ నెట్‌వర్క్స్ విజయవంతంగా బిడ్‌ను దక్కించుకుందని వెల్లడించింది. కోర్ డొమైన్ మొబైల్ నెట్‌వర్క్‌లో వివిధ ముఖ్యమైన విధులను నిర్వహించనున్నామని పేర్కొంది. వీటిలో కనెక్టివిటీ, మొబిలిటీ మేనేజ్‌మెంట్, అథెంటికేషన్, ఆథరైజేషన్, సబ్‌స్రయిబర్ డేటా, పాలసీ మేనేజ్‌మెంట్ మొదలైనవి ఉన్నాయని ఆ సంస్థ వెల్లడించింది.

ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేయొద్దు

- 200 రోజుల పని దినాలు కల్పించాలి
- పని ప్రదేశంలో వసతులు కల్పించాలి
- రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-యంత్రాంగం

ఉపాధి పనిని ఒక్కపూట నిర్వహించాలని, వేసవి అలవెన్సులు ఇవ్వాలని, పని ప్రదేశంలో పనిముట్లు, టెంట్లు, మెడికల్ కిట్లు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన ఉపాధి కార్మికులు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద ధర్నాలు, ఆందోళనలు చేశారు. 200 రోజులు పని కల్పించాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని, వేతనంపై పే స్లిప్పులు ఇవ్వాలని, చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని నినాదాలు చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. తొలుత స్థానిక గణేష్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. 'ఉపాధి చట్టాన్ని పరిరక్షించండి.. పని దినాలు పెంచండి.. రోజు కూలి రూ.600 ఇవ్వండి' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కలెక్టరేట్ ముందు బైఠాయించి ఆందోళన చేశారు. ధర్నాలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టానికి సాంకేతిక సమస్యలను సృష్టించి కార్మికులను పనులకు దూరమయ్యేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని తెలిపారు. మోడీ చెర నుంచి ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డ్వామా పీడీ రామాంజినేయులకు అందజేశారు. గుంటూరు కలెక్టరేట్ వద్ద ధర్నాలో సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ వంకాయలపాటి శివ నాగరాణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు. దీనిని పోరాటాలతో తిప్పికొట్టాలన్నారు. బడ్జెట్‌లో ఉపాధి హామీకి రూ.2.40 లక్షల కోట్లు కేటాయించాలని కోరారు. విజయనగరం జిల్లా కలెక్టరేట్ వద్ద నేతలు మాట్లాడుతూ ఉపాధి కార్మికులపై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, ఉపాధిని లేకుండా చేసే నూతన పద్ధతులను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం డౌనూరు పంచాయతీ తులబడ గ్రామంలో ఉపాధి హామీ పనులను సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై.అప్పలనాయుడు, ప్రజా సంఘాల నేతలు పరిశీలించారు. పని ప్రదేశంలో ఎటువంటి సౌకర్యాలూ లేకపోవడంతో ఉపాధి కూలీలలో కలిసి నిరసన చేపట్టారు. విఆర్.పురం మండలం రేఖపల్లి పంచాయతీ ఉమ్మడివరం ముత్తయ్యచెరువులో ఉపాధి పనులను సిపిఎం సర్పంచ్ పూనం సరోజిని, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పూనం సత్యనారాయణ పరిశీలించి ఉపాధి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

విజయనగరం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఉపాధి కార్మికులు, నేతలు

5 ప్రత్యేక సెలవులు సెకెండ్ ఎఎన్ఎంలకు వర్తింపజేయాలి

- ఎపి గవర్నమెంటు కాంట్రాక్టు 2వ ఎఎన్ఎం యూనియన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఇతర డిపార్టుమెంట్లలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ మహిళా ఉద్యోగులకు వర్తించే 5 ప్రత్యేక సెలవులను సెకెండ్ ఎఎన్ఎంలకు వర్తింపజేయాలని ఎపి గవర్నమెంటు కాంట్రాక్టు 2వ ఎఎన్ఎం యూనియన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు విజయవాడలో సోమవారం జరిగిన యూనియన్ రాష్ట్ర సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సమావేశంలో నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక జరిగింది. గౌరవాధ్యక్షులుగా ఎవి నాగేశ్వరరావు, అధ్యక్షులుగా ఎం స్వాతి, ప్రధాన కార్యదర్శిగా కె రవీనాజ్యోతి, కోశాధికారిగా ఎం నారాయణమ్మ, ఉపాధ్యక్షులుగా జి సంధ్యారాణి (గుంటూరు), పి జ్యోతిలక్ష్మి (నెల్లూరు) ఐ ఝాన్సీరాణి (బాపట్ల), పి మరియమ్మ (అంబేద్కర్ కోనసీమ), రాష్ట్ర కార్యదర్శులుగా ఎ మణి (ఏలూరు), ఆదిలక్ష్మి (అనంతపురం), పి లీలారాణి (కాకినాడ), ప్రశాంతి (కృష్ణా), రాష్ట్ర కమిటీ సభ్యులుగా యు సీత (గుంటూరు), జి నిర్మల (కడప), దేవకి (నెల్లూరు), ఎ రాజేశ్వరిదేవి (బాపట్ల) మాధవి (ప్రకాశం), పి వసంత (ప్రకాశం), శోభ (కర్నూలు), జ్యోతి (అన్నమయ్య) ఆదిలక్ష్మి (శ్రీకాకుళం) ఎల్ శశికళ (పశ్చిమగోదావరి), ఎం పార్వతి (శ్రీకాకుళం) ఉన్నారు.

కూల్చివేత ఉత్తర్వుల్లో కారణాలు ఉండాలి

- మున్సిపాల్టీలకు హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మించిన ఇళ్ల కూల్చివేత చర్యలు తీసుకునేముందు బాధితుల వాదనలను పరిగణనలోకి తీసుకోవాలని, కూల్చివేతకు నిర్దిష్ట కారణాలను బాధితులకు తెలియజేయాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. నిర్దిష్ట నమూనాలో ప్రింట్ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా కూల్చివేతకు ఇచ్చే ఉత్తర్వులు చెల్లుబాటు కాబోవని స్పష్టం చేసింది. నమూనా ప్రింటెడ్ ఫారాలపై ముక్తసరిగా బాధితుల వాదనను తిరస్కరించడం చెల్లదని తేల్చి చెప్పింది. బాధితుల గోడు విన్నాక తగిన కారణాలను పొందుపరుస్తూ కూల్చివేతపై అనుకూల లేదా వ్యతిరేక ఉత్తర్వులు జారీ చేయాలని జస్టిస్ రవినాథ్ తిల్హరీ తీర్పు చెప్పారు. ఈ తీర్పు ప్రతిని మున్సిపల్‌శాఖ ముఖ్య కార్యదర్శికి పంపాలని, అన్ని మున్సిపాల్టీలూ తమ ఆదేశాల్ని కచ్చితంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఏలూరులోని రెండంతస్తుల భవనంలో కొంత భాగాన్ని కూల్చివేతకు మున్సిపల్ కార్పొరేషన్ ఇచ్చిన నోటీసును ఐ రత్నప్రసాద్ సవాల్ చేసిన వ్యాజ్యంలో పైవిధంగా ఉత్తర్వులు జారీ చేశారు. పిటిషనర్ వాదనలను పరిగణనలోకి తీసుకోలేదని న్యాయవాది సి వెంకయ్య చెప్పారు. నిర్మాణం తొలగింపునకు కారణాలు వివరించలేదన్నారు. మున్సిపల్ కమిషనరు జారీ చేసిన ఉత్తర్వుల్ని హైకోర్టు పరిశీలించింది. పరస్పర విరుద్ధమైన విషయాలు ఆ ఉత్తర్వుల్లో ఉన్నాయని గుర్తించింది. కార్పొరేషన్ కమిషనరు వెంకటకృష్ణను వ్యక్తిగతంగా విచారణకు పిలిచి ఆరా తీసింది. నిర్దిష్ట నమూనాలో ఉండే పత్రాల ఆధారంగా డిజిటల్ సంతకంతో నోటీసు ఇస్తామని కమిషనరు చెప్పారు. వీటిని కూడా హైకోర్టు పరిశీలించింది. కమిషనరు జారీ చేసిన కూల్చివేత ఉత్తర్వులను రద్దు చేసింది. రెండు నెలల్లోగా చట్ట ప్రకారం తగిన ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించింది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాల్టీలూ ముద్రిత నమూనా పత్రాల ఆధారంగా ఉత్తర్వుల జారీ చెల్లదని, బాధితుల గోడు విన్న తర్వాత కూల్చివేతపై అనుకూల లేదా వ్యతిరేక నిర్ణయాలను కారణాలతో వెల్లడించాలని ఉత్తర్వులు జారీ చేసింది.

సిపిఎం సీనియర్ నాయకులు సాంబశివరావు కన్నుమూత

- నేడు తుమ్మపూడిలో అంత్యక్రియలు

సాంబశివరావు ఫైల్

ప్రజాశక్తి - దుగ్గిరాల (గుంటూరు జిల్లా)

సిపిఎం సీనియర్ నాయకులు వల్లభనేని సాంబశివరావు (72) గుండెపోటుతో సోమవారం సాయంత్రం కన్నుమూశారు. ఈ నెల 20న గుండెపోటు రావడంతో తొలుత తెనాలికి, అక్కడి నుండి విజయవాడ రమేష్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స చేసినప్పటికీ పరిస్థితి విషమించడంతో ఆయన మృతిచెందారు. గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం తుమ్మపూడిలో నిరుపేద కుటుంబంలో 1951లో సాంబశివరావు జన్మించారు. వారి అన్నయ్య రంగారావు స్ఫూర్తితో వామపక్ష భావజాలాన్ని అందిపుచ్చుకున్నారు. చిలువూరులో 1969లో నిర్వహించిన రాజకీయ పాఠశాలలో వలంటీర్‌గా పని చేసిన సాంబశివరావు వామపక్ష భావజాలంవైపు ఆకర్షితులయ్యారు. యువజన సంఘం నిర్మాణంలోనూ, అనంతరం తెనాలి డివిజన్, ఉమ్మడి గుంటూరు జిల్లా కమిటీ సభ్యులుగానూ బాధ్యతలు నిర్వర్తించారు. తెనాలి డివిజన్ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శిగా, నాలుగు పర్యాయాలు దుగ్గిరాల మండల పార్టీ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యాక్షునిగా, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా పనిచేశారు. సాంబశివరావుకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. కుమారుడు వి సురేష్ ప్రజాశక్తి బ్యూరో ఇన్‌చార్జ్‌గా పని చేస్తున్నారు. కోడలు సిపిఎం రాష్ట్ర కార్యాలయంలోనూ, కుమార్తె అరుణ గుడివాడ పట్టణ కమిటీ సభ్యులుగానూ, అల్లుడు బి శ్రీనివాస్ పూర్తి కాలం కార్యకర్తగానూ పనిచేస్తున్నారు.

సాంబశివరావును అంబులెన్స్ ఎక్కిస్తున్నప్పుడు ఆసుపత్రి వద్ద వి శ్రీనివాసరావు, బాబూరావు, కుటుంబసభ్యులు

మంగళవారం ఉదయం 10 గంటలకు తుమ్మపూడిలో అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

సాంబశివరావు ఆరోగ్యపరిస్థితి విషమించిందని తెలియగానే సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, ప్రజాశక్తి సంపాదకులు బి తులసీదాస్, చీఫ్ జనరల్ మేనేజర్ వై అచ్యుతరావు, ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు, రైతు సంఘం నాయకులు జొన్నా శివశంకర్ తదితరులు ఆస్పత్రికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత కొద్ది సేపటికే సాంబశివరావు మృతి వార్త వచ్చింది. తుమ్మపూడిలోని ఆయన స్వగృహంలో ఉంచిన సాంబశివరావు భౌతిక కాయాన్ని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, కార్యదర్శివర్గ సభ్యులు వై నేతాజీ, ఈమని అప్పారావు, కె నళినికాంత్ తదితరులు ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. సాంబశివరావు మృతికి సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నర్సింగరావు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దడాల సుబ్బారావు, వి వెంకటేశ్వర్లు, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి, ఎపి కౌలు రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వై రాధాకృష్ణ, ఎం హరిబాబు, కెవిపిఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓ నల్లప్ప, అండ్ర మాల్యాద్రి, యుటిఎఫ్ అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు, ఎపి రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకర్‌రెడ్డి వేర్వేరు ప్రకటనల్లో సంతాపం తెలిపారు.

బదిలీల్లో అసంబద్ధ నిర్ణయాలు

- సవరించాలని ఉపాధ్యాయ సంఘాల డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉపాధ్యాయ బదిలీల్లో అసంబద్ధ నిర్ణయాలు ఉన్నాయని ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రమోషన్లు, బదిలీల విషయంలో విద్యాశాఖ వైఖరి, జారీ చేస్తున్న ఉత్తర్వులు ఉపాధ్యాయులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయని యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి సమక్షంలో జరిగిన చర్చలకు అనుగుణంగా బదిలీల జిఓ 47లో మార్పులు చేయాలని, ప్రమోషన్లపై స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు.

విల్లింగ్ ఇచ్చిన ఉపాధ్యాయులను వర్క్ అడ్జెస్టిమెంట్ పేరుతో ప్రమోషన్లు రద్దు చేసి, ఆర్థికపరంగా, మానసికంగా తీరని అన్యాయం చేశారని పేర్కొన్నారు. ప్లస్ 2 పాఠశాలల్లో బోధించేందుకు అంగీకారం తెలిపిన ఉపాధ్యాయులకు ఒక ఇంక్రిమెంటు ఇస్తామని చెప్పి ఇప్పుడు అందుకు సమానమైన వేతనాన్ని అలవెన్స్‌గా ఇస్తామంటున్నారని తెలిపారు. విద్యాశాఖ మంత్రి సమక్షంలో జరిగిన చర్చల్లో అంగీకరించిన అంశాలు సైతం చేర్చలేదని పేర్కొన్నారు. తాత్కాలిక ప్రమోషన్లు కాకుండా పూర్తిస్థాయి రెగ్యులర్ ప్రమోషన్లు ఇవ్వాలని, సర్వీస్ నిబంధనల ప్రకారం రెండు ఇంక్రిమెంట్లతో కూడిన ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కేటగిరి 1, 2, 3లలో ఖాళీ పోస్టులు బ్లాక్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు పాత సర్వీసుకు కూడా స్టేషన్‌పాయింట్లు 50 శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉత్తర్వుల్లో అసంబద్ధాలను సవరించకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అన్ని ఖాళీలనూ కౌన్సెలింగ్ ప్రక్రియలో చూపెట్టాలని ఎపిటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి హృదయరాజు, ఎస్ చిరంజీవి డిమాండ్ చేశారు. ఇప్పటికే జిఓ 117 వల్ల ఉపాధ్యాయ పోస్టులు రద్దయి పాఠశాల వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందన్నారు. బదిలీ అయిన తర్వాత 50 శాతం టీచర్లు రిలీవ్ కాకూడదని నిబంధన పెడితే బదిలీలకు అర్థం ఏముంటుందని తెలిపారు. ఉపాధ్యాయ ఖాళీల భర్తీ కోసం తక్షణమే డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిఓ 47ను సవరించకపోతే బాధిత ఉపాధ్యాయులు కోర్టును ఆశ్రయించక తప్పదని ఎస్‌టియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్ సాయిశ్రీనివాస్, హెచ్ తిమ్మన్న తెలిపారు. రూ.2,500 సర్దుబాటు స్కూల్ అసిస్టెంట్లగా కొనసాగించి నోషనల్ సీనియార్టీ కల్పించాలని, అవసరమైతే సూపర్ న్యూమరీ పోస్టులు మంజూరు చేయాలని కోరారు. విద్యార్థుల నమోదు తేదీని 30-04-2023గా తీసుకోవాలని సూచించారు.

అమెజాన్ ఫ్రెష్ 60కి పైగా నగరాలకు విస్తరణ

న్యూఢిల్లీ : భారత్‌లో 60కి పైగా నగరాలకు అమెజాన్ ఫ్రెష్ సేవలను విస్తరించినట్లు అమెజాన్ ఇండియా ప్రకటించింది. పండ్లు, కూరగాయలు, శీతల ఉత్పత్తులు, సౌందర్య, శిశు, వ్యక్తిగత సంరక్షణ, ఇతర రోజువారి కిరాణా సామాగ్రి తదితర విస్తృత శ్రేణి గ్రోసరీ ఉత్పత్తులను ఇంటి వద్ద నుంచి ఆర్డర్ చేయడానికి వీలు కల్పిస్తున్నట్లు పేర్కొంది. వినియోగదారులు తమకు కావాల్సిన సమయంలో డెలివరీ పొందవచ్చని అమెజాన్ ఫ్రెష్ హెడ్ శ్రీకాంత్ శ్రీరామ్ పేర్కొన్నారు. రూ.249 పైన విలువ కలిగిన ఆర్డర్‌పై ఉచిత డెలివరీ పొందవచ్చన్నారు.

ఉపాధ్యాయ బదిలీలకు ఉత్తర్వులు విడుదల

మొదటి పేజీ తరువాయి

అనారోగ్యాలు ఉన్న కుటుంబ సభ్యులను కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుంది. cse.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రతిసారీ బదిలీల జిఓతో పాటే షెడ్యూల్‌ను కూడా ప్రభుత్వం విడుదల చేసేది. ఈసారి పాఠశాల విద్యాశాఖ విడిగా విడుదల చేయనుంది. జిఓ 117 ప్రకారం బదిలీలు జరగనున్నాయి. ప్రతిసారీ తాజాగా ఉన్న చైల్డ్ డేటా ఆధారంగా బదిలీలు నిర్వహిస్తోంది. అయితే 2022 ఆగస్టు 31వ తేదీ చైల్డ్ డేటా ఆధారంగా నిర్వహిస్తామని పేర్కొంది. బదిలీ అయిన వారిలో 50 శాతం ఉపాధ్యాయులు వెంటనే రిలీవ్ కావొద్దని తెలిపింది. ఏకోపాధ్యాయ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు అతనికి రిలీవర్ వచ్చే వరకు బదిలీ కావొద్దని తెలిపింది. బదిలీలు ముగిసిన తరువాత వారంలోపు ఉపాధ్యాయులు ఈ వర్క్ అడ్జెస్ట్‌మెంటు చేసుకోవాలని పేర్కొంది.

పర్సా సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎవి నాగేశ్వరరావు, అజయ్ కుమార్

కార్మికోద్యమ విస్తరణకు 'పర్సా' కృషి

- వర్ధంతి సభలో సిఐటియు అధ్యక్షులు నాగేశ్వరరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కార్మికోద్యమ విస్తరణకు పర్సా సత్యనారాయణ తన జీవితాంతం కృషి చేశారని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు అన్నారు. కార్మికలోకం పత్రిక సర్క్యులేషన్ పెంపుకోసం కృషి చేశారని తెలిపారు. సిఐటియు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పర్సా సత్యనారాయణ వర్ధంతి సభ సోమవారం జరిగింది. సిఐటియు రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా పర్సా చిత్రపటానికి సిఐటియు నాయకులు పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా ఉంటూ పర్సా సాధారణ జీవితం గడిపారని తెలిపారు. వచ్చిన జీతాన్ని ప్రజాతంత్ర ఉద్యమానికి అందించారని పేర్కొన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి అజయ్ కుమార్ మాట్లాడుతూ.. సింగరేణి కాలరీస్‌లో కార్మికునిగా చేరిన పర్సా కార్మిక నాయకుడిగా ఎదిగారని చెప్పారు. సింగరేణి కార్మికోద్యంలో పూర్తికాలం కార్యకర్తగా పనిచేశారని, తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. 1970లో సిఐటియు స్థాపించిన నాటి నుంచి 1995 వరకు రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేశారని చెప్పారు. నండూరి ప్రసాదరావుతో కలిసి సిఐటియు ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కోశాధికారి కెఆర్‌కె మూర్తి, రాష్ట్ర కమిటీ సభ్యులు వివిఎల్ నరసింహులు, సత్యప్రసాద్, వేమేశ్వరి, దుర్గ, వీణ, సన్నీ కుమార్ పాల్గొని నివాళులర్పించారు.

కర్నూలులో టెన్షన్... టెన్షన్

మొదటి పేజీ తరువాయి

లేదంటూ కేంద్ర బలగాలతో సిబిఐ అధికారులు సంప్రదింపులు జరిపినట్టు తెలుస్తోంది. కేంద్ర బలగాలు రాగానే అవినాష్‌రెడ్డి అరెస్టు చేయనున్నట్లు సమాచారం. కేంద్ర బలగాల కోసం సిబిఐ అధికారులు పోలీస్ గెస్ట్‌హౌస్‌లో వేచి చూస్తున్నారు. విశ్వభారతి ఆస్పత్రి వద్దకు వైఎస్.విజయమ్మ వచ్చి లక్ష్మమ్మను పరామర్శించారు. సిబిఐ తీరును ఆక్షేపిస్తూ అవినాష్‌రెడ్డి అనుచరులు విశ్వభారతి హాస్పిటల్ వద్ద బైటాయించి నిరసన తెలిపారు.

మీడియాపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి : రాఘవులు

మీడియాపై దాడి చేసిన అవినాష్‌రెడ్డి అనుచరులను అరెస్టు చేయాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడారు. మీడియా ప్రతినిధులపై దాడి దుర్మార్గమన్నారు. దాడికి గురైన వారికి తాము అండగా ఉంటామని తెలిపారు. అవినాష్‌రెడ్డిని అరెస్టు చేస్తారన్న వార్తల నేపథ్యంలో విశ్వభారతి ఆస్పత్రి వద్ద కవరేజ్ కోసం ఉన్న మీడియా ప్రతినిధులపై ఎంపి అనుచరులు ఆదివారం రాత్రి దాడి చేశారు. ఆర్‌టివి ప్రతినిధితోపాటు ఇద్దరు కెమెరామెన్లు, ఆంధ్రజ్యోతి, ఈ-టివి విలేకరులపై పాల్పడ్డారు. ఆస్పత్రి వద్ద ఫొటోలు తీసిన కొందరు మీడియా వ్యక్తులను బెదిరించి ఫొటోలను డిలీట్ చేయించారు.

ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణకు వెకేషన్ బెంచ్ నిరాకరణ

అవినాష్‌రెడ్డి మరోసారి ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వెకేషన్ బెంచ్ ముందు మెన్షన్ చేశారు. హైకోర్టు వెకేషన్ బెంచ్ ముందు తన పిటిషన్ వినేలా ఆదేశించాలని, అవసరమైతే బెయిల్ ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్‌ను విచారించేందుకు వెకేషన్ బెంచ్ నిరాకరించింది. మెన్షనింగ్ లిస్ట్‌లో ఉంటేనే విచారిస్తామని న్యాయమూర్తులు జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అనిరుధ్ బోస్ ధర్మాసనం పేర్కొంది. మంగళవారం మెన్షనింగ్ అధికారి ముందుకు వెళ్లాలని సూచించింది.

సిబిఐ, జగన్ తీరు శోచనీయం : టిడిపి

అవినాష్ రెడ్డి అరెస్టు విషయంలో సిబిఐ తీరు అనుమానాస్పదంగా ఉందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు విమర్శించారు. సిబిఐ విచారణకు సిఎం వైఎస్ జగన్ ఆటంకాలు సృష్టిస్తున్నారని టిడిపి మాజీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆరోపించారు. అరెస్టుకు అడ్డుతగులుతున్న రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థల తీరుపై గవర్నరుకు సిబిఐ ఫిర్యాదు చేయాలని టిడిపి ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ కోరారు.

ఆస్ట్రేలియాలో మేయర్‌గా ఎన్నికైన తొలి భారత సంతతి వ్యక్తి

మెల్‌బోర్న్ : ఆస్ట్రేలియాలోని సిడ్నీలో పర్రామట్టా నగర కౌన్సిల్‌కు నూతన మేయర్‌గా తొలిసారిగా భారత సంతతికి చెందిన సమీర్ పాండే ఎన్నికయ్యారు. అంతకు ముందు 2017 నుంచి 2022 ఈ నగర డిప్యూటీ మేయర్‌గా సమీర్ పాండే బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం మేయర్‌గా ఉన్న డోన డేవిస్ పార్లమెంట్‌కు ఎన్నికకావడంతో నూతన మేయర్‌గా సమీర్ పాండేను ఎన్నుకున్నారు. చిన్న ఐటి సంస్థకు యజమాని అయిన సమీర్ పాండే వ్యక్తిగత ఆసక్తితో రాజకీయాల్లో చేరారు.

రెండేళ్లలో బందరుకు పూర్వవైభవం

మొదటి పేజీ తరువాయి

పోర్టు నిర్మాణానికి గ్రహణాలు తొలగిపోయాయన్నారు.

రాజధానిలో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీని చంద్రబాబు అడ్డుకునే ప్రయత్నం

రాజధాని అమరావతిలో 50 వేలమంది పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేశామని, వారికి ఈ నెల 26న ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని జగన్ తెలిపారు. పేదల ఇళ్ల పంపిణీని చంద్రబాబు అడ్డుకునే యత్నం చేశారని విమర్శించారు. అమరావతిలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని రెండేళ్ల క్రితమే నిర్ణయించామన్నారు. కానీ, చంద్రబాబు, ఆయన దొంగల ముఠా దానిని అడ్డుకునే ప్రయత్నం చేసిందని విమర్శించారు. అయినా అన్ని సమస్యలు, కోర్టు కేసులు అధిగమించి పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆర్‌కె.రోజా, గుడివాడ అమర్నాథ్, జోగి రమేష్, బందరు ఎంపి వల్లభనేని బాలశౌరి, రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి, ఎంఎల్ఎ పేర్ని నాని, జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, పలువురు ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు, అధికారులు పాల్గొన్నారు.

సిపిఎం నేతల అక్రమ అరెస్టు

ముఖ్యమంత్రి జగన్ పర్యటన సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, నగర కమిటీ సభ్యులు చిరువోలు జయరావులను సోమవారం పోలీసులు ముందుస్తు అక్రమ అరెస్టు చేశారు. తెల్లవారుజామున 4 గంటలకు ఇనకుదురు పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు. అనంతరం స్టేషన్‌కు తీసుకెళ్లి మధ్యాహ్నం వరకు ఉంచారు. నేతల అరెస్టును సిపిఎం కృష్ణా జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు ఖండించారు.

ఉదారవాద విధానాలతో దేశానికి ముప్పు

మొదటి పేజీ తరువాయి

ముఖ్య కేంద్రం విశాఖ అని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఈ నేలపై విల్లంబులతో బ్రిటిష్ వారిపై పోరాడిన మన్యం వీరుడు అల్లూరి ఉద్యమ స్ఫూర్తితో నిరంతరం కార్మికవర్గం, ఉద్యోగులు దేశ సవాళ్లపై పోరాడుతున్నారని అన్నారు. స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం రెండేళ్లుగా జరుగుతున్న పోరాటంతో ప్రయివేటీకరణపై కేంద్రం ఒక్క అడుగూ వేయలేకపోయిందని, డిసిఐ ప్రయివేటీకరణను నిలువరించామని తెలిపారు. హిందుస్తాన్ షిప్‌యార్డు, స్టీల్‌ప్లాంట్, హెచ్‌పిసిఎల్, బిహెచ్‌ఇఎల్, వైజాగ్ పోర్టు విశాఖ ప్రగతికి నిలువుటద్దాలని, వాటిని కాపాడుకోవడానికి ప్రజామద్దతు ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఎఐఇఎ) జాతీయ ఉపాధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ.. ఎల్‌ఐసి ఆస్తులు, కంపెనీని లిస్టింగ్‌లో పెట్టడం వల్ల తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. సంఘం నాయకులు మంజునాథ అధ్యక్షతన జరిగిన ఈ సభలో జాతీయ నాయకులు దిలీప్, సోమనాథ్ భట్టాచార్య, సూర్జిత్ కుమార్ ఘోష్, గౌరినంది, స్థానిక నాయకులు ఎ.నాగరాజ్, ఎన్ఆర్.ఠాగూర్ పాల్గొన్నారు. రెండు రోజులపాటు జరగనున్న ఈ మహాసభలో 18 రాష్ట్రాల నుంచి 500 మంది ఎల్‌ఐసి ఏజెంట్లు పాల్గొన్నారు. అంతకుముందు ఎల్‌ఐసి ఏజెంట్లు నగరంలోని ఎల్‌ఐసి ప్రధాన కార్యాలయం నుంచి ఆర్‌టిసి కాంప్లెక్స్, సెంట్రల్ పార్క్ మీదుగా జివిఎంసి గాంధీ విగ్రహం వరకూ భారీ ప్రదర్శన నిర్వహించారు.

నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్య

- ఉద్యోగం వచ్చినా సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో మృతి : తల్లిదండ్రులు

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... శ్రీసత్యసాయి జిల్లా కొత్తచెరువు మండలం భైరాపురం గ్రామానికి చెందిన వర్షిణి (18) అనంతపురం నగరంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నారు. వేసవి సెలవులు కావడంతో ఇటీవల ఆమె సొంతూరుకు వెళ్లారు. సెలవులు ముగియడంతో సోమవారం ఉదయం ఇంటి నుంచి కళాశాల వసతి గృహానికి చేరుకుని ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఇటీవల తమ కుమార్తెకు పోస్టల్ శాఖలో ఉద్యోగం వచ్చిందని, సర్టిఫికెట్లు ఇవ్వమంటే ప్రిన్సిపల్ ఇవ్వకపోవడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుందని తల్లిదండ్రులు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామ నామాలపై లోతైన పరిశోధన

- శాస్త్రీయ దృక్పథంతో మానవ సంబంధాల విశ్లేషణ
- ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి ప్రస్థానం

ప్రజాశక్తి - కడప అర్బన్

కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి తెలుగు సాహిత్యంలో కథకునిగా, విద్యావేత్తగా, పరిశోధకునిగా నిరంతర సృజనశీలిగా సుప్రసిద్ధులు. జి.ఎన్.రెడ్డి పర్యవేక్షణలో కడప జిల్లా గ్రామ నామాలు అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు. ఆయన మొదటి నుంచి తన చుట్టూ ఉన్న సమాజాన్ని నిశితంగా పరిశీలించి శాస్త్రీయ దృక్పథంతో మానవ సంబంధాలను విశ్లేషించి రచనలు చేశారు. గ్రామ నామాలపై లోతైన, విశిష్టమైన పంథాలో పరిశోధించారు. గ్రామాల పేర్లను, ఆ గ్రామాల జీవన విధానాన్ని, ఆచార వ్యవహారాలను, ఆర్థిక అసమానతలను పరిశీలించి వెలువరించిన అధ్యయన ఫలితాలు ప్రశంసలు పొందాయి. ఈ పరిశోధనలు ఆ తర్వాత తరాలవారికి మార్గదర్శకమైన అనేక నిఘంటువుల రూపకల్పనకు దారితీసింది. తాను పుట్టిన నేల, పెరిగిన సమాజం ఈ రెండింటిని ప్రధాన వస్తువుగా చేసుకుని అద్భుతమైన కథలను రాశారు. ముఖ్యంగా సామాన్యుల జీవితాల్లో సంభవించే అన్ని కోణాలనూ మార్క్సిస్టు దృక్పథంతో తనదైన శైలిలో ఆవిష్కరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రజలు నిత్యం అనుభవిస్తున్న దయనీయ స్థితిగతులు, వ్యవసాయ రంగం ఎదుర్కొన్న సమస్యలు, పట్టణాల్లో దిగువ, మధ్యతరగతి ప్రజల్లో అభద్రతా భావన, ఫ్యాక్షన్ సమస్య, గ్రామ పెద్దలు విద్వేషాలను రెచ్చగొట్టే విధానం, కుల, మత ద్వేషాలు తదితర అంశాలన్నీ ఆయన కథల్లో యథాతథంగా మనకళ్లముందు నిలబెట్టి జీవిత వాస్తవికతను చూపెట్టారు. 1958లో కడప ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ చదివే రోజుల్లో ప్రారంభమైన ఆయన కథా సాహిత్యం నిన్న మొన్నటి వరకు అవిశ్రాంతంగా కొనసాగింది. తొలినాళ్లలో ఆయన వ్యాసాలు, నాటకాలు, నాటికలు రాసినా తెలుగు సాహిత్యలోకంలో కథకునిగా శాశ్వత స్థానాన్ని సంపాదించుకున్నారు. మంచి పాఠకుడిగా, విద్యాధ్యాపకుడిగా, పరిశోధకుడిగా, పాఠ్యప్రణాళికా రచయితగా, బహుశాస్త్రవేత్తగా, కథకుడిగా, విమర్శకుడిగా అనేక ప్రక్రియల్లో గణనీయమైన కృషి చేశారు. 1986లో కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేసే డాక్టర్ వైఎస్ఆర్ జీవిత సాఫల్య పురస్కారం 2021లో లభించింది. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రానికి

సలహామండలి సభ్యులుగా ఆయన ఆలోచనలు, సూచనలు, సలహాలు సంస్థ అభివృద్ధికి దోహదపడ్డాయి. ఆయన మృతి తెలుగు రాష్ట్రాల సాహితీమిత్రులకు తీరని వెలితని పలువురు పేర్కొన్నారు.

నేడు కడపకు 'కేతు' భౌతికకాయం

కేతు విశ్వనాథరెడ్డి పెద్ద కుమార్తె మాధవి ఒంగోలులో ఉంటున్నారు. కుమారుడు శశినాథ్‌రెడ్డి, చిన్న కుమార్తె శిరీష అమెరికాలో ఉంటున్నారు. కేతు భౌతికకాయం ఒంగోలులోని కూతురు ఇంటి నుంచి మంగళవారం మధ్యాహ్నం కడపకు తీసుకురానున్నారు. కడప నగర శివారులోని సింగపూర్ టౌన్‌షిప్‌లోని ఆయన సొంత ఇల్లు 'ఆపేక్ష' వద్ద అభిమానుల సందర్శనార్థం ఉంచనున్నారు. అమెరికాలో ఉన్న ఆయన కుమారుడు, కుమార్తె మంగళవారం అక్కడి నుంచి బయలుదేరి బుధవారం కడప చేరుకోనున్నారు. కేతు సొంతూరైన రంగసాయిపురానికి భౌతికకాయాన్ని తీసుకెళ్లనున్నారు.

భర్త మృతి విషయం భార్యకు తెలియనివ్వకుండా రహస్యంగా...

కేతు భార్య పద్మావతమ్మకు ఒంగోలులోని సంఘమిత్ర ఆస్పత్రిలో గుండెకు సంబంధించిన పరీక్షలు ఆదివారం జరిగాయి. ఈ సేవల్లో కడప నుంచి ఒంగోలుకు విశ్వనాథరెడ్డి వచ్చారు. ఆదివారం రాత్రి ఒంగోలులోని తన అల్లుడు ఇంట్లో ఆయన ఉన్నారు. సోమవారం తెల్లవారు జామున అల్లుడిని లేపి ఊపిరాడడం కష్టంగా ఉందని చెప్పారు. వెంటనే ఆయనను సంఘమిత్ర ఆస్పత్రికి అల్లుడు తరలించారు. డాక్టర్లు ఆయనను వెంటిలేటర్ మీదకు చేర్చే సరికే మృతి చెందారు. అదే ఆస్పత్రిలో గుండె పరీక్షలు చేయించుకొని చికిత్స నిమిత్తం ఆమె భార్య పద్మావతమ్మ ఉన్నారు. భర్త మరణ వార్త తెలియజేస్తే ఏమవుతుందన్న బెంగతో ఆమెకు ఈ విషయం తెలియనీయకుండా కుటుంబసభ్యులు జాగ్రత్త వహించారు.

సాహితీ లోకానికి తీరనిలోటు

- గవర్నర్, సిఎంసహా ప్రముఖుల సంతాపం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

1996లో తెలుగు సాహిత్య అకాడమీ అవార్డు పొందిన కథ, నవల రచయిత, వ్యాసకర్త కేతు విశ్వనాథరెడ్డి మృతి సాహిత్య లోకానికి తీరని లోటని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్, సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోపాటు పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశారు. విశ్వనాథరెడ్డి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. విశ్వనాథరెడ్డి హఠాన్మరణం పట్ల సిఎం జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆధునిక తెలుగు సాహితీ రంగానికి విశ్వనాథరెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన్ను 2021లో వైఎస్ఆర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో రాష్ట్ర ప్రభుత్వం సత్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. విశ్వనాథరెడ్డి మరణం దిగ్భ్రాంతి కలిగించిందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ప్రజల జీవితాలను, వారి సమస్యలను ముఖ్యంగా రాయలసీమ సామాజిక అంశాలను, బాధలను తన రచనల్లో కళ్లకు కట్టారన్నారు.

ప్రముఖ అభ్యుదయ రచయిత కేతు విశ్వనాథరెడ్డి, ప్రముఖ సినీనటుడు శరత్‌బాబు మృతి పట్ల సిపిఎం రాష్ట్ర కమిటీ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగు సాహిత్యానికి, కళలకు వారు చేసిన సేవలను కొనియాడారు. భారతీయ సాహిత్యంలో తెలుగు కథను ఉన్నత శిఖరానికి చేర్చిన కథకుడు కేతు విశ్వనాథరెడ్డి మరణం తీరని లోటని సాహితీ స్రవంతి గౌరవాధ్యక్షులు తెలకపల్లి రవి, అధ్యక్షులు కెంగార మోహన్ పేర్కొన్నారు. సాహితీ స్రవంతి ప్రారంభం నుంచి తోడ్పాటునందించిన సాహిత్య ప్రస్థాన మాసపత్రికలో అనేక కథలు, వ్యాసాలు అందించారని, కథా సాహిత్యానికి ఆయన చిరస్మరణీయమైన కృషి చేశారని అన్నారు. పాఠ్యపుస్తకాలు, సార్వత్రిక విశ్వవిద్యాలయ సిలబస్‌ను రూపొందించడంలో, భాష మాండలిక ప్రయోగాల అధ్యయనంలో రాయలసీమ వేదనలను అక్షర రూపమివ్వడంలో ఆయనది గొప్పముద్ర అని పేర్కొన్నారు. రాయలసీమకు వన్నె తెచ్చిన కేతు విశ్వనాథరెడ్డి ఇక లేరంటే నమ్మశక్యంగా లేదని సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారని తెలిపారు.

ఆరోగ్యాన్ని పెంచే చిరుధాన్యాలు

- స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

చిరుధాన్యాలలో ఉండే ప్రోటీన్లు సగటు మనిషి ఆరోగ్యాన్ని మరింత వృద్ధి చేస్తాయని, చిరుధాన్యాల ఉత్పత్తిలో భారత దేశం ముందంజలో ఉండడం ముదావహమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ కులపతి ఎస్.అబ్దుల్‌నజీర్ అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో నిర్వహించిన ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ 55వ వార్షిక స్నాతకోత్సవ సభలో ఆయన మాట్లాడారు. ఈ సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా యునెస్కో ప్రకటించిందని, ప్రజలకు చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడంలోని ఆవశ్యకతను తెలియజేసిందన్నారు. భారతదేశంలో 66 శాతం ప్రజాజీవనం వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉందని తెలిపారు. ఈ పంటలపై మరింత దృష్టిపెట్టి చిరుధాన్యాల గ్రామాలను ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతను వివరించారు. అధునాతన సాంకేతికను వినియోగించుకోవడంలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పాత్ర ఎన్నదగినదని,

వార్షిక స్నాతకోత్సవ సభలో ప్రసంగిస్తున్న రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్

నూతన సాంకేతికతతో గత ఏడాది ఎనిమిది కొత్త వంగడాలను సృష్టించిందని తెలిపారు. ఈ స్నాతకోత్సవంలో 1476 మంది విద్యార్థులు డిగ్రీ సర్టిఫికెట్లు అందుకున్నారు. అగ్రికల్చరల్ సైన్సెస్‌లో అత్యుత్తమ పరిశోధనలకూ డాక్టర్ ఎం.వి.రెడ్డి జాతీయ అవార్డు-2023ను డాక్టర్ ఇఎ అబూ బకర్ సిద్ధిక్, గౌరవ ప్రొఫెసర్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బయో టెక్నాలజీ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌కు ప్రదానం చేయగా వ్యవసాయ శాస్త్రాలలో అత్యుత్తమ పరిశోధనలకు గానూ వి.రామచంద్రరావు జాతీయ పురస్కారం-2023ను ప్రొఫెసర్ నాగేంద్ర కుమార్‌సింగ్, నేషనల్ ప్రొఫెసర్, బి.పి. పాల్చైర్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ బయో టెక్నాలజీ పియుఎస్‌ఎ క్యాంపస్, న్యూఢిల్లీకి ప్రదానం చేశారు.

కాపు రిజర్వేషన్‌కు కట్టుబడి ఉన్నాం

- ముఖాముఖిలో నారాలోకేష్

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

గతంలో కాపులకు అమలు చేసిన రిజర్వేషన్‌కు తాము కట్టుబడి ఉన్నామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. ఆయన చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారం నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గంలో సాగింది. పాదయాత్ర ప్రారంభానికి ముందు దొర్నిపాడులో బలిజ సామాజిక తరగతి ప్రతినిధులతో లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలిజలు జగన్ చేతిలో బాధితులుగా మారారన్నారు. వారిపై కక్షతో కాపు కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. బలిజలకు రాజకీయంగా ప్రాధాన్యత ఇచ్చింది టిడిపియేనని తెలిపారు. విద్యా, ఉద్యోగాల కల్పనలో రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీ మేరకు ఐదు శాతం రిజర్వేషన్లు ఇచ్చామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో అమలు చేసిన విదేశీ విద్య పథకం, నిరుద్యోగ భతి మళ్లీ ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. దొర్నిపాడు నుండి ప్రారంభమైన పాదయాత్ర ఆళ్లగడ్డ శివారు వరకు సాగింది. పలు గ్రామాల ప్రజలు, పలు సంఘాల ప్రతినిధులు లోకేష్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించారు.

కాపు బలిజలతో ముఖాముఖి మాట్లాడుతున్న నారాలోకేష్

రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న సిహెచ్.నర్సింగరావు, పల్లా శ్రీనివాసరావు తదితరులు

వర్సిటీ బోధనేతర సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే యూనివర్సిటీ బోధనేతర సిబ్బందికి 62 సంవత్సరాలు ఉద్యోగ విరమణ వయస్సు అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, టిడిపి మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విశాఖలోని జగదాంబ దరి సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆల్ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ 62 ఏళ్ల ఉద్యోగ విరమణ వయస్సు విషయంలో ఉత్తర్వుల జారీకి తాత్సారం తగదన్నారు. 60 ఏళ్లు దాటిన వారికి జీతాలు ఆపాలని కొద్ది నెలల కిందట యూనివర్సిటీ అధికారులకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, అప్పటి నుంచి ఉద్యోగులకు నిలిపేసిన జీతాలు ఇవ్వలేదని, ఉద్యోగ విరమణ ప్రయోజనాలు కూడా చెల్లించలేదని తెలిపారు. వర్సిటీల్లో ఉద్యోగ సంఘాలకు తక్షణమే ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. ఆల్ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్.కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఎఫ్‌టియుఐ జాతీయ అధ్యక్షులు ఎన్.కనకారావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు పడాల రమణ, టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శ్రీకృష్ణ, ఎయు హాస్టల్ వర్కర్ శీనన్న, నాయకులు అనపర్తి అప్పారావు పాల్గొన్నారు.

భర్తే హంతకుడు

- ఆర్థిక లావాదేవీలు, అనుమానంతో హత్య
- స్నేహితుడిపై హత్యకేసు తోసేసే ప్రయత్నం
- నిందితుడి ఆచూకీ లభ్యం : ఎస్పి

మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పి మల్లికగర్గ్

ప్రజాశక్తి - ఒంగోలు క్రైం

ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండలం జిల్లెలమూడికి చెందిన రాధ (35) హత్య కేసును ఎట్టకేలకు పోలీసులు ఛేధించారు. తానే భార్యను చంపినట్లు విచారణలో భర్త అంగీకరించినట్టు ఎస్పి మల్లికగర్గ్ వివరించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఒంగోలు ఎస్పి కార్యాలయంలో సోమవారం ఆమె మీడియాకు వివరించారు. ఎస్పి వివరాల మేరకు.. తెలంగాణ రాష్ట్రం కోదాడ మండలం, సూర్యాపేట గ్రామానికి చెందిన మోహన్‌రెడ్డికి 2013లో రాధతో వివాహమైంది. వీరికి మనోజ్ఞరెడ్డి (8), హన్సిక్‌రెడ్డి (4) చిన్నారులు ఉన్నారు. మోహన్‌రెడ్డి హైదరాబాద్‌లోని థర్మోఫిషర్ సైంటిఫిక్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తూ కుటుంబంతో కలిసి అక్కడే ఉంటున్నాడు. రాధతో కలసి చదువుకున్న వెలిగండ్ల మండలం, గండ్లోపల్లి గ్రామానికి చెందిన కేతిరెడ్డి కాశిరెడ్డిని ఆమె తన భర్తకు పరిచయం చేసింది. మోహన్‌రెడ్డి నుంచి రెండు రూపాయల వడ్డీకి 50 లక్షల రూపాయలు అప్పుగా కాశిరెడ్డి తీసుకున్నాడు. ఆయన డబ్బులు తిరిగి ఇవ్వకపోగా వీరికి 2022లో ఐపి నోటీసులు పంపాడు. దీంతో భార్యాభర్తల మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. ఇతర కారణాలతో భార్యాభర్తలిద్దరికీ సుమారు రూ.1.27 కోట్లు అప్పులయ్యాయి. తన స్నేహితులతో రాధ సన్నిహితంగా ఉండటంతో ఆమెపై అనుమానం పెంచుకున్నాడు.

దీంతో ఆమెను ఎలాగైనా అంతమొందించాలని అవకాశం కోసం ఎదురుచూశాడు. రాధ స్వగ్రామంలోని అమ్మవారి కొలుపులకు వచ్చిన నేపథ్యంలో అక్కడే ఆమెను అంతమొందించాలని మోహన్‌రెడ్డి పథకం వేశాడు. ఈ నెల 15న సంగారెడ్డి నుండి పఠాన్‌చెరువుకు వెళ్లే మార్గంలో చెరకు రసం అమ్మే వ్యక్తి ఫోన్‌లోని సిమ్ తీసుకుని.. కాశిరెడ్డి పేరిట తన భార్యతో చాటింగ్ చేశాడు. 16న హైదరాబాద్, మాదాపూర్‌లోని లాంగ్ డ్రైవ్ రెంటెడ్ కార్స్ యాప్‌లో కియా కారును బుక్ చేసుకొని కనిగిరిలోని ఓ హోటల్‌లో దిగాడు. తీసుకున్న డబ్బులు కొంత చెల్లిస్తానని.. కనిగిరిలో కలుద్దామని 17న రాధకు మెసేజ్ చేశాడు. మెసేజ్ పెట్టింది కాశిరెడ్డే అని భావించి.. కనిగిరికి వెళ్లిన రాధ అక్కడ పామూరు బస్టాండ్‌లో ఉన్న భర్త మోహన్‌రెడ్డిని చూసి నివ్వెరపోయింది. రాధను కారులో ఎక్కించుకుని పామూరు వైపు తీసుకెళ్లాడు. ఆమె మెడలోని చున్నీతో రాధను హత్య చేసి కనిగిరి- వెలిగండ్ల రోడ్డు, జిల్లెలపాడు గ్రామం వద్ద రోడ్డుపై మృతదేహన్ని పడేసి.. కారుతో తొక్కించి రోడ్డుప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడు. అక్కడ నుండి మోహన్‌రెడ్డి మిర్యాలగూడకు వెళ్లాడు. ఈ కేసులో పోలీసులు ఓ వైపు కాశిరెడ్డిని విచారిస్తూనే.. మరో వైపు మోహన్‌రెడ్డి కదలికలను పరిశీలించారు. మోహన్‌రెడ్డి హత్యకు ముందు రోజు ప్రకాశం జిల్లాలో ఉన్నట్లు తెలుసుకొని.. అతనిపై మరింత నిఘా పెట్టి.. విచారించగా నిందితుడు భర్తే అని తేలిందని ఎస్పి తెలిపారు.

ఓపెన్ స్కూల్ ఫలితాలు విడుదల

- టెన్త్‌లో 48.82, ఇంటర్‌లో 58.78 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (ఎపి ఓపెన్ స్కూల్ సొసైటీ) ఆధ్వర్యాన నిర్వహించిన పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. ఫలితాలను ఖజూశీజూవఅschool.ap.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు విద్యాపీఠం డైరెక్టరు కెవి శ్రీనివాసులు రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏప్రిల్ 3 నుంచి 17 వరకు నిర్వహించిన పదో తరగతి పరీక్షలకు 31,623 మంది హాజరవ్వగా, 15,437 (48.82 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు 69,617 మంది హాజరవ్వగా, 40,919 (58.78 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. పదో తరగతి ఫలితాల్లో 51.43 శాతం, ఇంటర్మీడియట్‌లో 60.59 శాతంతో బాలికలు పైచేయి సాధించారు. పదిలో 88.38 శాతంతో తూర్పుగోదావరి మొదటి స్థానంలో నిలవగా, 02.00 శాతంతో పల్నాడు జిల్లా చివరి స్థానంలో నిలిచింది. ఇంటర్‌లో 86.70 శాతంతో తిరుపతి మొదటి స్థానం సాధించగా, 11.26 శాతంతో పల్నాడు చివరి స్థానంలో నిలిచింది. రీ వెరిఫికేషన్, రీకౌంటింగ్ కోసం ఈ 30 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని డైరెక్టరు వెల్లడించారు. రీ కౌంటింగ్‌కు సబ్జెక్టుకు రూ.200, రీ వెరిఫికేషన్, స్కాన్ కాపీ కోసం సబ్జెక్టుకు రూ.1000 చొప్పున చెల్లించాలని వివరించారు. ఫెయిలైన విద్యార్థులకు జూన్ 26 నుంచి జులై 4 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. ఇంటర్ ప్రాక్టికల్స్ జులై 5 నుంచి 7 వరకు జరుగుతాయని పేర్కొన్నారు.

రైతు భరోసా కేంద్రాల ద్వారా మొక్కజొన్న కొనుగోలు

- ఎంవిఎస్ నాగిరెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా 1,499 రైతు భరోసా కేంద్రాల ద్వారా మొక్కజొన్నను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ ఛైర్మన్ ఎంవిఎస్ నాగిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గుంటూరు, ఎన్‌టిఆర్, అనంతపురం, తూర్పుగోదావరి, కృష్ణా, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, బాపట్ల, పల్నాడు, శ్రీసత్యసాయి, నంద్యాల జిల్లాల్లో మొక్కజొన్న పంటను ఆర్‌బికెల ద్వారా కొనుగోలు చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని నాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

ప్రజాశక్తి -సోమల (చిత్తూరు)

విద్యుదాతంతో గురై ఓ రైతు మరణించిన ఘటన చిత్తూరు జిల్లా సోమల మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు..సోమల దిగువవీధికి చెందిన రైతు లింగం రవీంద్రనాథ్ (54)కు నాలుగు ఎకరాల పొలముంది. రోజులాగానే ఆదివారం రాత్రి తన పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లాడు. తెల్లవారినా తన భర్త ఇంటికి రాకపోవడంతో భార్య సరస్వతికి అనుమానం వచ్చి..పొలం వద్దకు వెళ్లి చూడగా విద్యుత్ షాక్‌కు గురై రవీంద్రనాథ్ అచేతన స్థితిలో పడి ఉన్నాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పుంగనూరు ఆసుపత్రికి తరలించారు. రవీంద్రనాథ్‌కు ఒక కొడుకు ఉన్నాడు.

రెడ్మీలో రెండు చౌక ధర ఫోన్లు

న్యూఢిల్లీ: స్మార్ట్‌ఫోన్ దిగ్గజం షావోమి భారత మార్కెట్లోకి చౌక ధరలో రెండు కొత్త స్మార్ట్‌ఫోన్లను విడుదల చేసింది. రెడ్మీ ఎ2, రెడ్మీ ఎ2ప్లస్ పేరుతో వీటిని ఆవిష్కరించింది. వీటి ప్రారంభ ధరలను వరుసగా రూ.5,999, రూ.8,499గా నిర్ణయించింది. ఈ మొబైల్స్‌కు రెండేళ్ల వారంటీ ఇస్తోన్నట్లు ఆ కంపెనీ తెలిపింది. మే 23 నుంచి వీటిని ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో అమ్మకానికి సిద్ధంగా ఉంచుతున్నట్లు వెల్లడించింది.

ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మురళీమోహన్

సవర భాషా వలంటీర్లను రెన్యువల్ చేయాలని ధర్నా

ప్రజాశక్తి - పార్వతీపురం కలెక్టరేట్

విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే తమను రెన్యువల్ చేయాలని డిమాండ్ చేస్తూ సరవ భాషా విద్యా వలంటీర్లు సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. సవర మాతృభాష ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యాన చేపట్టిన ధర్నాలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష్య, కార్యదర్శులు బి.వెంకటేష్, కె.ఈశ్వరరావు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మురళీమోహన్ పాల్గొని మాట్లాడారు. మన్యం జిల్లా ఐటిడిఎ పరిధిలో 176 మంది సవర భాషా ఉపాధ్యాయులు విద్యా బోధకులుగా ఉన్నారని, గత ఏడాది ప్రభుత్వం రెన్యువల్ చేయడం వల్ల విద్యార్థుల సంఖ్య బాగా పెరిగిందని, మంచి ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈ ఏడాది అధికారులు ఇంకా ఎటువంటి రెన్యువల్ నోటీసులు జారీ చేయలేదన్నారు. రెన్యువల్ చేయకపోతే గిరిజన విద్యార్థుల డ్రాపౌట్ సంఖ్య భారీగా పెరుగుతుందని తెలిపారు. ప్రాథమిక విద్యా స్థాయి వరకు మాతృభాషలోనే విద్యార్థులకు విద్యాబోధనలు చెప్పాలనే నిబంధన విద్యారంగంలో ఉందని, దీన్ని ప్రభుత్వం, ఐటిడిఎ అధికారులు నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు.

వెంటనే జిల్లా వ్యాప్తంగా ఉన్న 176 సవర మాతృభాషా వలంటీర్లను రెన్యువల్ చేయకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున్న ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ నిశాంత్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ధర్నాలో సంఘం నాయకులు బి.భీమారావు, బి.నాగేశ్వరావు, ఎ.గోవింద, గౌరి, బి.శాంతి పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి. రాజశేఖర్ పాల్గొని మద్దతు తెలిపారు.

వీడిన మిస్టరీ

- తల్లిపై ద్వేషంతోనే మంటలు
- 'శానంబట్ల' మిస్టరీని ఛేదించిన పోలీసులు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

మంటల మిస్టరీ వీడింది. తల్లిపై ద్వేషంతోనే ఓ యువతి తమ బంధువుల ఇళ్లకు నిప్పు పెడుతూ వచ్చారు. ఊరికి గ్రహణం పట్టిందని గ్రామస్తులందరినీ నమ్మించారు. కొందరు ఊరు వదిలివెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ విషయం దావనంలా వ్యాపించడంతో పోలీసులు నిఘా పెట్టారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం కొత్త శానంబట్లలో వరుసగా చోటు చేసుకుంటున్న మంటల వెనుక ఉన్న మిస్టరీని ఎట్టకేలకు పోలీసులు ఛేదించారు. అదే గ్రామానికి చెందిన విద్యార్థిని కీర్తి (19) ఇదంతా చేస్తున్నట్లు నిగ్గు తేల్చారు. తల్లిపై ద్వేషంతో బంధువుల ఇళ్లు, బీరువాలకు నిప్పు పెట్టినట్లు గుర్తించారు. ఈ విషయాలను అడిషనల్ ఎస్పి వెంకట్రావ్ మీడియాకు వివరించారు. ఆయన మాటల్లో.. కేవలం తల్లి ప్రవర్తనపై అనుమానంతో కీర్తి బంధువుల ఇళ్లకు నిప్పు పెట్టారు. ఇంటర్ ఫెయిల్ కావడంతో ఇంట్లోనే ఉంటూ.. తరచూ మంటలు వ్యాపించేలా చేసి, గ్రామానికి అరిష్టం పట్టిందని నమ్మించే ప్రయత్నం చేశారు. భయంతో కుటుంబం అంతా ఆ ఊరు విడిచివెళ్లిపోవాలన్నది ఆమె ఆలోచనని తెలిపారు. ఇందుకుగాను మొత్తం 12 ఘటనలను సృష్టించారు. తమ ఇంట్లోని బీరువాలో రూ. 35 వేలు కాజేసి బట్టలకు నిప్పు పెట్టింది. తల్లి చీరకు నిప్పుపెట్టి కేకలు వేసి మంటలు ఆర్పి వేసిందని తెలిపారు. ఇందులో ఎలాంటి మాంత్రిక, తాంత్రిక శక్తులు లేవని, కేవలం తన తల్లిపై ఉన్న ద్వేషంతోనే కీర్తి ఇలా చేసిందని చెప్పారు. కీర్తిని అరెస్టు చేసి రూ.35 వేలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. సెక్షన్ 453, 506 ఐపిసి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్పి తెలిపారు.

నమోదిత కార్యాలయం: 601 & 602, పెనిన్సుల బిజినెస్ పార్క్, 6వ అంతస్తు, టవర్ ఎ, సేనాపతి బాపత్ మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి-400 013

DCB BANK

బహిరంగ ప్రకటన

అభరణాల వేలం కమ్ నోటీసు అహ్వానించుట

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు డిసిబి బ్యాంక్ లిమిటెడ్ (డిసిబి బ్యాంక్) నుండి అభరణాలు ఎదురుగా వారిచే పొందిన రుణసౌకర్యాలు మొత్తం బకాయిలు చెల్లించుటకు నోటీసులు జారీచేయబడినాయి. మొత్తం బకాయిలు చెల్లించుటలో వారు విఫలమైన కారణంగా తాకట్టుపెట్టిన అభరణాల వేలం నిర్బంధంగా మేము నిర్వహిస్తున్నాము. డిసిబి బ్యాంక్ లిమిటెడ్ ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతా(లు) తొలగించుట/వేలం తేది(లు) మార్చే అధికారం కలదు. 06.06.2023 & 07.06.2023న మ.12:00 గం.ల నుండి మ.03:00 గం.ల వరకు వేలం https://egold.auctiontiger.net ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహించబడును.

క్ర. సం	ఖాతాదారుని ఐడి/నం	ఖాతాదారుని పేరు	ప్రాంతం/ప్రదేశం
1	102841276	లంబాడి మురళి వెంకటలక్	ఆకివీడు
2	102692675	బీశెట్టి గంగరాజు	అనకాపల్లి
3	103402188	వనపల్లి పూర్ణిమ	అనకాపల్లి
4	103342543	భీమిరెడ్డి కృష్ణవేణి ఎస్	అనకాపల్లి
5	102807680	మాధవి ఉడత	అనపర్తి
6	102781890	ఉడత విజయ్	గుంటూరు
7	102815466	దాసరి రవిచైతన్య	గుంటూరు
8	102836151	నిశ్శంకరరావు విజయ్‌బాబు	గుంటూరు
9	101365730	నందిపాటి శ్రీనివాసరెడ్డి	గుంటూరు
10	102814681	దరపనేని సుధాకర్	గుంటూరు
11	103365420	జొన్నగడ్డ శ్యాంబాబు	గుంటూరు
12	103615937	బొడ్డుల రాజేష్	కైకలూరు
13	102804787	ఆరేపల్లి గిరీశ్‌కుమార్	కైకలూరు
14	102816297	బోయపాటి వెంకటేశ్వర్లు	నల్లపాడు
15	101159686	ఈపురు నాగరాజు	నల్లపాడు
16	103762409	కొండల రమణమ్మ	నల్లపాడు
17	104132289	మహమ్మద్ మహబూబ్ సుభాని	పాయకారావుపేట
18	102816375	కర్రి ఆంజనేయులు	పాయకారావుపేట
19	103410467	నల్లబత్తుల శ్రీనుకుమార్	రాజమండ్రి
20	103412053	చేపూరి వరప్రసాద్	రాజమండ్రి
21	103399683	అరవ దివ్య	రాజమండ్రి
22	103499297	బొమ్మన సునీత	రాజమండ్రి
23	103519138	కరణం నాగేశ్ చక్రవర్తి	రాజమండ్రి
24	103534696	కొల్లిమెట్ల విమల	రాజమండ్రి
25	103536368	ముత్యాల సతీశ్	రాజమండ్రి
26	103724466	పెరరాపు వెంకట దుర్గ	రాజమండ్రి
27	103740087	చిట్టిబోయిన రాజేశ్వరి	రాజమండ్రి
28	103764525	అనుపోజు వీరభోగ వసంత్	రాజమండ్రి
29	103803476	రజని దుర్గాప్రసాద్	రాజమండ్రి
30	103567361	ఆలపాటి మురళీకృష్ణ	రాజమండ్రి
31	101537680	తోకల నాగేశ్వరరావు	రాజమండ్రి
32	102806487	విన్నకోట క్రాంతికుమార్	రాజమండ్రి
33	102800625	గోపి పాతకుమారి	విజయవాడ
34	102852838	విన్నకోట సురేశ్	విజయవాడ
35	102765609	మెండు కనకదుర్గ	విజయవాడ
36	103225442	చెట్టి స్టెవెన్	విశాఖపట్నం
37	103330985	చీపురుపల్లి ప్రసాద్	విశాఖపట్నం
38	103063729	అల్లనట శ్రీరంగ సంతో	విశాఖపట్నం
39	102784957	ముంచెంగుల్ సుందర్ నాయర్	విశాఖపట్నం

షెడ్యూల్ వేలం తేది ముందు వరకు ఉన్న వడ్డీ మరియు చార్జీలుతో పూర్తి బకాయిలు చెల్లించే సౌలభ్యం సంబంధిత రుణగ్రహీతలు/తాకట్టుపెట్టిన వారికి చివరిగా ఒక అవకాశం ఇవ్వడమైనది విఫలమైతే ఈ అభరణాలు వేలం వేయడం జరుగుతుంది. ఒకవేళ వేలం సూచించిన వేలం తేదిలలో పూర్తికాలేకపోయినట్లయితే తదుపరి నోటీసు లేకుండా వేలం తదుపరి రోజు(లు) కొనసాగించబడును. బిడ్ల వేలం మరియు అంగీకారంలో పాల్గొనడం డిసిబి బ్యాంక్ యొక్క స్వంత అభీష్టానుసారం ఉంటుంది.

దయచేసి గమనించవలసింది ఏమనగా వేలం **"ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతి ఆధారం", "ఏది ఏమైనా ఆ పద్ధతిగా" మరియు "ఎలాంటి మద్దతు లేకుండా"** జరుగును, అభరణాలకు సంబంధించి ఎలాంటి దావాలకు బాధ్యత వహించదు. వేలంలో పాల్గొనుటకు బిడ్డర్‌లు వివరణాత్మక నిబంధనలు & షరతుల కొరకు https://egold.auctiontiger.net చూడండి.

తేది: 23.05.2023

సం/- ఆధీకృత అధికారి
డిసిబి బ్యాంక్ లిమిటెడ్

సంపాదకీయం

ఉపసంహరణ ప్రహసనం

చలామణిలో ఉన్న రెండు వేల రూపాయల నోట్ల ఉపసంహరణకు రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మే 23 నుంచి సెప్టెంబర్ 30 లోపు తమ వద్ద రెండు వేల నోట్లున్నవారు బ్యాంకుల్లో, ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మార్చుకొనే అవకాశం కల్పించింది. అందుకు కొన్ని పరిమితులు విధించింది. క్లీన్ నోట్ పాలసీ కింద 2 వేల నోటు రద్దు చేశామంటున్నారు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్. క్లీన్ పాలసీ అంటే ప్రజలకు మంచి నాణ్యమైన నోట్లు అందుబాటులోకి తేవడం. ప్రస్తుత కరెన్సీలో రద్దు పరిచిన రెండు వేల నోట్ల విలువ రూ.3.62 లక్షల కోట్లు. మొత్తం కరెన్సీ నోట్లల్లో 10.18 శాతం. 2016 నవంబర్‌లో ఉన్నపళాన రూ.500, రూ.1,000 నోట్లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేశాక జనాల్లోకి త్వరితగతిన నోట్లను చొప్పించడానికి రెండు వేల నోటు ప్రవేశపెట్టారు. 2018 మార్చి నాటికి చలామణిలో రూ.6.73 లక్షల కోట్ల విలువైన రెండు వేల నోట్లున్నాయి. మొత్తం అన్ని రకాల నోట్లలో అవి 37.3 శాతం. 2018-19లోనే రెండు వేల నోట్ల ముద్రణను ఆర్‌బిఐ నిలిపేసింది. అందుకే చలామణిలో 2 వేల నోట్లు గణనీయంగా తగ్గాయని ఆర్‌బిఐ చెపుతోంది.

2016 నవంబర్ 8 రాత్రి నుంచే పెద్ద నోట్లు రద్దు (డీ-మోనిటైజేషన్) చేసినట్లు స్వయంగా ప్రధాని మోడీ ప్రకటించారు. నల్లధనం, అవినీతి, ఉగ్రవాద కార్యకలాపాల నిధుల సమీకరణకు పరిష్కారంగా డీ-మోనిటైజేషన్‌ను పేర్కొన్నారు. ఆచరణలో ఆ లక్ష్యాలేవీ నెరవేరలేదు సరికదా పెద్దలు నేలమాళిగల్లో దాచుకున్న పెద్ద నోట్లన్నీ ఖజానాకు చేరాయి. కనీసం రూ.నాలుగైదు లక్షల కోట్ల నల్లధనం పట్టుబడుతుందని చెప్పగా చలామణిలో వున్నదాని కంటే ఎక్కువ బ్యాంకులకు చేరి తెల్లధనంగా మారిపోయింది. కానీ పేదలు, సామాన్యులు, కష్ట జీవుల జీవనోపాధులు ఘోరంగా దెబ్బతిన్నాయి. అసంఘటిత, సూక్ష్మ, చిన్నతరహా, సన్నకారు పరిశ్రమలు ధ్వంసమయ్యాయి. నోట్ల మార్పిడి కోసం క్యూలైన్లలో గంటల తరబడి బ్యాంకులు, ఎటిఎంల వద్ద బారులు తీరిన నాటి భయంకర దృష్టాంతాలు ఇప్పటికీ కళ్లల్లో మెదులుతున్నాయి. క్యూలైన్లలోనే వందలాది మంది ప్రాణాలు విడిచారు. ఒత్తిడి తట్టుకోలేక బ్యాంకు అధికారులు సైతం కౌంటర్లలో మరణించిన విషాద ఘటనలున్నాయి. డీ-మోనిటైషన్ తాలూకు ప్రతికూల ప్రభావాలు నేటికీ కనిపిస్తున్నాయి. దేశం, ఆర్థిక వ్యవస్థ ఇంకా కోలుకోలేదు. మన కరెన్సీ వ్యవస్థ విశ్వాసాన్ని నోట్ల రద్దు నాశనం చేసింది.

నాటి డీ-మోనిటైజేషన్ అవాంఛిత బిడ్డనే 2 వేల నోటు అని సాక్షాత్తు ఆర్‌బిఐ గవర్నర్ వెల్లడించారంటే ప్రభుత్వ చర్య వాంఛితం కాదని అర్థమవుతూనే ఉంది. నాటి పెద్ద నోట్ల రద్దు చర్యకు ఇప్పటి 2 వేల నోట్ల ఉపసంహరణకు పెద్దగా తేడా ఏమీ లేదు. తేడా అల్లా అప్పుడేమో ప్రధాని మోడీ ప్రకటన చేయగా ఇప్పుడు ఆర్‌బిఐ గవర్నర్ ఆ పాత్ర పోషించారు. డీ-మోనిటైజేషన్ కేసుపై ఇటీవల సుప్రీంకోర్టు ఆ పని చేయాల్సింది ఆర్‌బిఐ గవర్నర్ అని సూచించింది. అందుకే ఈ మార్పు. ఇక అప్పుడు రద్దు చేసిన నోట్లు 84 శాతంకాగా ప్రస్తుతం 10 శాతం. ఒక దేశ ప్రభుత్వం తన సొంత ప్రజలను, దేశ ఆర్థిక వ్యవస్థను అసంఖ్యాక సంక్షోభాల లోతుల్లోకి నెట్టిన ఆ రోజులు మళ్లీ గుర్తుకొస్తున్నాయి. భారత కరెన్సీ వ్యవస్థలో అత్యధికంగా చలామణిలో ఉన్న రూ.500, 1,000 నోట్లను నిషేధిస్తూ చేసిన ప్రకటన మానవ నిర్మిత విపత్తుకు నాంది పలికింది. ప్రపంచం మునుపెన్నడూ చూడని దుస్థితికి మోడీ సర్కారు తీసుకెళ్లింది. క్షణాల్లో జేబులో ఉన్న నోటు రద్దు చేసిన విచిత్రం. కేంద్ర ప్రభుత్వం సృష్టించిన సంక్షోభానికి విరుగుడుగా 2 వేల నోట్లు ముద్రించారు. ఇప్పుడు చలామణి నుంచి ఆ నోటును ఉపసంహరించడమంటే అప్పటి చర్య లోని వ్యర్థం, వైఫల్యం మరోసారి రుజువైంది. నష్ట నివారణకే కేంద్రం ఏడేళ్ల తర్వాత 2 వేల నోటును రద్దు చేసింది. గత అనుభవాలరీత్యా నల్లధనం ప్రక్షాళన కంటే నల్లధనం చట్టబద్ధతకే 2 వేల నోటు రద్దు పనికొస్తుంది. ఈ సత్యం మోడీ ప్రభుత్వానికి తెలీకకాదు. కార్పొరేట్ల కోసమే పని చేస్తున్న బిజెపి ప్రభుత్వ చర్యలను ప్రజలు వ్యతిరేకించాలి.

మహనీయుల మాట

పర మత సహనం కావాలి. మతాన్ని అనుసరించడం, అనుసరించకపోవడం ప్రజల ఇష్టాయిష్టాలకు వదిలివేయాలి. యూరప్‌లో పుట్టారు కనుక ప్రజలు క్రైస్తవులు అవుతున్నారు. వారే చైనాలో పుట్టి వుంటే అక్కడి మతాన్ని అవలంభించేవారు. అందుచేత ఏ మతమూ గొప్పది కాదు. వ్యక్తికి స్వాతంత్ర్యం కావాలి.

- పీరీ బాయల్,
17వ శతాబ్దపు నాస్తికుడు.

అమెరికా రుణ పరిమితి వివాదం

అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి పెట్టే ఒత్తిడికి తలొగ్గి ప్రపంచంలో అనేక దేశాలు తమ తమ బడ్జెట్ల ద్రవ్యలోటు తమ జిడిపిలో ఒకానొక శాతానికి మించకుండా ఉండాలని చట్టాలు చేశాయి. ఎక్కువ దేశాల్లో ఇది 3 శాతంగా ఉంది. మన దేశంలో కూడా అటు కేంద్ర బడ్జెట్‌లో గాని, ఇటు రాష్ట్రాల బడ్జెట్లలో గాని ద్రవ్యలోటు జిడిపిలో 3 శాతానికి మించి వుండకూడదన్న చట్టాలు చేశారు. అయితే, అమెరికాలో ఈ తరహా చట్టం ఏదీ లేదు. దానికి బదులు అక్కడ ప్రభుత్వం చేయగల రుణానికి ఒక గరిష్ట పరిమితిని పెట్టుకున్నారు. ఇది కొంత తేడా వ్యవహారంలా ఉంటుంది. దేశ ఆర్థిక వ్యవస్థ పెరుగుతున్నకొద్దీ ఈ గరిష్ట పరిమితిని మార్చుకోవలసి వుంటుంది. అందుకే అమెరికాలో 1960 నుంచీ ఇప్పటిదాకా ఈ ప్రభుత్వ రుణ గరిష్ట పరిమితిని 78 సార్లు సవరించారు.

ప్రస్తుతం ఈ పరిమితి 31.4 లక్షల కోట్ల డాలర్లుగా ఉంది. ఈ పరిమితి మేరకు ఇప్పటికే ప్రభుత్వ రుణం చేరుకుంది. అందువలన బైడెన్ ప్రభుత్వం ఆ రుణ పరిమితిని పెంచమని అమెరికన్ కాంగ్రెస్‌ను అనుమతి కోరింది. కాంగ్రెస్‌లో రిపబ్లికన్ల బలం ఎక్కువ. అందువలన వాళ్ళు రుణపరిమితి పెంపు ఒక మామూలు వ్యవహారంగా పరిగణించడానికి తిరస్కరించారు. రుణ పరిమితిని పెంచేబదులు బడ్జెట్‌లో కొన్ని పద్దుల్లో కోతలు పెట్టాలని వాళ్ళు కోరుతున్నారు. ముందు రుణ పరిమితిని పెంచడానికి ఒప్పుకుంటే ఆ తర్వాత బడ్జెట్‌లో పద్దులు కొన్నింట్లో కోతల విషయం చర్చించడానికి బైడెన్ సంసిద్ధత వ్యక్తం చేశాడు. కాని కోతలకు ఒప్పుకుంటేనే రుణ పరిమితి పెంపుదలకు అంగీకరిస్తామన్న రిపబ్లికన్లు షరతు పెట్టారు. దీనికి బైడెన్ అంగీకరించలేదు. దీంతో వ్యవహారం ప్రతిష్టంభనలో పడింది. అది గనక పరిష్కారం కాకపోతే బైడెన్ ప్రభుత్వం ఇంతవరకూ తీసుకున్న రుణాల మీద వడ్డీ వాయిదాలు చెల్లించలేక ఎగవేతదారుగా నిలవవలసి వస్తుంది. అంతేగాక ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి వస్తుంది.



ప్రభాత్ పట్నాయక్

ఇక్కడ రెండు వేరు వేరు అంశాలు ఉన్నాయి. మొదటిది: అసలు ప్రభుత్వం అప్పు చేయడం వెనుక ఉన్న హేతుబద్ధత ఏమిటన్నది. తాను చేయవలసిన ఖర్చుకు కావలసిన ధనాన్ని సమకూర్చుకోడానికి సంపన్నుల మీద అదనంగా పన్నులు వేయవచ్చు. అలా చేయకుండా రుణం తీసుకోడానికే మొగ్గు చూపుతోందంటే ఆ ప్రభుత్వం సంపన్నుల మీద పన్నులు వేయడానికి సిద్ధంగా లేదని భావించాలి. ప్రస్తుత నయా ఉదారవాద కాలంలో తక్కిన ప్రపంచంతోబాటు అమెరికాలో కూడా ఆదాయాలలో, సంపదలో అసమానతలు బాగా పెరిగాయి. సంపన్నుల దగ్గర సంపద పెరిగినప్పుడు వారిమీద సంపద పన్ను, కార్పొరేట్ లాభాలమీద పన్ను అదనంగా విధించి ప్రభుత్వం తనకు కావలసిన ఆర్థిక వనరులను సమకూర్చుకోవచ్చు.

అలా సంపన్నులమీద అదనపు పన్ను విధించినంత మాత్రాన సంపదలోని అసమానతలు తగ్గిపోతాయని భావించకూడదు. ఏ దేశపు ఆర్థిక వ్యవస్థలోనైనా, శ్రామిక ప్రజలు తమకు వచ్చే ఆదాయాలకు దాదాపు సరిసమానంగా ఖర్చు చేస్తారు. ఆర్థిక వ్యవస్థలో ఎక్కువగా పొదుపు చేసేది సంపన్నులే. ప్రభుత్వం చేసే అదనపు వ్యయం 100 డాలర్లు అనుకుందాం. అందుకోసం ప్రభుత్వం రుణం తీసుకుందనుకుందాం. అప్పుడు ఆ 100 డాలర్లూ ప్రభుత్వ వ్యయం తర్వాత సంపన్నుల దగ్గరికే చేరుతాయి (కాసేపు విదేశీ లావాదేవీలను పక్కన పెడదాం). దాంతో వారు పొదుపు చేసే మొత్తం 100 డాలర్ల మేరకు పెరుగుతుంది. దానిని ప్రభుత్వం మళ్ళీ వారివద్ద నుండి రుణం రూపంలో తీసుకుంటుంది. ఈ విధంగా ప్రభుత్వం తాను చేసే అదనపు వ్యయానికి రుణం తీసుకోవడం వలన సంపద అసమానతలు మరింత పెరుగుతాయే తప్ప తగ్గవు. అదే అదనపు వ్యయం కోసం ప్రభుత్వం ఆ సంపన్నుల మీద అదనపు పన్నులు విధిస్తే అప్పుడు పన్ను రూపంలో వారి వద్ద నుంచి వసూలు చేసిన సొమ్ము ప్రభుత్వ వ్యయం అనంతరం మళ్ళీ వారి వద్దకే వచ్చి చేరుతుంది.అంటే అదనపు పన్ను విధించినందువలన సంపదలో అసమానతలు అంతకు ముందు ఉన్న స్థాయిలోనే యూథాతథంగా కొనసాగుతాయి.

బైడెన్ ప్రభుత్వం కాని, రిపబ్లికన్లు గాని సంపన్నులమీద అదనపు పన్నులు వేయడానికి సిద్ధంగా లేరు. అమెరికన్ రాజకీయాలమీద బూర్జువా వర్గం ఎంత పట్టు కలిగివుందో దీనిని బట్టి గ్రహించవచ్చు. ప్రభుత్వానికి అదనపు ఆదాయం రాబట్టాలంటే సంపన్నులమీద అదనపు పన్ను విధించే వీలుందన్న అంశాన్నే వారు పూర్తిగా తమ చర్చల్లో ఎక్కడా లేవనెత్తడంలేదు. ప్రభుత్వ ఉద్యోగులు జీతాలు పొందలేని పరిస్థితులు వస్తాయని బైడెన్ హెచ్చరిస్తున్నాడే తప్ప సంపన్నులమీద అదనపు పన్ను ప్రస్తావననే ముందుకు తేవడం లేదు. రిపబ్లికన్లు కూడా రుణపరిమితిని పెంచడానికి పూర్తి వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారే తప్ప ఈ ప్రత్యామ్నాయం ఊసే ఎత్తడం లేదు.

అయినా బైడెన్ ప్రభుత్వం కాని, రిపబ్లికన్లు గాని సంపన్నులమీద అదనపు పన్నులు వేయడానికి సిద్ధంగా లేరు. అమెరికన్ రాజకీయాలమీద బూర్జువా వర్గం ఎంత పట్టు కలిగివుందో దీనిని బట్టి గ్రహించవచ్చు. ప్రభుత్వానికి అదనపు ఆదాయం రాబట్టాలంటే సంపన్నులమీద అదనపు పన్ను విధించే వీలుందన్న అంశాన్నే వారు పూర్తిగా తమ చర్చల్లో ఎక్కడా లేవనెత్తడంలేదు. ప్రభుత్వ ఉద్యోగులు జీతాలు పొందలేని పరిస్థితులు వస్తాయని బైడెన్ హెచ్చరిస్తున్నాడే తప్ప సంపన్నులమీద అదనపు పన్ను ప్రస్తావననే ముందుకు తేవడం లేదు. రిపబ్లికన్లు కూడా రుణపరిమితిని పెంచడానికి పూర్తి వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నారే తప్ప ఈ ప్రత్యామ్నాయం ఊసే ఎత్తడం లేదు.

ఒక అగ్రగామి పెట్టుబడిదారీ దేశంలో ఇటువంటి పరిస్థితి ఉండడం ఏ మాత్రం ఆశ్చర్యాన్ని కలిగించదు. ఐతే ఇక్కడ మన దృష్టి పడవలసిన అంశం మరొకటి ఉంది. బైడెన్ ప్రభుత్వానికి, రిపబ్లికన్లకు మధ్య ఈ తక్షణ సమస్య మీద ఉన్న భిన్నాభిప్రాయం వెనుక వారి వారి ఆర్థిక దృక్పథాలలో, ఆర్థిక వ్యూహాలలో ఉన్న లోతైన తేడాను మనం చూడాలి. ఒకరిది "ఉదార బూర్జువా" దృక్పథం అయితే మరొకరిది "సాంప్రదాయ బూర్జువా" దృక్పథం.

ఇందులో మొదటి తరహాకి నయా ఉదారవాద పెట్టుబడిదారీ విధానం ముందుదారి తోచని స్థితిలో చాలా కాలంగా పడివున్న సంగతి తెలుసు. అందుచేత మళ్ళీ కీన్స్ విధానాన్ని పునరుద్ధరించాలని వారు కోరుకుంటున్నారు. అందుకే వాళ్ళు బడ్జెట్ లోటును పెంచడానికి వెనకాడడం లేదు. అందుకోసమే వాళ్ళు (బైడెన్ ప్రభుత్వం) ప్రభుత్వ రుణ పరిమితిని పెంచాలని కోరుతున్నారు. ఆ విధంగా పెంచే రుణ పరిమితి వలన ప్రభుత్వ వ్యయం పెరిగి అది ద్రవ్యోల్బణాన్ని పెంచుతుంది. అయినప్పటికీ, ఇప్పుడు ద్రవ్యోల్బణాన్ని ఎలాగైనా సరే అదుపు చేయడం ఒక్కటే లక్ష్యంగా వాళ్ళు భావించడం లేదు. నిరుద్యోగాన్ని ఎంతో కొంత అదుపు చేయడం, ఆర్థిక కార్యకలాపాలను మరింత హెచ్చు స్థాయిలో నిర్వహించడం కూడా ముఖ్యమే అని వాళ్ళు భావిస్తున్నారు. దానికి బదులు ద్రవ్యోల్బణాన్ని అదుపు చేసే పేరుతో ప్రభుత్వ వ్యయాన్ని బాగా తగ్గించి దేశం మీద మరింత ఆర్థిక మాంద్యాన్ని రుద్దడం పరిష్కారం అని వాళ్ళు అనుకోడం లేదు.

అదే రెండో తరహాకి చెందినవాళ్ళు, "సాంప్రదాయ బూర్జువా దృక్పథం"తో ఉన్నవాళ్ళు మాత్రం ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం అన్నదొక్కటే తమ ఏకైక తక్షణ లక్ష్యం అని భావిస్తున్నారు. అందుకోసం ప్రభుత్వ వ్యయాన్ని బాగా తగ్గించాలని వాళ్ళు కోరుతున్నారు. శ్రామిక ప్రజలకు ఇచ్చే నగదు బదిలీలలో కోతలు పెట్టాలని, వారికి సంబంధించిన సంక్షేమ చర్యలలో కోత పెట్టాలని, ఆ విధంగా జరిగితేనే ద్రవ్యోల్బణం అదుపులోకి వస్తుందని వాళ్ళు వాదిస్తున్నారు.

కీన్స్ తన కాలంలో ఈ "సాంప్రదాయ బూర్జువా" అవగాహనను ఎదుర్కోవలసి వచ్చింది. సంపన్నుల మీద అదనపు పన్నులు విధించేబదులు ప్రభుత్వ వ్యయాన్ని పెంచి తద్వారా మార్కెట్‌లో పడిపోతున్న కొనుగోలుశక్తిని ఎంతో కొంతమేరకు నిలబెట్టడం వలన ప్రైవేటు పెట్టుబడికి ఎటువంటి ఇబ్బందీ కలగదని కీన్స్ వాదించాడు.

కీన్స్ పెట్టుబడిదారీ వ్యవస్థను గట్టిగా బలపరిచినవాడు. ఐతే బోల్షివిక్ విప్లవం ప్రభావం బలంగా ప్రపంచం మీద పడుతున్న కాలంలో అతను ఉన్నాడు. పెట్టుబడిదారీ వ్యవస్థ గనుక ఎక్కువగా ఉద్యోగాలు కల్పించలేకపోతే అసంతృప్తికి గురయ్యే కార్మికులు సోవియట్ విప్లవ ప్రభావానికి లోనై మొత్తం పెట్టుబడిదారీ వ్యవస్థనే కూల్చివేసే ప్రమాదం ఉందని అతను నమ్మాడు. అటువంటి అసంతృప్తికి కార్మికులు లోనుగాకుండా వారిని బుజ్జగించడం ఎంతైనా అవసరం అని అతడు భావించాడు.

ఉదార బూర్జువా దృక్పథానికి సాంప్రదాయ బూర్జువా దృక్పథానికి మధ్య తేడా ఇక్కడే కనిపిస్తుంది. ఈ పెట్టుబడిదారీ వ్యవస్థను కాపాడుకోవడం కోసం బలవంతంగానైనా కార్మికులను అణచివేయడానికి, నిరుద్యోగాన్ని బాగా పెంచివేయడానికి సాంప్రదాయ బూర్జువా దృక్పథం వెనుకాడదు. అదే ఉదార బూర్జువా దృక్పథం అయితే ఈ పెట్టుబడిదారీ వ్యవస్థను కొనసాగించడానికి కార్మికుల మద్దతును కూడా పొందాలని ప్రయత్నిస్తుంది. భారీస్థాయిలో నిరుద్యోగం పెరిగిపోకుండా ఉండడానికి ప్రయత్నిస్తుంది. కార్మికులకు సంక్షేమం పేర కొంత ధనం బదిలీ అయ్యేటట్లు చూస్తుంది.

ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న ప్రతిష్టంభన వెనుక ఈ రెండు భిన్నదృక్పథాలూ అంతర్లీనంగా ఉన్నాయి. ఉదార బూర్జువా దృక్పథం అమలు జరిగితే ప్రభుత్వ జోక్యం ఆర్థిక వ్యవస్థలో గణనీయంగా పెరుగుతుంది. అలా జరిగితే పెట్టుబడిదారీ వ్యవస్థలో సద్యోజనితంగా (స్పాంటేనియస్‌గా) వ్యక్తం అయ్యే ధోరణులకు అది ఆటంకం అవుతుంది (ప్రభుత్వ జోక్యం పెరిగితే పెట్టుబడిదారులు తమ ఇష్టం వచ్చినట్లు దోచుకోడానికి అవరోధాలు కలుగుతాయి). అందుకే ప్రభుత్వ జోక్యం ఉండాలని చెప్పిన కీన్స్ విధానాలను నయా ఉదారవాదం మొదట్లోనే పూర్తిగా తోసిపారేసింది. ఇప్పుడు తిరిగి అవే కీన్స్ విధానాలను మళ్ళీ అమలు చేయాలని అనుకోవడం, అందునా, నయా ఉదారవాద విధానాలు ముందుదారి కనపడని స్థితిలో దిగబడి వున్నప్పుడు కీన్స్ విధానాలను అమలు చేయాలని భావించడం మరిన్ని వైరుధ్యాలలోకి వ్యవస్థను నెడుతుంది. ఇప్పుడు కీన్స్ విధానాలను అమలు చేయబూనుకుంటే అది మృతశిశువు చందమే ఔతుంది.

అటువంటి వైరుధ్యాలలో కేవలం ఒక్కదానిని మాత్రం నేను ఇక్కడ ప్రస్తావిస్తాను. అమెరికన్ ప్రభుత్వం గనుక అదనంగా అప్పు చేసి దానిని సంక్షేమ కార్యక్రమాల కోసం ఖర్చు చేస్తే, అప్పుడు అమెరికాలో సరుకుల గిరాకీ పెరుగుతుంది. అమెరికన్లు ఉపయోగించే సరుకులలో గణనీయమైన భాగం దిగుమతుల ద్వారా లభిస్తాయి. అంటే ప్రభుత్వ వ్యయం పెరిగితే అది దిగుమతుల పెరుగుదలకు దారి తీస్తుంది. అప్పుడు విదేశీ చెల్లింపులలో లోటు పెరుగుతుంది. దానిని అదుపు చేయడానికి అమెరికా విదేశాలలోని ఎగుమతిదారులకి తన ప్రభుత్వ బాండ్లను అమ్మవలసి వస్తుంది. అలా అమెరికా విడుదల చేసే బాండ్లను విదేశీ ఎగుమతిదారులు తీసుకోడానికి సిద్ధపడాలంటే డాలర్ అంతర్జాతీయ రిజర్వు కరెన్సీగా తన ప్రాధాన్యతను నిలబెట్టుకోవలసి వుంటుంది.

ఇప్పుడు అమెరికా డజన్లకొద్దీ దేశాల మీద విధిస్తున్న ఆంక్షల ఫలితంగా ఆ దేశాల నుండి తనకు అవసరమైన సరుకులను దిగుమతి చేసుకునే అవకాశాన్ని అమెరికా కోల్పోతున్నది. అందువలన తన దేశంలో వాటిని ఉత్పత్తి చేసుకోడానికి ఎక్కువ ఖర్చు చేయవలసి వస్తోంది. అందువలన అమెరికాలో ద్రవ్యోల్బణం మరింత పెరుగుతోంది. ఇంకోపక్కన ఆంక్షలకు గురైన దేశాలు తమలో తాము ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుంటున్నాయి. ఆ ఒప్పందాలలో డాలర్ ప్రమేయం లేదు. ఆ యా దేశాల స్వంత కరెన్సీలనే మార్పిడి చేసుకుంటున్నారు. దాని ఫలితంగా డాలర్ ఆధిపత్య స్థానం బలహీనపడుతోంది. ప్రస్తుతం ఎటువంటి ఆంక్షలూ ఎదుర్కోని దేశాలు సైతం తమ వద్ద పెద్ద మోతాదులో డాలర్ నిల్వలను (బాండ్ల రూపంలో ఉండే నిల్వలతో సహా), అట్టిపెట్టుకోడానికి సంసిద్ధంగా లేవు. ఒకవేళ భవిష్యత్తులో తమపైకూడా ఆంక్షలు వస్తే అప్పుడు ఈ డాలర్ నిల్వలు ఉపయోగపడకుండా పోతాయి. అందుకే డాలర్ నిల్వలను పెంచుకోడానికి అందరూ అంత సుముఖంగా లేరు. ఈ కారణాలన్నీ డాలర్ బలహీనపడడానికి దారి తీస్తున్నాయి.

అమెరికాలో ఉదార బూర్జువా వైఖరి అవలంబిస్తున్న బైడెన్ ప్రభుత్వం మరోపక్కన చాలా ఎక్కువ దేశాలమీద ఆంక్షలు విధించడానికి మొగ్గు చూపిస్తోంది. ఈ ఆంక్షల ఫలితాలు అమెరికాలో ఉదార బూర్జువా దృక్పథాన్ని అమలు చేయడానికి ఆటంకంగా పరిణమిస్తున్నాయి. ఒకవైపున నయా ఉదారవాదంతో ప్రేరణ పొందిన సామ్రాజ్యవాద ఆధిపత్య ధోరణిని సమర్థిస్తూ మరోపక్క కీన్స్ సూచించిన ఉదారవాద సంక్షేమ విధానాలను అమలు చేయడం సాధ్యం కాదు. రెండు వేరువేరు దిశల్లో ప్రయాణం చేసే పడవల మీద చెరో కాలునూ ఉంచి ప్రయాణించాలనుకోవడం వంటిదే ఇది.

(స్వేచ్ఛానుసరణ)

ఎంతమంది ఉసురు పోసుకుంటారు?

సమస్య

'మాకు ప్రాణ హాని ఉంది. మేము నిత్యం వేధింపులకు గురవుతున్నాం'. ఈ ప్రకటన చేసింది వినేష్ ఫోగట్. దేశానికి పతకాల మీద పతకాలు సంపాదించి పెట్టిన, దేశం పరువు నిలబెట్టిన క్రీడాకారిణి. 'భారత కుస్తీ సమాఖ్య అధ్యక్షుడి మీద ఫిర్యాదు ఇచ్చిన వారితో సహా మా అందరి జీవితాలు ప్రమాదంలో ఉన్నాయి. మా కుటుంబాలకు బెదిరింపులు వస్తున్నాయి'. ఈ మాటలు వినేష్ జనవరి 18వ తేదీన మొట్టమొదట జంతర్‌మంతర్ దగ్గర ధర్నా చేసిన రోజే చెప్పింది. 'నేను ప్రధానమంత్రిని కలిసినప్పుడు కూడా ఇంత వివరంగా కాకపోయినా...మేం వేధింపులను ఎదుర్కొం టున్నాం. మాకు సహాయం చేయండి...అని విన్నవించు కున్నాన'ని కూడా చెప్పింది. తిరిగి ఏప్రిల్ 25వ తేదీన, మే 18వ తేదీన పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాకు చెప్పింది. అయితే ఇవన్నీ ప్రభుత్వానికి ఎందుకు అర్థం కావడం లేదు. ఇప్పటికి ఐదు నెలలుగా వాళ్ళు ఆందోళన చేస్తున్నారు.

ఎస్. పుణ్యవతి

ఈ మహిళా క్రీడాకారులు నిజంగానే జీవితం ప్రమాదంలో పడేంత తీవ్రమైన ఇబ్బందులు అనుభవిస్తున్నారా. అంటే గతంలో జరిగిన ఘటనలు నూటికి నూరు శాతం నిజమనే చెప్తున్నాయి. ఒకసారి గతంలో ఏం జరిగిందో చూద్దాం.

రుచిక గిర్హోత్రా. గూగుల్ తల్లిని అడిగితే ఈమె గురించి అన్ని వివరాలు చెబుతుంది. అభం శుభం తెలియని 14 ఏళ్ల బాలిక. టెన్నిస్ నేర్చుకునేది. అప్పటి పోలీస్ అధికారి అయిన టెన్నిస్ అసోసియేషన్ నాయకుడి వేధింపులకు బలైంది. న్యాయం దొరకక, తన కారణంగా తమ్ముడు, మొత్తం కుటుంబం వేధింపులకు గురైన కారణంగా మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకుంది. అయితే సదరు పోలీస్ అధికారి మాత్రం డిజిపిగా పదోన్నతి పొందాడు. ఇదీ మన ఆడపిల్లలకు న్యాయం జరిగే తీరు.

వివరాల్లోకి వెళ్తే...రుచిక టెన్నిస్ క్రీడాకారిణి. చండీగఢ్ లోని సేక్రెడ్ హార్ట్ గర్ల్స్ హైస్కూల్లో 10వ తరగతి చదివేది.

తండ్రి యూకో బ్యాంక్ మేనేజర్. తల్లి చిన్నప్పుడే చనిపోయింది. సోదరుడు అషు. స్నేహితురాలు ఆరాధనతో కలిసి హర్యానా లాన్ టెన్నిస్ అసోసియేషన్‌లో టెన్నిస్ నేర్చుకునేది. ఇది ఎక్కడ ఉన్నదంటే, అప్పటి ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పనిచేస్తున్న ఎస్‌పిఎస్ రాథోడ్ నివాస గృహం పక్కనే ఉండేది. అప్పట్లో ఇతగాడు హర్యానా లాన్ టెన్నిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా పని చేసేవాడు. ఆ హోదాలోనే రుచిక ఇంటికి వెళ్లి ఆ అమ్మాయి తండ్రితో మాట్లాడాడు.

ఇది జరిగింది 1990 ఆగస్టు 11వ తేదీన. 'అమ్మాయి బాగా పైకి వస్తుంది. నా ఇంటికి పంపించండి. కోచింగ్ ఇస్తాను' అని చెప్పి వచ్చాడు. 12వ తేదీన స్నేహితురాలు ఆరాధనతో కలిసి రుచిక రాథోడ్ ఆఫీస్‌కి వెళ్లి కలిసింది. ఆ ఇద్దరు అమ్మాయిల్ని చూసిన ఈ పెద్ద మనిషి టెన్నిస్ కోచ్‌ని తీసుకురమ్మని చెప్పి ఆరాధనను బయటకు పంపించాడు. ఆ అమ్మాయి బయటకు వెళ్లిందో లేదో ఒంటరిగా ఉన్న రుచికను గట్టిగా పట్టుకొని దగ్గరకు తీసుకొని చెప్పరాని విధంగా ప్రవర్తించసాగాడు రాథోడ్. ఏదో విధంగా అమ్మాయి అతన్ని బయటకు నెట్టేసి ఇవతలకు వచ్చింది. అయినా అతని ధోరణి మారలేదు. బయటికి వెళ్లిన ఆరాధన లోపలికి వచ్చి జరిగిందంతా చూసింది.

జరిగిన విషయం ఆడపిల్లలు ఇంట్లో వాళ్లకి చెప్పలేదు. అందరు ఆడవాళ్లు, ఆడపిల్లల్లాగే భయపడ్డారేమో. ఆ తర్వాత రోజున మళ్లీ టెన్నిస్ నేర్చుకోవడానికి వెళ్లారు. ఆ పిల్లలిద్దరినీ తన ఆఫీసుకు పిలిపించాడు రాథోడ్. ఇక దీంతో వారిద్దరు ఇంట్లో వాళ్లకి చెప్పారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఏదో ఒకటి చేయాలని నిర్ధారణకు వచ్చారు. పైఅధికారుల దృష్టికి తీసుకురావాలనుకున్నారు. ఆగస్టు 17 తేదీన హోం సెక్రటరీకి ఫిర్యాదు ఇచ్చారు. అధికారులు చర్యలు తీసుకుంటారని భ్రమపడతాం కదా. వారూ అలాగే అనుకున్నారు. అయితే కథ అక్కడితో ఆగలేదు. ముఖ్యమంత్రులు, హోంమంత్రులతో కలిసి నేరస్తుడ్ని రక్షించడానికి నాటకాలు మొదలెట్టారు.

ఆ తర్వాత జరిగినదంతా తెలుసుకుంటే ఒళ్ళు జలదరిస్తుంది. క్రైమ్ స్టోరీని తలపిస్తుంది. న్యాయం జరగకపోగా రుచిక కుటుంబాన్ని, మద్దతునిచ్చిన స్నేహితురాలు ఆరాధన కుటుంబాన్ని సర్వనాశనం చేశారు. ఇదంతా అధికారంలో ఉన్న పెద్దల అండతోనే సాగింది. సెప్టెంబర్ 17వ తేదీన హోం సెక్రటరీకి ఫిర్యాదు ఇచ్చాక...హోం సెక్రటరీ ఆర్.ఆర్. సింగ్ నివేదిక ఇచ్చారు. దాంట్లో స్పష్టంగా నేరం జరిగినట్లు చెబుతూ ఎఫ్ఐఆర్ తక్షణమే నమోదు చేయాలని సిఫార్సు చేశారు. ఆ కొద్ది కాలానికి ఆర్.ఆర్.సింగ్ స్థానంలో దుగ్గల్ హోం సెక్రటరీగా వచ్చాడు. సింగ్ ఇచ్చిన రిపోర్టు ఎక్కడ చెదలు పట్టిపోయిందో తెలియదు. నేరం చేసిన రాథోడ్ కి స్థానిక ఎమ్మెల్యేతో సహా అప్పటి ముఖ్యమంత్రి హుకుమ్ సింగ్, ఆ తరువాత వచ్చిన ఓం ప్రకాష్ చౌతాలా ప్రభుత్వాల అండదండలు దండిగానే ఉన్నాయట.

బాలిక కుటుంబానికి మాత్రం వేధింపులు తారాస్థాయికి చేరాయి. మొదట స్కూల్ ఫీజు ఎగ్గొట్టిందని ఆరోపించి ఆ పిల్లని స్కూలు నుంచి బహిష్కరించారు. ఫీజులు కట్టని 135 మంది మీద మాత్రం ఒంటి మీద ఈగ వాల లేదు. ఈ బహిష్కరణను అడ్డం పెట్టుకొని ఆ పిల్ల మీద నిందా ప్రచారం తారాస్థాయిలో చేశారు. ఆ తల్లి లేని పిల్ల ఒకవైపు మానసిక వేదనతో గది నాలుగు గోడల మధ్య మగ్గిపోయింది. రాథోడ్ చెప్పుచేతల్లో ఉన్న పోలీస్ డిపార్ట్‌మెంట్ వాళ్ళు తెల్ల చొక్కాల ముసుగులో ఆ కుటుంబం మీద ఒక కన్ను వేశారు. తండ్రి మీద, పది సంవత్సరాల తమ్ముడి మీద మర్డర్ కేసు, దొంగతనం కేసుతో సహా పెట్టని కేసులు అంటూ లేవు. కేసులు పెట్టి వేధించారు. పోలీస్ స్టేషన్లో పెట్టి చిత్రహింసలకు గురిచేశారు. సినిమాల్లో తప్ప మరెక్కడ చూడం ఇట్లాంటి చిత్రహింసలు. ఆ పిల్లాడు ఎట్లా బతికి బయటపడ్డాడో తెలియదు.



రుచిక గిర్హోత్రా. గూగుల్ తల్లిని అడిగితే ఈమె గురించి అన్ని వివరాలు చెబుతుంది. అభం శుభం తెలియని 14 ఏళ్ల బాలిక. టెన్నిస్ నేర్చుకునేది. అప్పటి పోలీస్ అధికారి అయిన టెన్నిస్ అసోసియేషన్ నాయకుడి వేధింపులకు బలైంది. న్యాయం దొరకక, తన కారణంగా తమ్ముడు, మొత్తం కుటుంబం వేధింపులకు గురైన కారణంగా మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకుంది. అయితే సదరు పోలీస్ అధికారి మాత్రం డిజిపిగా పదోన్నతి పొందాడు. ఇదీ మన ఆడపిల్లలకు న్యాయం జరిగే తీరు.

మరో బాలిక ఆరాధన మీద పదికి పైగా కేసులు పెట్టారట. ఆమెను తండ్రి హర్యానా ప్రభుత్వంలో చీఫ్ ఇంజినీరుగా పనిచేసేవాడు. మచ్చలేని మనిషి. అటువంటి ఆయన మీద కేసులు మీద కేసులు పెట్టి చివరికి ఉద్యోగంలో నుంచి సస్పెండ్ చేయించారు.

ఇవన్నీ చూసిన బాధితురాలు రుచిక మూడేళ్ల తర్వాత అంటే 1993 డిసెంబర్ 28న విషం తిని చనిపోయింది. అక్కడికి ఆ దుర్మార్గుడు కక్ష తీరలేదు. తండ్రి చేత బలవంతంగా తెల్ల కాగితాల మీద సంతకాలు పెట్టించుకుని గాని ఆ అమ్మాయి మృతదేహాన్ని తండ్రికి అప్పగించలేదు.

ప్రభుత్వం ఈ కేసు ఫైలు మూసివేసింది. వేధింపులు తట్టుకోలేక కుటుంబం చండీగఢ్ నుంచి సిమ్లా దగ్గరకు పోయి మట్టి పని చేసుకుని బతికిందట. రాథోడ్ మాత్రం సంవత్సరం తర్వాత 1994లో అడిషనల్ డిజిపిగా పదోన్నతి పొందాడు. ఆ తర్వాత 1999లో ఓం ప్రకాష్ చౌతాలా ప్రభుత్వంలో డిజిపిగా పదోన్నతి పొందాడు. ఈ మొత్తం ఘటన మీద అప్పటి రాష్ట్ర స్థాయి బిజెపి నాయకుడు స్పందించాడట. అయితే కేంద్రంలో ఉన్నది వాజ్‌పేయి ప్రభుత్వమే కదా. వాజ్‌పేయి ప్రభుత్వానికి ఓం ప్రకాష్ చౌతాలా ప్రభుత్వం మద్దతు ఉంది కాబట్టి అన్ని రకాల మద్దతులు కలిపి ఒక ఆడపిల్లకి, ఒక భావి భారత క్రీడాకారిణికి అన్యాయం చేశారు. ఇదంతా పార్లమెంట్ వేదికగా కూడా చర్చ జరిగింది. అప్పుడు పార్లమెంటు సభ్యురాలుగా ఉన్న బృందాకరత్ కూడా రుచికకు న్యాయం జరగాలని పార్లమెంటును వేదికగా చేసుకుని పోరాడారు. ఇవన్నీ ఆనాటి ఇంగ్లీషు, హిందీ అన్ని పత్రికల్లోనూ ప్రముఖంగా ప్రచురించబడ్డాయి. చివరికి కేసు సిబిఐ చేతుల్లోకి వెళ్ళింది. సుప్రీంకోర్టు దాకా వచ్చింది. నేరం జరిగిన 20 సంవత్సరాల తర్వాత 2010లో రాథోడ్ నేరం చేశాడని అంగీకరిస్తూ కోర్టు తీర్పు చెప్పింది. ఏమైనప్పటికీ నేరస్తుడికి పదోన్నతి, బాధితురాలికి మరణం సంప్రాప్తించాయి.

ఇదంతా చూశాక...బాధితులైన క్రీడాకారులు, వాళ్ళ కుటుంబాలు భయభ్రాంతులకు గురవుతున్నాయని అనడంలో ఏమైనా ఆశ్చర్యం ఉన్నదా. పుండు మీద కారం చల్లినట్లు 'వాళ్లు రోడ్డెక్కింది న్యాయం కోసం కాదు. రాజకీయాల కోసం' అన్న దుష్ప్రచారాలను సోషల్ మీడియా వేదికగా చూసిన వాళ్లకి బుర్ర వేడెక్కిపోవాల్సిందే.

ప్రస్తుతం కుస్తీ క్రీడాకారిణులు పోరాడుతున్నది ఒక అధికార మదగజంతో అన్నది దేశ ప్రజలందరికీ అర్థం కావాలి. దేశానికి పతకాలు సాధించి పెట్టి, దేశం పరువు నిలబెట్టిన ఆడపిల్లల్ని రక్షించుకోవడానికి ఈ దేశ ప్రజ ఏం చేస్తున్నది? ఇది మనందరి ముందు ఉన్న ప్రశ్న!

(వ్యాసకర్త ఐద్వా జాతీయ కోశాధికారి)

ప్రజల కోసమే పంచాయతీలు

టిఎంసి, బిజెపిలను ఓడించండి

కోల్‌కతా : ప్రజల కోసం పనిచేసే పంచాయతీలను సాధించుకునేందుకు లెఫ్ట్ ఫ్రంట్ అభ్యర్థులనే గెలిపించాలని సిపిఎం పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కార్యదర్శి ఎమ్‌డి సలీమ్ పిలుపునిచ్చారు. దక్షిణ 24 పరగణాల్లో సోమవారం రెండు భారీ బహిరంగ సభలు జరిగాయి. ఈ సందర్భంగా సలీమ్ మాట్లాడుతూ టిఎంసి, బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఆ రెండు పార్టీలు పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు శామిక్ లహరి, కాంతి గంగూలి, బికాష్ రంజన్ భట్టాచార్య, ప్రతికూర్ రహమాన్ తదితరులు ప్రసంగించారు. పశ్చిమ బెంగాల్‌లో త్వరలో జరిగే పంచాయితీ ఎన్నికల కోసం సిపిఎం జోరుగా ప్రచారం నిర్వహిస్తోంది. రాష్ట్రం నలుమూలలా నిర్వహిస్తున్న భారీ సభలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.

సిఎం పర్యటనా ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్ (తూర్పుగోదావరి): తూర్పుగోదావరి కొవ్వూరులో 24న సిఎం జగన్ పర్యటన నేపథ్యంలో ముందస్తు భద్రతా ఏర్పాట్లను పరిశీలించామని కలెక్టర్ మాధవీలత, ఎస్‌పి సుధీర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ముఖ్యమంత్రి పర్య టన ఏర్పాట్ల రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. హెలీప్యాడ్, రోడ్ షో మార్గం, సభాస్థలి వరకు మొత్తం రూట్‌ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం సభా ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న గ్యాలరీలను పరిశీలించారు. రోడ్ షో దృష్ట్యా అత్యంత భద్రతా ఏర్పాట్లతో పాటు తగిన జాగ్రతలు తీసుకోవాలని మాధవీలత సూచించారు. ఎండల తీవ్రత దృష్ట్యా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బారికేడ్ల ఏర్పాటు, వాహనాల పార్కింగ్‌లపై ఆరా తీశారు. రహదారి పొడవునా ఎక్కడా బ్లాక్ హోల్స్ లేకుండా చూడాలని, రోడ్డుకిరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. అంబులెన్స్ సేవలు కూడా అందుబాటులో ఉంచాలన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఎస్‌పి తెలిపారు. ఈ సందర్భంగా ట్రైల్‌రన్ నిర్వహించారు. వారి వెంట జెసి ఎన్.తేజ్‌భరత్, ఆర్ఎంసి కమిషనర్ కె.దినేష్‌కుమార్, మున్సిపల్ చైర్మన భావన రత్నకుమారి, అడిషనల్ ఎస్‌పి పంకజ్‌కుమార్ మీనా, ఆర్‌డిఒలు, వివిధ శాఖల తదితరులున్నారు.

Chola
Enter a better life

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: 1వ అంతస్తు, 'దేర్ హౌజ్', నెం.2, ఎన్.ఎస్.సి బోస్ రోడ్, చెన్నై -600 001

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్స్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 ("చట్టం") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (రూల్స్) యొక్క నిబంధనల క్రింద

కింద సంతకం చేసిన చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి (సెక్యూర్డ్ క్రెడిటార్) చట్టంలోని సెక్షన్ 13(12) కింద అందించబడిన అధికారాలను అమలు చేస్తూ, నిబంధన 3తో చదివిన సెక్షన్ కింద డిమాండ్ నోటీసు(లు) జారీ చేయబడింది. చట్టంలోని 13 (2) పేర్కొన్న నోటీసు అందిన తేదీ [illegible]

[illegible]

అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) కి, సురక్షిత ఆస్తులను మరియు చట్టంలోని సెక్షన్ 13(13)కి రుణగ్రహీతల దృష్టిని ఆహ్వానిస్తున్నారు. దీని ద్వారా రుణగ్రహీత (లు) సురక్షిత ఆస్తి (ల)ను పాడు చేయడం లేదా వాటితో వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపారంలో కాకుండా) ఏదైనా సురక్షి ఆస్తి(ల) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా బదిలీ చేయడం నుండి నిరోధించబడింది/నిషేధించబడింది సెక్యూర్డ్ క్రెడిటార్ మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ కింద సంతకం చేసిన వారి వద్ద అందుబాటులో ఉంటుంది మరియు రుణగ్రహీత (లు) వారు కోరుకున్నట్లయితే, సాధారణ కార్యాలయ వేళల్లో ఏదైనా పని దినాన దిగువ సంతకం చేసిన వారి నుండి సేకరించుకోవచ్చును.

ప్రదేశం: విజయవాడ (ఎన్.టి.ఆర్.కృష్ణాజిల్లా), ఆంధ్రప్రదేశ్
తేది: 17.05.2023
మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. తరఫున
అధీకృత అధికారి

ఏనుగుల సమస్య పరిష్కరించాలి

కలెక్టరేట్ (పార్వపురం)

ఏనుగుల సమస్య వెంటనే పరిష్కరణ చేయాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం వద్ద అఖిల పక్ష, ప్రజాసంఘాల నాయకులు నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ నిశాంత్ కుమార్‌కు అఖిలపక్ష పార్టీ ఆధ్వర్యంలో వినతిని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, నాయకులు కొల్లి సాంబమూర్తి, వి.ఇందిర, టిడిపి కొమరాడ ఉపాధ్యక్షులు పడాల హరిబాబు, ఎపి రైతు కూలీ సంఘం సహాయ కార్యదర్శి కె.భాస్కరరావు, జనసేన కొమరాడ మండల కన్వీనర్ టి.జైకర్, సిపిఐ లేబరేషన్ జిల్లా నాయకులు పి సంఘం మాట్లాడుతూ ఒడిశా నుండి వచ్చిన ఏనుగులు వల్ల నేటికీ కురుపాం, కొమరాడ, గరుగుబిల్లి, జియ్యమ్మవలస, పాలకొండ, సీతంపేట, బలిజిపేట మండలాల్లో 11 మంది చనిపోగా, 7 ఏనుగులు కూడా మృతి చెందాయన్నారు. అలాగే పంట, ఆస్తి నష్టం సుమారు రూ.4కోట్లు వరకు నష్టం జరిగిందని, కావున ఇలాంటి సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని ఏనుగులు అడవికి లేదా జూకు తరలించాలని కోరారు. ఏనుగుల దాడిలో మృతి చెందిన 11 కుటుంబాలను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కె.నూకరాజు, బత్తిలి శ్రీనివాసరావు, గిరిజన సంఘం నాయకులు రాము, సిపిఐ లిబరేషన్ పాలకొండ మండల కార్యదర్శి బి వెంకటరమణ పాల్గొన్నారు.

ఎలిఫెంట్ మానిటరింగ్ అధికారిగా మణికంఠేష్

ప్రజాశక్తి -పార్వతీపురం రూరల్

ఎలిఫెంట్ మానిటరింగ్ జిల్లా అధికారిగా కె.మణికంఠేష్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలలో ఉత్తీర్ణులైన ఈయన రేంజర్ స్థాయి ర్యాంకుతో బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఏనుగుల సంచరిస్తున్న ప్రదేశాలను పరిశీలించి అధికారులతో సమన్వయం చేసుకుంటూ వాటి నియంత్రణకు కృషి చేస్తానని తెలిపారు.

కోట్ల విలువైన స్థలం కబ్జా

ప్రజాశక్తి- పాలకొండ (పార్వపురం మన్యం జిల్లా)

డివిజన్ కేంద్రమైన పాలకొండ పట్టణంలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. సెంటు స్థలం లక్షల్లో విలువ పలుకుతుంది. ప్రధాన రహదారిలో జానెడు స్థలం ఉన్నా కూడా ఆ రేటు ఆకాశాన్ని తాకుతుంది. అలాంటి పట్టణ కేంద్రంలో కోట్లు విలువచేసే స్థలం నామ మాత్రపు విలువతో కొంతమంది కాజేసినట్లు తెలుస్తుంది. ఇది మరి ఎక్కడో కాదు. పట్టణ నడిబొడ్డున ఆర్టీసీ కాంప్లెక్స్‌కు ఆనుకుని ఉన్న ఆ సంస్థకు చెందిన సుమారు ఎకరా స్థలాన్ని కొంతమంది వ్యక్తులు అతి తక్కువ రేటుకు లీజుకు దక్కించుకోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆర్టీసీ అధికారుల హస్తం ఈ లీజు వ్యవహారంలో ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గుట్టుచప్పుడు కాకుండా తూతూ మంత్రంగా ప్రకటన వేసి వేలం పాట మమ అనిపించారని ప్రధాన ఆరోపణ. అసలు వేలం ప్రకటనకు సంబంధించిన ప్రకటనలు ఏ పత్రికలో ప్రచురితమైందో కూడా ఎవరికీ తెలియని పరిస్థితి. మూడు అప్లికేషన్లు స్వీకరించినట్లు అందులో పార్వతీపురానికి చెందిన ఒక వ్యక్తికి నెలకు రూ.లక్షా65వేలకు లీజు ఖరారు చేసినట్లు ప్రకటించారు. అయితే మరో ఇద్దరు దరఖాస్తుదారులను బుజ్జగించి వెనక్కు తగ్గించినట్లుగా సమాచారం. మరికొంతమంది దరఖాస్తు వేయడానికి ఆర్టీసీ అధికారులను సంప్రదించిన్నప్పటికీ మసిపూసి మారేడుకాయ చేసినట్లుగా తెలుస్తుంది.

రూ.10కోట్లు ష్యూర్టీ చూపించాలని, ఆ స్థలంలో ఏం చేస్తారు అనేది ముందుగా చెప్పాలని, దరఖాస్తు చేసుకోవడానికి వచ్చినవారిని వెనక్కి పంపించినట్లు తెలుస్తుంది.

నాకేమి తెలియదు

ఈ లీజు వ్యవహారంలో తనకు ఏం తెలియదు. జిల్లా కేంద్రమైన పార్వతీపురంలో ఈ వేలం పాట జరిగింది. డిప్యూటీ సిటిఎం ఆధ్వర్యంలో ఈ వేలం పాట జరిగింది. అయితే వస్తున్న ఆరోపణలు అవాస్తవం.

వెంకటేశ్వర్లు,
ఎపిఎస్ ఆర్‌టిసి డిపో మేనేజర్.

ORIX

ORIX లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్
(గతంలో OAIS ఆటో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌గా పిలువబడింది) (ఒరిక్స్ ఆటో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క ప్రత్యామ్నాయం)
నమోదిత కార్యాలయం: ప్లాట్ నం.94, మరోల్ కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, అందేరి కుర్ల రోడ్, అందేరి (ఈ), ముంబాయి-400 059,
Tel.: + 91 22 2859 5093 / 6707 0100 | Fax: +91 22 2852 8549
Email: info@orixindia.com | www.orixindia.com | CIN: U74900MH2006PLC163937

(ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు)

దిగువ రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు **ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్** నుండి దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ లోన్స్ పొందియున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతల రుణాలుకు వారి సదరు ఆస్తులను తాకట్టుపెట్టుట ద్వారా హామీచూపారు. ఆ విధంగా వారు సదరు రుణ ఒప్పందాల నియమాలను పాటించుటలో విఫలం చెందారు మరియు అవి ఇరెగులర్‌గా అయినందున, వారి రుణాలు ఆర్‌బిఐ మార్గ దర్శకాల ప్రకారం ఎన్‌పిఏగా వర్గీకరించబడినవి. ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్‌కు వారిచే బకాయి మొత్తాలు దిగువ పట్టికలో మరింత విపులంగా వివరించి జారీచేయబడిన సదరు నోటీసులు ప్రకారం మరియు వారి సదరు తేదీల నుండి వర్తించుటతో వర్తించబడునట్లుగా సదరు మొత్తాలపై తదుపరి వడ్డీని కాంట్రాక్చువల్ రేట్ ప్రకారం అవి చార్జ్‌చేయబడుతాయి.

క్ర. సం	రుణ ఖాతా నం.	రుణం విధానం	రుణగ్రహీతల పేరు	13(2) నోటీసు ప్రకారం బకాయి మొత్తాలు	నోటీసు తేది	సెక్యూర్డ్ అసెట్ వివరాలు
1	LN0000000017971	SME సెక్యూర్డ్ లోను	1. వీరిశెట్టి సతీష్ బాబు, 2. వీరిశెట్టి అంజనా దేవి, 3. మెసర్స్ అంజనా దేవి అక్వా కల్చర్	INR 77,83,085.64/-	17.05.2023	ఆర్.ఎస్.నం. 143/3, టి.ఎస్.నం.37, కైకలవారి స్ట్రీట్, రెవెన్యూ వార్డు నం.12, పోస్టు ఆఫీసు రోడ్, గుడివాడ మున్సిపాలిటీ& మండలం, కృష్ణా, ఆం.ప్ర.-521301 వద్ద గల డోర్ నం.12/185-1, అసెస్మెంట్ నం.1068013429, పాత డోర్ నం.12/185, ల్యాండ్ విస్తీర్ణం 216చ.గ.లుతో మొత్తం భాగం మరియు సరిహద్దులు: **తూర్పు: మున్సిపల్ బజార్, పడమర: మునిసిపల్ బజార్, ఉత్తరం: యందూరి ప్రభాకర్ రావు ఆస్తి, దక్షిణం: చేవూరి చిరంజీవి & ఇతరుల ఆస్తి.**
2	LN0000000016397	SME సెక్యూర్డ్ లోను	1. డి. శేష గిరి, 2. బాలే వెంకట అరుణ దేవి, 3. శ్రీ గురు రాఘవేంద్ర మైనింగ్	INR 71,65,427.82/-	17.05.2023	ల్యాండ్ విస్తీర్ణం 80చ.గ.లు ((గ్రౌండ్ ఫ్లోర్ భవన విస్తీర్ణం 640చ.అ.లు మరియు మొదటి అంతస్తు నిర్మాణ విస్తీర్ణం 640చ.అ.లు)తో మహాత్మా గాంధీ రోడ్, తడిగపాడు డొంక రోడ్, యనమల కూడూరు గ్రామ పంచాయతి, పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-520007 వద్దగల డోర్ నం.12-35(పాత), 12-120(కొత్త), 10-47(ప్రస్తుత), ఆర్.ఎస్.నం.75, పాత అసెస్మెంట్ నం.5138, కొత్త అసెస్మెంట్ నం.4498 యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: **తూర్పు: గోపవరపు పద్మావతి 24'0"ల ఆస్తి, పడమర: పంచాయతి రోడ్డు 24'0", ఉత్తరం: ఓబిలి సావిత్రి 30'0" ఆస్తి, దక్షిణం: సిద్ధినేని ధనలక్ష్మి 30'0" ఆస్తి.**

ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా వారి సదరు తేదీల నుండి కాంట్రాక్చువల్ రేటుతో దానిపై వడ్డీ మరియు ఇతర ఖర్చులు, చార్జీలు మొ॥వాటితో పై పట్టికలో చూపినట్లుగా వివరాల ప్రకారం ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్‌కు బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా ఇందుమూలంగా మిమ్ములను కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, క్రింది సంతకందారు ఓరిక్స్ లీజింగ్& ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్‌కు బకాయి మొత్తాల రియలైజేషన్‌కు ఇందు పై పేర్కొన్న తాకట్టుపెట్టిన ఆస్తుల పై షార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 క్రింద ప్రొసీడింగ్స్ ప్రారంభించుటకు ముందుకు సాగుతారు. తదుపరి మీరు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద సదరు సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం/లీజు లేదా ఇతర విధానాల రూపేనా మీరు బదిలీచేయుట నుండి నిషేధింపబడినారు.

తేది: 17.05.2023
ప్రదేశం: ఆం.ప్ర.
సం/-
అధీకృత అధికారి,
ఓరిక్స్ లీజింగ్& ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్.

గ్రామాల్లో వైసిపి నాయకుల భూ దందా

- **కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టిన బాధిత రైతులు**

ప్రజాశక్తి - కలెక్టరేట్ : భీమిలి మండలంలోని ఆరు గ్రామాలలో ఏళ్ల తరబడి భూములను సాగు చేసుకుంటున్న రైతులను మోసగించి వారి భూములను స్వాహా చేయడానికి అధికార వైసిపి నాయకులు కుట్రలు చేస్తున్నారని సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట బాధిత రైతులతో కలిసి ఆయన ధర్నా నిర్వహించారు. స్పందనలో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భీమిలి మండలంలోని నారాయణరాజు పేట, అల్లు పేట, మజ్జి పేట, సింగనబంద, లక్ష్మీపురం గ్రామాల్లో రైతులకు చెందిన రికార్డులను వైసిపి నాయకులు మార్పు చేసి భూకబ్జాలకు పాల్పడుతున్నారని అన్నారు. తాత, ముత్తాతలు దగ్గర నుంచి అనేక సంవత్సరాలుగా రైతులు వారి పేరున రికార్డులు కలిగి ఉన్నారని తెలిపారు. ఈ గ్రామాలకు చెందిన 250 మంది రైతులు సర్వే నెంబర్ 1 నుంచి 85 సబ్ డివిజన్లలో450 ఎకరాల భూమిని సాగు చేస్తున్నారన్నారు. అన్ని రికార్డుల్లో వీరి పేర్లే ఉన్నాయన్నారు. ఇప్పుడు స్థానిక ఎమ్మెల్యే ప్రొద్భలంతో రెవెన్యూ వారు దొంగ సర్వే చేశారని, ఆ సర్వేలో వీరి పేర్లు తొలగించి వైసిపి నాయకులు దాట్ల పెదబాబు, స్థానిక సర్పంచ్ సూర్యనారాయణ పేర్లు నమోదు చేశారని తెలిపారు. ఈ భూముల విలువ సుమారు రూ.4 వేల కోట్లు ఉంటుందని, భూములు హైవేకు దగ్గరగా ఉన్నాయని తెలిపారు. ఆ భూముల్లో అమాయక రైతుల పేర్లను తారుమారు చేసి వైసిపి నాయకులు దుర్మార్గ చర్యలకు పాల్పడ్డారని మండిపడ్డారు. వారికి సహకరించిన అధికారులను కఠినంగా శిక్షించాలని, నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే రైతుల పక్షాన ఉండకుండా దాట్ల పెదబాబు మీద కనికరం చూపిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఆయన తీరు మార్చుకోవాలన్నారు. ఈ వ్యవహారంపై కలెక్టర్ దర్యాప్తు జరిపి బాధిత రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఉధృతమౌతున్న నారాయణరాజు పేట రైతుల భూ పోరాటం

భీమునిపట్నం : 'ఇంతింతై వటుడింతై' అన్నట్టుగా తొలుత వినతి పత్రాలు, విజ్ఞప్తులతో ఆరంభమైన మండలంలోని నారాయణరాజు పేట రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్న రైతుల భూపోరాటం నేడు ఉధృతమవుతోంది. అందులో భాగంగా సోమవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున రైతులు ధర్నా నిర్వహించారు. తహశీల్దార్ కోరాడ వేణుగోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయానికి వెళ్లి ఎఒ పోలరాజు కు సమస్య తీవ్రతను వివరించారు. రైతులుకు న్యాయం చేయాలని సిపిఎం నాయకులు రవ్వ నరసింగరావు, ఎస్.అప్పలనాయుడు రెవెన్యూ అధికారులను డిమాండ్ చేశారు. రైతుల భూపోరాటానికి తొలి నుంచీ మద్దతుగా నిలిచిన వారు తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలోనూ పాల్గొన్నారు. కార్యక్రమంలో రైతులు కనకల వెంకటరమణ, కాళ్ల ఆదినారాయణ, అల్లు చిన్నయ్య, గాడు అంజిబాబు, కరుభుక్త లక్ష్మి, కరుభుక్త నారాయణప్పడు, సత్యం, లొడగల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. ధర్నా సందర్భంగా తహశీల్దార్ స్పందిస్తూ డ్రాఫ్ట్ ఎస్ఎఫ్ఎపై ఇప్పటికే రైతుల నుంచి అభ్యంతరాలు స్వీకరించామని, ఈ నెల 24, 25 తేదీల్లో నారాయణరాజుపేట గ్రామ సచివాలయం వద్ద అభ్యంతరాలు స్వీకరిస్తామని స్పష్టం చేశారు.

ప్రాణంతీసిన ఈత సరదా

- **అనంత జిల్లాలో ఇద్దరు, సత్యసాయి జిల్లాలో ఒకరు మృతి**

ప్రజాశక్తి-శింగనమల, ధర్మవరం టౌన్ (శ్రీ సత్యసాయి జిల్లా)

ఈత సరదా ముగ్గురి ప్రాణాలను బలిగొంది. అనంతపురం జిల్లా శింగనమల మండలం పెద్దజలాలపురంలో ఇద్దరు చిన్నారులు, శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో ఒక సిఎ విద్యార్థి నీటిలో మునిగి శనివారం నాడు మృతి చెందారు. దీంతో ఆ కుటుంబాల్లో తీవ్ర విషాదం మిగిలింది.

శ్రీ సత్యసాయి జిల్లా శింనగమల మండలం పెద్దజలాలపురం గ్రామంలో సోమవారం సాయంత్రం చోటు చేసుకున్న ఈ ఘటన రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... కడప జిల్లా కొండాపురం మండలం ధర్మాల గ్రామానికి చెందిన సరస్వతి కుమారుడు బాలు(16), అదే గ్రామానికి చెందిన ఆమె అన్న కుమారుడు హేమాద్రి(10) పెద్దజలాలపురం గ్రామంలోని సరస్వతి బంధువు గొల్ల రామచంద్రారెడ్డి ఇంటికి వేసవి సెలవుల నిమిత్తం వచ్చారు. సోమవారం సాయంత్రం 4 గంటల సమయంలో గ్రామ సమీపంలోని కూతలేరు వంకలోకి సరస్వతి మరో మహిళతో కలిసి బట్టలు ఉతికేందుకు వెళ్లారు. వీరితో పాటు బాలు, హేమాద్రి కూడా వెళ్లారు. మహిళలు బట్టలు ఉతుకుతుండగా ఈ పిల్లలు ఇద్దరు ఈతకోసం వంకలోకి దిగారు. వంకలో నీటి లోతు ఎక్కువగా ఉండడంతో హేమాద్రి అందులో మునిగిపోయాడు. ఈ బాలున్ని రక్షించేందుకు బాలు వెళ్లాడు. నీటిలోతు ఎక్కువగా ఉండడంతో ఇద్దరు చిన్నారులు అందులో మునిగిపోయారు. గట్టున ఉన్న మహిళలు చూస్తుండగానే ఇద్దరూ మునిగిపోయారు.

ధర్మవరంలో సిఎ విద్యార్థి...

ధర్మవరం మండల పరిధిలోని పోతుకుంట గ్రామం వద్ద వున్న వ్యవసాయ తోటలో సోమవారం సరదాగా ఈతకు వెళ్లిన వెంకటేష్ (23) అనే విద్యార్థి నీటి మునిగి మృతి చెందాడు. పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన వెంకటేష్ గుంటూరులోని ఓ ప్రవేటు కళాశాలలో సిఎ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం స్నేహితులతో కలిసి సరదాగా ఈతకు వెళ్లాడు. పమాదపు శాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు.

ప్రధానిగా మోడీ అనర్హుడు

- **బిజెపితో టిడిపి, జనసేన కలిస్తే వైసిపికే లాభం : నారాయణ**

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కర్ణాటక ఎన్నికల్లో మతతత్వాన్ని రెచ్చగొట్టిన నరేంద్ర మోడీకి నైతికంగా ప్రధాని పదవిలో కొనసాగే అర్హత లేదని సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ పేర్కొన్నారు. విజయవాడ దాసరి భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కర్ణాటక ఎన్నికల తర్వాత దేశంలో రాజకీయంగా గుణాత్మకమైన మార్పు కనిపిస్తోందన్నారు. ముందుగా తెలంగాణ, తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో మార్పు ఉంటుందన్నారు. బిజెపికి వ్యతిరేకంగా రాజకీయ విభజన (పొలిటికల్ పోలరైజేషన్) పెరుగుతోందన్నారు. కర్ణాటకలో కులాలు, మతాలను రెచ్చగొట్టారని విమర్శించారు. బిజెపితో టిడిపి,జనసేన కలిస్తే వైసిపి లాభపడుతుందన్నారు. రూ.2 వేల నోట్ల ఉపసంహారణ నల్లకుబేరులను కాపాడేందుకేనన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మచిలీపట్నం పోర్టుకు మూడోసారి శంకుస్థాపన చేశారన్నారు. ఎన్నికలు దగ్గర పడేసరికి భోగాపురం ఎయిర్‌పోర్టు, రామాయపట్నం పోర్టుకు శంకుస్థాపనలు చేయటం పరిపాటిగా మారిందన్నారు. మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అక్కినేని వనజ పాల్గొన్నారు.

ముంపు బాధితులకు నేటికీ అందని పరిహారం

- **ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు**

ప్రజాశక్తి: విఆర్ పురం (అల్లూరి సీతారామరాజు జిల్లా)

గతేడాది జూన్, జూలై, ఆగస్టు నెలల్లో గోదావరి వరద ముంపు బారిన పడిన బాధిత కుటుంబాలకు సిఎం జగన్మోహనరెడ్డి ప్రకటించిన రూ.పది వేలు పరిహారం ఎపుడిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వరదల సమయంలో ఊరూవాడా వదిలి, కొండలు, గుట్టల్లో తలదాచుకున్న బాధితులకు అప్పట్లో రెండు టమోటాలు, రెండు ఉల్లిపాయలు, ఒక నూనె ప్యాకెట్ ఇచ్చి చేతులు దులుపుకున్నారని, వరదలొచ్చి దాదాపు ఏడాది గడుస్తున్నా ఇప్పటివరకు బాధితుల వైపు కన్నెత్తిచూసే దిక్కు లేకుండా పోయిందని వాపోతున్నారు. మళ్లీ జూన్ నెల వచ్చేస్తుండడంతో ముంపుబాధితులు, పోలవరం నిర్వాసితులు మళ్లీ బిక్కుబిక్కుమంటున్నారు. మునుపెన్నడూ లేని విధంగా గతేడాది జూన్‌లోనే గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో కూనవరం, వర రామచంద్రాపురం మండలాల ప్రజలు ముంపుబారిన పడి, సర్వం కోల్పోయి కట్టుబట్టలతో చెట్టుకొకరు, పుట్టకొకరు తిండీతిప్పలు, తాగునీరు లేకుండా అడవుల్లో తలదాచుకున్న సందర్భాన్ని గుర్తు తెచ్చుకుని వణికిపోతున్నారు. వరదలు వెలిసి, ఏడాదౌతున్నా ఇప్పటికీ గతేడాది సిఎం జగన్ ప్రకటించిన రూ.10వేలు పరిహారం ప్రకటన ఇవ్వకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బాలికపై లైంగిక దాడి కేసులో నిందితునికి 20 ఏళ్ల జైలుశిక్ష

- **రూ. ఐదు వేల జరిమానా**

ప్రజాశక్తి -అనకాపల్లి : గత ఏడాది ఏడు సంవత్సరాల బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో ముద్దాయికి 20 ఏళ్ల జైలు శిక్ష, ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించిందని ఎస్‌పి మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. కేసుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. గత ఏడాది మే 8వ తేదీన చోడవరం మండలం బెన్నవరం గ్రామానికి చెందిన ఏడేళ్ల బాలికపై అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి లైంగిక దాడికి పాల్పడ్డాడు. దీనిపై చోడవరం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయగా దిశ డిఎస్‌పి ఎం మహేశ్వరరావు దర్యాప్తు ప్రారంభించారు. విశాఖపట్నం ఫోక్సో కేసులను విచారించు ప్రత్యేక న్యాయస్థానంలో కేసు విచారణ పూర్తయిన తర్వాత ఈనెల 22న తీర్పు వెలువరించింది. కేసు నేరం నిర్ధారణ కావడంతో ముద్దాయికి 20 ఏళ్లు జైలు శిక్ష, ఐదువేల రూపాయల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించకుంటే రెండు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొనానరు. . తదుపరి ఆర్డర్ అందిన 30 రోజుల్లోగా బాధితురాలికి లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. ఈ కేసును ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.కృష్ణ వాదించారు. విచారణ ప్రక్రియను ఎస్‌పి మురళీకష్ణ పర్యవేక్షించారు. దర్యాప్తుకు సహకరించిన అందరిని ఎస్‌పి అభినందించారు.

POONAWALLA HOUSING FINANCE
Apna Ghar, Apni Pehchan

పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)
రిజిస్టర్డ్ ఆఫీస్: 602, 6వ అంతస్తు, జీరో వన్ ఐటి పార్క్, సర్వే నెం.79/1, ఘోర్పడి, ముంధ్వా రోడ్, పూణే -411036

SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

[illegible] (గతంలో మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) [illegible] బకాయిలను తిరిగి రాబట్టుకునేందుకు [illegible] తెలిసిన చిరునామాకు డిమాండ్ నోటీసు [illegible] సెక్షన్ 13(2) ప్రకారం ప్రచురించవలసి [illegible] వివరించబడ్డాయి.

క్ర. సం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారు పేర్లు మరియు రుణ మొత్తం	సెక్యూర్డ్ అసెట్ యొక్క వివరాలు	డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తాలు రూ.లలో
3.	సయ్యద్ జానీ, సయ్యద్ బేబి Loan Amount: Rs.841769/- Loan No:HM/0219/H/16/100254	[illegible]	09/05/2023	రూ. 10,24,554.39/- (రూపాయలు పదిలక్షల ఇరవైనాలుగువేల ఐదువందల యాభైనాలుగు & ముప్పైతొమ్మిది పై.మాత్రమే) తిరిగి చెల్లించే వరకు తదుపరి వడ్డీ @17.31% వార్షికంగా

[illegible] కు సమాచారం ఇవ్వడమైనది. విఫలమైన [illegible] చబడినారని దయచేసి గమనించగలరు.

ప్రదేశం: గుంటూరు
తేది: 23.05.2023
పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున
(గతంలో మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)
అధీకృత అధికారి

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, భవానీపురం బ్రాంచి
76-14-54, క్రాంబె రోడ్డు, భవానీపురం, విజయవాడ, ఎ.పి.,
పిన్-520012, ఫోన్: 0866-2414788, E-mail: iob3184@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు **తేది: 17-05-2023** నాటికి **చెల్లించవలసిన బకాయిమొత్తము రూ.9,41,104/- (అక్షరాల తొమ్మిది లక్షల నలభై ఒక్క వేల నూట నాలుగు రూపాయలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, భవానీపురం** బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే **లాంఛనముగా స్వాధీనత** పరచుకోబడిన బ్యాంక్ తనఖా/ఆధీనంలో నున్న దిగువ వివరించిన చరాస్తి / స్థిరాస్తి **''ఎక్కడ ఎలా వున్నది అలానే'' ''ఏది ఎలా వుంటే అలానే''** మరియు **''అక్కడ ఏది ఉన్నదో అది''** పద్ధతి పై **తేది.23.06.2023** విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం. 54) క్రింద బ్యాంకుకు తనఖాపెట్టిన స్థిరాస్తుల అమ్మకము. ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను ''**ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే**'' & ''**ఏది ఉంటే అది**'' అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందాఆరు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయిసొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https://www.mstcecommerce.com/auctionhome.ibapi. నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీతల పేర్లు & చిరునామా: మెస్సర్స్ వెంకటేశ్వర స్టీల్స్, యజమాని: శ్రీ తల్లం వెంకటేష్, తండ్రి: శ్రీ తల్లం రామ్‌దాసు, **నివాస చిరునామా:** ఫ్లాట్ నెం.26, బ్లాక్ నెం.1, LIG 300 Sq.St., 3వ అంతస్తు, పాత హెచ్‌బి కాలనీ, భవానీపురం, విజయవాడ, ఎపి-520012. **వ్యాపారం (ఆఫీస్):** 76-18/322ఎ, 2వ అంతస్తు, ఐరన్ యార్డ్ కాంప్లెక్స్, భవానీపురం, విజయవాడ-520012. **గోడౌన్:** 76-18-112/52, ప్లాట్ నెం.112/2, ఐరన్ యార్డ్ కాంప్లెక్స్, భవానీపురం, విజయవాడ-520012. **తనఖాదారు పేరు & చిరునామా: శ్రీ తల్లం వెంకటేష్, తండ్రి: శ్రీ తల్లం రామ్‌దాసు,** ఫ్లాట్ నెం.26, బ్లాక్ నెం.1, LIG 300 Sq.St., 3వ అంతస్తు, పాత హెచ్‌బి కాలనీ, భవానీపురం, విజయవాడ, ఎపి-520012. **హామీదారు: నిల్**

NPA తేది: 02-05-2022 | **డిమాండ్ నోటీసు తేది: 30-06-2022**

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి: తేది.31-05-2022 నాటికి రూ.8,10,586/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్వాధీనత నోటీసు తేది: 04-11-2022

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: తేది.15-10-2022 నాటికి రూ.8,56,085/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

*ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజీ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

స్థిరాస్తి యొక్క వివరములు

21-04-2015 తేదీగల సెటిల్‌మెంట్ దస్తావేజు నెం.4206/2015 ద్వారా శ్రీ తల్లం వెంకటేష్, తండ్రి: శ్రీ తల్లం రామ్‌దాసు పేరునగల ఆస్తి. కృష్ణా జిల్లా, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్, భవానీపురం పోలీస్ స్టేషన్ దగ్గర, పాత హెచ్‌బి కాలనీ, డోర్ నెం.76-1-1/25, అసెస్‌మెంట్ నెం. 345831, మునిసిపల్ వార్డు నెం.4, ఫేజ్-II, LIG బ్లాక్ నెం.1, ఆర్.యస్.నెం.57, L.P.నెం.25/2006 నందు ఫ్లాట్ నెం. 26 (SFS)లో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 22.25 చ॥గ॥ లేదా 18.628 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలము మరియు ఆర్‌సిసి భవనములో 300 చ॥అ॥ ప్లింత్ ఏరియాగల మూడవ అంతస్తు సంబంధించిన యావదాస్తి. **ఆస్తికి హద్దులు: తూర్పు:** 450 చ॥అ॥ బ్లాక్ నెం.6; **ఉత్తరం:** టాట్-లాట్ ఏరియా; **దక్షిణం:** బ్లాక్ నెం.1, ఫ్లాట్ నెం.27; **పడమర:** బ్లాక్ నెం.1, ఫ్లాట్ నెం.25.

రిజర్వుధర: రూ.11,40,000/- ధరావత్తు ధర: రూ.1,14,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: తేది.23-06-2023, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ల వరకు మరియు https://www.mstcecommerce.com/auctionhome/ibapi ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 10 ని॥లకు ఒకసారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం: ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https://www.mstcecommerce.com/auctionhome/ibapi పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తిగల బిడ్డర్లు / కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని **22.06.2023, సాయంత్రం 4.00 గంటలలోపు బదిలీ చేయవలెను.** ఆసక్తిగల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామా కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి జంఝాటములు (ఎన్‌కంబరెన్స్) : అన్ని ఆస్తులకు నిల్

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం: ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది. 27.05.2023 నుండి

ఆన్‌లైన్ అప్లికేషన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు తేది: 27.05.2023 నుండి

ఆన్‌లైన్ అప్లికేషన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది: 22.06.2023, సా॥ 4.00 గం॥ల వరకు

*చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్: (1) https://www.ibapi.in (2) https://www.mstcecommerce.com/auctionhome/ibapi లేదా (3) బ్యాంక్ వెబ్‌సైట్ www.iob.in మరిన్ని వివరముల కొరకు ఆఫీస్ పనివేళల్లో: **బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, భవానీపురం బ్రాంచి, డి.నెం.76-14-54, క్రాంబె రోడ్డు, భవానీపురం, విజయవాడ, ఎపి, పిన్-520012, ఫోన్: 0866-2414788, మొబైల్ నెం: 7989167924 / 9691655150,** సర్వీస్ ప్రొవైడర్: **M/s. MSTC లిమిటెడ్,** రిజిస్టర్డ్ ఆఫీస్: 225-సి, ఎ.జె.సి.బోస్ రోడ్డు, కోల్‌కత్త-700020, **(టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 033-22901004, హెల్ప్‌డెస్క్ పనిచేయు సమయం: ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు)** వారిని సంప్రదించగలరు.

తేది: 17.05.2023, ప్రదేశము : విజయవాడ
సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

దీక్షల్లో కూర్చున్న స్టీల్‌ప్లాంట్ బ్లాస్ట్ ఫర్నేస్ విభాగం కార్మికులు

ఉక్కు ఉద్యమానికి మద్దతివ్వండి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణ కోసం జరుగుతున్న పోరాటానికి ప్రతి ఒక్కరూ మద్దతునివ్వాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు కోరారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 830వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్‌ప్లాంట్ బ్లాస్ట్ ఫర్నేస్ విభాగం కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు పివిఎస్‌బి.శ్రీనివాసరాజు, బి.మహేష్ మాట్లాడుతూ పోరాటాన్ని మరింత ఉధృతం చేసేందుకు పలు నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. యువత, నిర్వాసితులు ఈ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రెండేళ్లకుపైగా ఉద్యమం కొనసాగుతున్నా మోడీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. మొండిగా ముందుకెళ్తే రానున్న ఎన్నికల్లో కార్మికులు, ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించడంతోపాటు పూర్తి స్థాయిలో నడిచేలా చర్యలు చేపట్టాలని కోరారు.

సద్విమర్శలు స్వీకరిస్తాం

రాష్ట్ర తెలుగు అధికార భాషా సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పాలనా భాషగా తెలుగును అమలు పరచడంలో సద్విమర్శలు చేస్తే కచ్చితంగా స్వీకరిస్తామని, రాజకీయం చేస్తూ రాళ్లు విసరడానికి ప్రయత్నిస్తే సముచిత స్థాయిలో సమాధానం చెబుదామని రాష్ట్ర తెలుగు అధికార భాషా సంఘం అధ్యక్షులు పి విజయబాబు పేర్కొన్నారు. సచివాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అధికార భాషా సంఘం మాజీ అధ్యక్షులు ఈ మధ్య కాలంలో చేసిన విమర్శలపై ఆయన స్పందించారు. పాలనా భాషగా తెలుగు భాషాభివృద్ధికి అవసరమైన సూచనలు, సలహాలు ఇస్తే వాటిని తప్పక పాటిస్తామని, అనుసరిస్తామని, భాషకు సంబంధించిన అంశాలను రాజకీయం చేయడం ఏమాత్రం తగదని ఆయన హితవు పలికారు. రచయితలు, సాహితీ వేత్తలను కూడా పెద్దఎత్తున సత్కరించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

Chola Enter a better life
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: 1వ అంతస్తు, 'డేర్ హౌస్', నెం.2, ఎన్.ఎస్.సి.బోస్ రోడ్, చెన్నై-600 001.
బ్రాంచ్ ఆఫీసు: డోర్ నెం.9/84& 9/86, సర్వేనెం.117-1-2, 2వ అంతస్తు, సన్‌ప్లాజా, విజయబ్యాంక్‌రోడ్, గౌరిశంకర్ పురం, గుడివాడ-521301. బ్రాంచ్ ఆఫీసు: 1వ & 4వ అంతస్తు, శాంతిప్లాజా, డోర్‌నెం.59-14-2ఏ, గాయత్రినగర్, బెంజ్ సర్కిల్, విజయవాడ-520008.

స్వాధీనతా ప్రకటన రూల్ 8(1) క్రింద

ఏదైతే, క్రింది సంతకందారులు **మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా కాలమ్ (డి)లో పేర్కొనబడిన మొత్తాలను దిగువ వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా కాలమ్ (సి)లో పేర్కొన్న తేదీలపై కాలమ్ (బి)లో పేర్కొన్న పేర్లుగల రుణగ్రహీలను కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.
రుణగ్రహీతలు మొత్తంను తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 9తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ కాలమ్ (ఎఫ్)లో పేర్కొన్న సంబంధిత దిగువ కాలవ్ (ఇ)లో వివరించిన కంపెనీతో తాకట్టుపెట్టిన ఆస్తులను **స్వాధీనంలోకి తీసుకున్నారు.**
ప్రధానంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, కాలమ్ (ఇ)లో పేర్కొన్న ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆసులతో ఎవరైనా ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు **మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** వారికి వడ్డీ & ఇతర చార్జీలతోసహా కాలమ్ (డి)లో పేర్కొన్న మొత్తాలను చెల్లించుటకు లోబడి వాంటుంది.
సెక్యూరిటైజేషన్ చట్టంలోని 13(8) క్రింద, అమ్మకపు నోటీసుకు ముందు అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతోసహా పూర్తి బాకీపడిన మొత్తాలను చెల్లించుటచే సెక్యూర్డు అసెట్‌ను రుణగ్రహీతలు విమోచనం చేసుకోవచ్చును.

క్ర. సం. [A]	రుణగ్రహీత పేరు & చిరునామా & రుణ ఖాతా నెంబరు [B]	[illegible] [C]	బాకీపడిన మొత్తం [D]	[illegible] [E]
1	రుణ ఖాతా నెం. : X0HEDIV00003498131, X0HEVIJ00004305488:- Nageswara Rao Balla, **నాగేశ్వరరావు బల్లా, తండ్రి బల్లా బీరయ్య (దరఖాస్తుదారు),** నివాసం: ఇ.నెం.4-135/4ఏ, కె.ఎస్.టాకీస్‌రోడ్, బాపులపాడు (గ్రా& మం), ఆంధ్రప్రదేశ్-521105. **నాగేశ్వరరావు బల్లా, తండ్రి బల్లా బీరయ్య (దరఖాస్తుదారు),** కెరాఫ్ మెసర్స్ సంతిపాడి బిజినెస్, ప్రతినిధియైన దీని ప్రొప్రైటర్ **నాగేశ్వరరావు బల్లా,** ఇ.నెం.4-135/4ఏ, కె.ఎస్.టాకీస్ రోడ్, బాపులపాడు (గ్రా& మం), ఆంధ్రప్రదేశ్- 521105. **నాగేశ్వరరావు బల్లా, తండ్రి బల్లా బీరయ్య (దరఖాస్తుదారు),** కెరాఫ్ మెసర్స్ శాంతిడైరీ ఫామ్, ప్రతినిధియైన దీని ప్రొప్రైటర్ **నాగేశ్వరరావు బల్లా,** ఇ.నెం.3-3/1, సెరినరసన్నపాలెం (గ్రా), బాపులపాడు (మం), క్రిష్ణ (జిల్లా), ఆం.ప్ర-521105. **శ్రీమతి రంగమ్మ బల్లా, భర్త బల్లా నాగేశ్వరరావు (సహ-దరఖాస్తుదారు),** నివాసం: ఇ.నెం.4-135/4ఏ, కె.ఎస్.టాకీస్‌రోడ్, బాపులపాడు (గ్రా& మం), ఆంధ్రప్రదేశ్-521105.	08-03-2023	04-03-2023 నాటికి రూ. **1,05,35,342/-** మరియు దానిపై వడ్డీ.	20-05-2023 [illegible]

స్థిరాస్తి యొక్క వివరణ: క్రిష్ణజిల్లా, కనుమోలు సబ్-రిజిస్ట్రేషన్, బాలపులపాడు గ్రామం& మండలం, డోర్ నెం.4-34, ఆర్.ఎస్.నెం.79/1 క్రిందగల ఆస్తి యొక్క మొత్తం భాగం, పూర్తి విస్తీర్ణం స్థలం మరియు దీని 233చ.గ.లతో జి+1 బిల్డింగ్ నిర్మాణం. **సరిహద్దులు:** తూర్పు: దయాల ఇస్రెయిల్ విక్రయించిన ఆస్తి, దక్షిణం: 2వ ఐటం & కత్తుల జాన్సన్ ఆస్తి, పడమర: అడప ఆదినారాయణ ఆస్తి, ఉత్తరం:చెగులూరి వీరయ్య ఆస్తి.
ఐటం నెం.2:- 33చ.గ.ల దారి. **సరిహద్దులు:** కమ్మ విఠల్‌రెడ్డి ఆస్తి, దక్షిణం: పంచాయతీ బజార్, పడమర: కత్తుల జాన్సన్ ఆస్తి, ఉత్తరం: ఐటంనెం.1,

తేది: 23-05-2023 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: క్రిష్ణ మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయము: మహీంద్రా టవర్స్, పి.కే.కుర్నే చౌక్, వర్లి, ముంబాయి-400 018
రీజనల్ మరియు బ్రాంచ్ కార్యాలయము: ఇంటి నెం.54-1/2డి, 4వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలనీ, గుణదల, ఎన్‌హెచ్-5 రోడ్డు, విజయవాడ-520008

స్వాధీనతా ప్రకటన
(స్థిర ఆస్తి కొరకు)
సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్సు - 2002 యొక్క రూలు 8(1) చూడండి

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్టు 2002 (54/2002) పరిధిలో మెసర్స్ మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇప్పటి నుండి "MRHFL"గా సూచితమైనది). సాధన హౌస్, 4వ అంతస్తు, మహీంద్రా టవర్స్, పి.కె. కర్నేచౌక్, వర్లీ, ముంబాయి-400018, మహారాష్ట్ర - ఇండియా వద్ద తమ రిజిష్టర్డు కార్యాలయం మరియు రీజనల్ కార్యాలయం : ఇంటి నెం.54-1/2డి, 4వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలనీ, గుణదల, ఎన్‌హెచ్-5 రోడ్డు, విజయవాడ-520008 వద్ద కలిగియున్న సంస్థ అధీకృత అధికారిగా క్రింది సంతకందారు, సెక్యూరిటి ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్సు-2002 రూలు 3తో కూడిన 13(12) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలు / సహ-రుణ గ్రహీతలు / హామీదారులు అయిన **అనిల్ చంద్ లింగతోటి** (రుణ గ్రహీత), **కమల కుమారి** (సహ-రుణ గ్రహీత) లను నోటీసులో తెలిపిన **రూ.6,73,245 (ఆరు లక్షల డెబ్బై మూడు వేల రెండు వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే)** సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగా డిమాండ్ నోటీసు తేది **03 మార్చి 2022** జారీ చేసినారు. లోను అగ్రిమెంట్ నెం.**XSEMVJW00474243.**
పైన తెలిపిన రుణగ్రహీత సదరు మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనారు, కనుక పైన తెలిపిన రుణగ్రహీతలు మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియచేయునది ఏమనగా సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్సు యొక్క 8వ రూలుతో కూడిన సదరుచట్టం 13వ విభాగం (4)వ ఉపవిభాగం పరిధిలో సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తిని క్రింది సంతకందారు **18 మే 2023**న స్వాధీన పరచుకొనినారు.
ప్రత్యేకంగా పైన తెలిపిన రుణగ్రహీతలను మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు అట్టి లావాదేవీలు **రూ.6,73,245 (ఆరు లక్షల డెబ్బై మూడు వేల రెండు వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే)** మరియు అందుపై వడ్డీ చెల్లింపునకు లోబడి మాత్రమే నిర్వర్తించవలెను.
చట్టంలోని 13వ విభాగం (8)వ ఉపవిభాగం పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటకు రుణగ్రహీతకు తగిన సమయం లభించునని సూచించటమైనది.

స్థిర ఆస్తి వివరణ

కృష్ణాజిల్లా, కంకిపాడు మండలం, పునాదిపాడు, గొల్లగూడెం గ్రామం & గ్రామ పంచాయితీ, నందలి డోర్ నెం.2-67, అస్సెస్మెంట్ నెం.130, ఆర్.ఎస్ నెం.400/బి వద్ద నున్న 136.88 చ.గజాలు లేదా 114.44 చ.మీటర్లు విస్తీర్ణంతో పాటు పైకప్పు నిర్మాణంతో కూడిన ఆర్‌సిసి బిల్డింగ్ సంపూర్ణ ఆస్థి మరియు సరిహద్దులు : **ఉత్తరం :** దాసరి ప్రకాశరావు గారి ఆస్థి : 35.2 అడుగులు, **దక్షిణం :** పంచాయితీ బజారు : 35.2 అడుగులు, **తూర్పు :** షెడ్యూలు ఆస్థి యొక్క 3 అడుగుల వెడల్పు గల ఉమ్మడి దారి మరియు ఇతరులు, దాసరి రామయ్య మరియు ఇతరుల ఆస్తి కొంత వరకు :35 అడుగులు, **పడమర :** దాసరి రామారావు గారి ఆస్థి : 35 అడుగులు.

ప్రదేశం: విజయవాడ అధీకృత అధికారి
తేది: 18-05-2023 మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రథమ పౌరురాలికే అవమానం

- పార్లమెంట్ భవన ప్రారంభోత్సవానికి రాష్ట్రపతికి అందని ఆహ్వానం
- సావర్కర్ పుట్టినరోజునే నూతన భవన ప్రారంభం
- భారత స్వాతంత్య్రోద్యమాన్ని అవమానించినట్లే : ప్రతిపక్షాలు

దేశంలో రాజ్యాంగ వ్యవస్థల ధ్వంసం పతాక స్థాయికి చేరింది. ప్రధాని మోదీ ఈ ధ్వంస రచనలో దేన్నీ లెక్కచేయట్లేదు. చివరకు స్వాతంత్య్రోద్యమ చరిత్రను కూడా వక్రీకరిస్తూ, ఆ జాతీయోద్యమంతో ఎలాంటి సంబంధం లేని సావర్కర్ పుట్టినరోజు నాడు పార్లమెంటు నూతన భవన ప్రారంభోత్సవానికి పూనుకున్నారు. ఈ భవనాన్ని తొలి ఆదివాసీ మహిళా రాష్ట్రపతి ద్రౌపదీముర్ముతో ప్రారంభించేయాలని ప్రతిపక్షాలు సూచించినా, కాదు పొమ్మన్నారు. పైగా సావర్కర్ పుట్టినరోజు (మే 28) నాడే దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అంత్యక్రియలు జరిగాయి. దాన్ని కూడా మోదీ సర్కారు పట్టించుకోకపోవడం గమనార్హం. మోదీ చర్య రాష్ట్రపతిని జాతీయోద్యమ నేతలను అవమానించినట్లే అని ప్రతిపక్షాలు తీవ్రంగా ఆక్షేపిస్తున్నాయి. మోదీ దుందుడుకు చర్య ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతుంది.

న్యూఢిల్లీ: రాజ్యాంగాన్ని, రాజ్యాంగ వ్యవస్థల్ని ధ్వంసం చేస్తున్న కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం మనువాద్య వర్గాల అమలుకు ఏమాత్రం వెనకాడట్లేదు. భారతదేశ హృదయ స్పందన అయిన నూతన పార్లమెంటు భవన ప్రారంభోత్సవానికి ఏకంగా రాష్ట్రపతినే అవమానించేలా నిర్ణయం తీసుకుంది. ఈ కార్యక్రమానికి తొలి ఆదివాసీ మహిళా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆహ్వానే పంపలేదు. నూతన పార్లమెంటు భవనాన్ని రాష్ట్రపతితో ప్రారంభింపచేసేందుకు మోదీ సర్కారు అంగీకరించలేదు. పైగా భారత స్వాతంత్య్రోద్యమంతో ఎలాంటి సంబంధం లేని ఆర్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపకుడు వినాయక్ దామోదర్ సావర్కర్ 140వ జయంతినాడైన మే 28వ తేదీ భారత పార్లమెంట్ నూతన భవనాన్ని, ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నారు. దీనిపై ప్రతిపక్షాలు భగ్గుమన్నాయి.

కేంద్రం చర్య భారత స్వాతంత్య్ర పోరాట యోధులను అవమానించినట్లేనని తీవ్రంగా విమర్శించాయి. అయితే ప్రధానితో ఈ భవన ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తీసుకున్నారు. ఈ ఏడాది చివర్లో రాజస్థాన్ అసెంబ్లీకి జరిగే ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తే, ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలనే కోరికతోనే ఓంబిర్లా ఇలాంటి నిర్ణయం తీసుకున్నారని ప్రతిపక్షాలు ఆక్షేపిస్తున్నాయి. నూతన పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించాల్సింది రాష్ట్రపతి కోవిందుని బాగుంటుందని జనతాదళ్ ఎంపీ మనోజ్ ఝా సహా పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రధాని కాకుండా రాష్ట్రపతే ఈ భవనాన్ని ప్రారంభించాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. అసలు రాష్ట్రపతికి ఆహ్వానమే పంపకపోవడాన్ని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే తప్పుపట్టారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సుఖేందు శేఖర్ రే సైతం ట్విటర్ వేదికగా దీనిపై స్పందించారు. భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న ఆమోదించారని, దానికి గుర్తుగా ఆ తేదీన పార్లమెంట్ నూతన భవనాన్ని ప్రారంభిస్తే బాగుండేదని కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేష్ అన్నారు. అలాకాకుండా సావర్కర్ పుట్టినరోజు నాడు భవనాన్ని ప్రారంభించడమంటే, స్వాతంత్య్ర సమరయోధులందరినీ అవమానించినట్లేనని అభిప్రాయపడ్డారు.

పార్లమెంట్ భూమిపూజ మొదలుకుని....

పార్లమెంట్ నూతన భవన నిర్మాణానికి 2020 డిసెంబర్‌లో భూమిపూజ చేసింది కూడా ప్రధాని మోదీనే. అప్పటి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో ఆ పని చేయించి ఉంటే బాగుండేదనే అభిప్రాయాలు అప్పుడే వ్యక్తం అయ్యాయి. మోదీ చర్యను సీపీఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, మాజీ ఆర్థిక మంత్రి పి చిదంబరం వంటి నేతలు తప్పుపట్టారు. ప్రధాని కార్యాలయానికి పార్లమెంట్ నిర్మాణం, పనితీరుతో ఎలాంటి సంబంధం ఉండదు. ప్రధాని కేవలం మంత్రిమండలికి నేతృత్వం వహిస్తారు. ఆయనకు పార్లమెంటులో ప్రత్యేకంగా ఎలాంటి హోదా ఉండదు.

అలాంటప్పుడు మోదీ ఈ భవనాన్ని ఎలా ప్రారంభిస్తారని ప్రతిపక్షాలు ప్రశ్నలు సంధిస్తున్నాయి. అయితే ఎక్కడ భూమి పూజలు జరిగినా, ఏదైనా ప్రారంభోత్సవాలు జరిగినా మోదీ హాజరై అన్నీ తానై జరిపిస్తుంటారని, బహుశా తన పేరిట అత్యధిక 'శిలాఫలకాలు' ఉండాలన్న కోరికతో ఇలా చేస్తూ ఉండొచ్చని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

నెహ్రూ స్మారకకేంద్రాన్ని సందర్శించని మోదీ

1964 మే 28వ తేదీనే భారతదేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అంత్యక్రియలు జరిగాయి. మోదీ ప్రధానిగా తొలిసారి 2014 మే 26న ప్రమాణస్వీకారం చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఆయన ఒక్కసారి కూడా నెహ్రూ స్మారక కేంద్రమైన శక్తివనాన్ని సందర్శించలేదు. నెహ్రూ కంటే సావర్కర్‌కే మోదీ ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం చేయకున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జాతీయోద్యమంలో భాగస్వాములైన నేతలను కాదని, ఆ ఉద్యమానికి వెన్నుపోటు పొడిచిన, చరిత్రను వక్రీకరించిన సావర్కర్‌కే ప్రాధాన్యం ఇవ్వడంపై తీవ్రస్థాయిలో వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. సావర్కార్ స్వాతంత్రోద్యమంలో పాలుపంచుకోపోగా, 1937లో నిర్బంధం నుండి విడుదలైన తర్వాత, రెండో ప్రపంచ యుద్ధ సమయంలో భారతదేశ యువత బ్రిటన్ దళాల్లో చేరాలంటూ పిలుపునిచ్చారు. ఆయన ఏనాడూ బ్రిటిష్ వారిని వ్యతిరేకిస్తూ చేసిన దాఖలాల్లేవు. సావర్కర్ దృష్టిలో ముస్లింలే హిందువులకు శత్రువులు. మహాత్మాగాంధీ హత్యకు జరిగిన కుట్రలో సావర్కర్ పేరు వినిపించింది. విచారణలో కోర్టు ఆధారాలు లేని కారణంగా ఆయన్ని నిర్దోషిగా విడిచిపెట్టినప్పటికీ, గాంధీని హత్య చేసిన గాడ్సే, ఆతని సన్నిహితుడు నారాయణ్ ఆప్టేలను ఆయనే ప్రభావితం చేశాడనేది వాస్తవం. ఈ అభిప్రాయంతో ఎవరూ విభేదించడం లేదు. వాజ్‌పేయి సర్కారు సావర్కర్‌ను ఏకంగా భారతరత్నకు ఇప్పించేందుకు సిద్ధపడింది. అయితే అప్పటి రాష్ట్రపతి కెఆర్ నారాయణన్ ఆ ఫైలుపై సంతకం చేసేందుకు నిరాకరించడంతో ఆ ప్రయత్నం ఫలించలేదు. అయినప్పటికీ కేంద్రం ఆయన చిత్రపటాన్ని పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఆవిష్కరించింది. మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ సావర్కర్ పుట్టినరోజు నాడు ఆ చిత్రపటానికి పూలమాలలు వేస్తూ నివాళులు అర్పిస్తూనే ఉన్నారు. ఎన్ని విమర్శలు వెల్లువెత్తినా, ప్రధాని మోదీ మాత్రం ఈ నెల 28న సావర్కర్ పుట్టినరోజు నాడే పార్లమెంట్ నూతన భవనాన్ని ప్రారంభించేందుకే సిద్ధమవుతున్నారు.

పెరుగుతున్న హృద్రోగ మరణాలు

ప్రపంచ ఆరోగ్య సమాఖ్య నివేదిక

న్యూఢిల్లీ : ప్రపంచంలో గుండె జబ్బులతో బాధపడుతూ ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య బాగా పెరుగుతోందని ప్రపంచ ఆరోగ్య సమాఖ్య తన తాజా నివేదికలో తెలిపింది. గుండె నాళాలకు సంబంధించిన వ్యాధుల (సివిడి) కారణంగా 1990లో 1.21 కోట్ల మంది చనిపోతే 2021 నాటికి ఆ సంఖ్య 2.05 కోట్లకు పెరిగిందని ఆ నివేదిక వివరించింది. ఈ తరహా మరణాలకు అధిక రక్తపోటు, వాయు కాలుష్యం, పొగాకు వినియోగం, చెడు కొలెస్ట్రాల్ పెరగడం వంటివి ప్రధాన కారణాలు.

సివిడి వంటి సంక్రమణ యేతర వ్యాధుల (ఎన్‌సిడి) కారణంగా చనిపోతున్న వారి సంఖ్యను 2025 నాటికి 25% తగ్గించాలన్న లక్ష్యాన్ని చేరుకోవడం ప్రపంచ దేశాలకు కష్టమవుతోంది. మన దేశంలో ఎన్‌సీడీలు ప్రజారోగ్యంపై పెను ప్రభావం చూపుతున్నాయి. దేశంలో ఎన్‌సీడీ మరణాలు కనీసం 63% పెరిగాయని ప్రభుత్వ నివేదిక తెలిపింది. 'దేశంలో గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయి. అయితే ఇంతకంటే మరింత ఆందోళన కలిగించే విషయమేమంటే ప్రజలు చిన్న వయసులోనే ఈ వ్యాధి బారిన పడుతున్నారు. మధుమేహం, ఊబకాయం, పొగతాగడం, మద్యం వినియోగం వంటివన్నీ ప్రాణాలకు ముప్పు కలిగించేవేనని ఢిల్లీలోని ఎయిమ్స్‌లో కార్డియాలజీ విభాగం మాజీ అధిపతి డాక్టర్ వీకే బాహల్ తెలిపారు. ప్రజల ఆదాయం తక్కువగా లేదా ఓ మోస్తరుగా ఉన్న దేశాలలో గుండె జబ్బులు తీవ్రమైన ముప్పుగా పరిణమించాయని నివేదిక స్పష్టం చేసింది. గుండె జబ్బులలో 80% వ్యాధులను ముందుగానే నివారించవచ్చునని, అయితే ఇందుకు ప్రభుత్వాలు తగిన విధానాలను రూపొందించి ప్రజలకు రక్షణ కల్పించాలని నివేదిక సహ రచయిత ఫాస్టో పింటో తెలిపారు. కాగా ఆరోగ్యంపై ప్రభుత్వాలు తమ వ్యయాన్ని మరింత పెంచాలని నిపుణులు సూచిస్తున్నారు. జీడీపీలో ఆరోగ్య రక్షణకు ఎక్కువ మొత్తం ఖర్చు చేసే దేశాలలో గుండె సంబంధమైన వ్యాధుల కారణంగా జరిగే మరణాలు తక్కువగా ఉంటున్నాయని వారు గుర్తు చేశారు. మన దేశం జీడీపీలో 2.9 శాతాన్ని ఆరోగ్య రంగానికి ఖర్చు చేస్తోంది.

ఈ వ్యయం కనీసం ఐదు శాతమైనా ఉండాలని పౌర సమాజం కోరుతోంది. తగిన చర్యలు చేపడితే 2030 నాటికి గుండె జబ్బుల మరణాల సంఖ్యను మూడో వంతు తగ్గించాలన్న లక్ష్యాన్ని చేరుకోవచ్చు.

కొనసాగుతున్న ఎఫ్‌టిఐఐ విద్యార్థుల నిరాహారదీక్ష

- ఆరో రోజుకు చేరిన నిరసన

న్యూఢిల్లీ : ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టిఐఐ) విద్యార్థులు చేస్తున్న నిరాహార దీక్ష ఇంకా కొనసాగుతున్నది. నలుగురు విద్యార్థులు చేస్తున్న ఈ దీక్ష ఆరో రోజుకు చేరుకున్నది. 2020 బ్యాచ్ నుంచి విద్యార్థిని బహిష్కరించి, తదుపరి బ్యాచ్‌లో అడ్మిషన్‌ను నిరాకరిస్తూ అకడమిక్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టీఐఐ) నలుగురు విద్యార్థులు నిరాహార దీక్ష చేస్తున్న విషయం తెలిసిందే.

బహిష్కరణకు సంబంధించిన ఫిర్యాదులు, బాధిత విద్యార్థి మానసిక ఆరోగ్య సమస్యలపై తగిన శ్రద్ధ చూపకపోవడాన్ని పేర్కొంటూ ఎఫ్‌టీఐఐ స్టూడెంట్స్ అసోసియేషన్ సమ్మెకు నాయకత్వం వహిస్తున్నది. ఎఫ్‌టీఐఐ స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రకారం.. 2020 బ్యాచ్ నుంచి ఐదుగురు విద్యార్థులను ముందస్తు నోటీసు లేకుండా బహిష్కరించారు. అయితే మే 1న జరిగిన అత్యవసర అకడమిక్ కౌన్సిల్ సమావేశాన్ని అనుసరించి, నిర్ణీత కాలవ్యవధిలో నిర్దేశిత రెమెడియల్ అసైన్‌మెంట్‌లు, వ్యాయామాలను పూర్తి చేయాలనే షరతుపై నలుగురు విద్యార్థులు తరగతులకు హాజరు కావడానికి అనుమతించబడ్డారు. ఒక విద్యార్థి రెండో సెమిస్టర్‌ని సూపర్‌న్యూమరీ విద్యార్థిగా పునరావృతం చేయడానికి అవసరమైన ప్రమాణాలను చేరుకోలేకపోయాడు. ఫలితంగా అతను తదుపరి బ్యాచ్‌లో అడ్మిషన్‌కు నిరాకరించబడ్డాడు.

తరగతి నుంచి విద్యార్థిని మినహాయించడంతో డాక్యుమెంటరీలు చిత్రీకరించడం, డైలాగ్, ఫైనల్ ఫిల్మ్ ప్రాజెక్ట్‌లు వంటి చలనచిత్ర విద్యలో అంతర్భాగమైన ఆచరణాత్మక సమన్వయ కార్యకలాపాలు అతనికి దూరమవుతాయని అసోసియేషన్ వాదించింది. విద్యార్థి యొక్క దీర్ఘకాలిక మానసిక ఆరోగ్య సమస్యలను పదేపదే విజ్ఞప్తి చేసినప్పటికీ యంత్రాంగం నిర్లక్ష్యం చేసిందని వారు చెప్పారు. కాగా.. నిరాహారదీక్ష కొనసాగుతుండగా ఒక విద్యార్థి పరిస్థితి విషమించడంతో ఆస్పత్రి పాలయ్యాడు. అయితే, ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉన్నదని అసోసియేషన్ తెలిపింది.

వాతావరణ వైపరీత్యాలకు 20 లక్షల మంది బలి

- యాభై ఏళ్లలో వాతావరణ మార్పులపై ఐరాస నివేదిక

జెనీవా : గత 50 ఏళ్లలో చోటుచేసుకున్న 12 వేల విపరీతమైన ఉష్ణోగ్రతలు, వరదలు, కరవుకాటకాలకు 20 లక్షల మందికిపైగా మరణించారని, 4.3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక నష్టం వాటిల్లిందని ఐక్యరాజ్య సమితికి చెందిన ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంఓ) సోమవారం వెల్లడించింది. వచ్చే నాలుగేళ్లలో అంటే 2027 నాటికి వాతావరణ వైపరీత్యాలను ఎదుర్కోవడానికి హెచ్చరిక వ్యవస్థలను మెరుగుపరచడం, ఇతర ఏర్పాట్లను పటిష్టపరచాల్సిన అవసరం ఉందనిప్రపంచ దేశాలకు డబ్ల్యూఎంఓ హెచ్చరించింది. ప్రతి నాలుగేళ్లకొకసారి జరిగే ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యు ఎంఓ) సదస్సు ప్రారంభ సందర్భంగా ఈ నివేదికను ఐరాస విడుదలజేసింది. మానవ ఆధారిత వాతావరణ మార్పుల ప్రభావం గురించి ప్రముఖంగా సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. మనుషులు చేస్తున్న తప్పులు తరచుగా వరదలు, తుపానులు, కరువులు సంభవించడానికి కారణమవుతున్నాయని తెలిపింది. వాతావరణ మార్పులకు సంబంధించిన విపత్తుల్లో మరణాలను తగ్గించడానికి ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు సహాయ పడతాయని డబ్ల్యూఎంఓ తెలిపింది. 1970 నుంచి 2021 వరకూ మధ్య కాలంలో వాతావరణ మార్పుల కారణంగా అమెరికాలో ఎక్కువ ఆస్తి నష్టం (సుమారు 1.7 ట్రిలియన్ డాలర్లు) సంభవించిందని తెలిపింది. మరణాలు మాత్రం ఎక్కువగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో సంభవించాయని డబ్ల్యూఎంఓ తెలిపింది. మరణాలకు అధిక ఉష్ణోగ్రతలు ఎక్కువ కారణమని, ఆస్తి నష్టానికి వరదలు ఎక్కువగా కారణమని తెలిపింది. రాబోయే ఐదేళ్ల కాలంలో భూమి గతం కంటే 1.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఎక్కువగా ఎదుర్కొనే అవకాశం ఉందని డబ్ల్యూఎంఓ హెచ్చరించింది.

అభివృద్ధి పనులకు అంతరాయం

- ముందుకు కదలని గడిగెడ్డ రిజర్వాయర్ పనులు
- అందని ద్రాక్షలా తోటపల్లి నీరు

ప్రజాశక్తి- గుర్ల (విజయనగరం జిల్లా)

మండలంలో ఏకైక సాగునీటి ప్రాజెక్టయిన గడిగెడ్డ రిజర్వాయర్ 2,990 ఎకరాలకు సాగునీరు అందిస్తుంది. 1966 నుండి రైతులకు సాగునీరు అందిస్తూ ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తుంది. రిజర్వాయర్ కుడి, ఎడమ కాలువలు ద్వారా సాగునీరు అందిస్తుంది. కుడి కాలువ ద్వారా పకీరుకిట్టాలి, బూర్లిపేట, పల్లిగండ్రేడు, గరికివలస, గజపతినగరం మండలంలోని కెంగువ గ్రామానికి సాగునీరు అందిస్తుంది. ఎడమ కాలువ ద్వారా తెట్టంగి, గూడెం, పాలవలస, పున్నపురెడ్డి పేట గ్రామాలకు సాగునీరు అందిస్తుంది. ఖరీఫ్ సాగులో వరి పంటకు నీరు అందిస్తూ వేసవి కాలంలో నెల్లిమర్ల, విజయనగరం పట్టణాలకు తాగునీరును అందిస్తుంది. గత కాంగ్రెసు ప్రభుత్వంలో కుడి, ఎడమ కాలువలను సిమెంట్ కాలువులుగా అభివృద్ధి చేయడానికి రూ.13 కోట్లు నిధులు ఖర్చు చేశారు. దీని వల్ల నీటి సరఫరాలో నీటి వృధాను అరికట్టారు. గడిచిన టిడిపి ప్రభుత్వంలో తోటపల్లి నుండి గడిగెడ్డకు సాగునీరును అందించారు. తోటపల్లి కాలువ ఒక కిలోమీటర్ దూరం వరకు కాలువ పనులు పూర్తి కావలసింది. గడిగెడ్డ అభివృద్ధి పనులు కోసం రూ.16 కోట్లు నిధులు విడుదల చేశారు. దీనికి 2018లో టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లకు ప్రభుత్వం పనులు అప్పగించింది. పనులు మొదలు పెట్టే సమయానికి ఎన్నికలు దగ్గర పడటం, టిడిపి పరాజయం పొందడంతో పనులు నిలిచిపోయాయి. వైసిపి అధికారంలోకి రావడం, రివర్స్ టెండర్లు క్రమంలో గడిగెడ్డ అభివృద్ధి పనులకు బ్రేక్ పడింది. కాగా తోటపల్లి నీరు కూడా పూర్తిస్థాయిలో గడిగెడ్డకు అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు తగిన చర్యలు తీసుకోకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. బాబు జగజ్జీవనరాం ఉత్తరాంధ్ర సృజల స్రవంతి ఎడమ కాలువ ద్వారా గడిగెడ్డ రిజర్వాయర్‌కు సాగునీరు అందించి, మరింత ఎక్కువ భూములకు సాగునీటిని అందించేందుకు కృషి జరుగుతుందని అధికార పార్టీ నాయకులు చెబుతున్నారు. కాలువ పనులు నిమిత్తం భూ సేకరణ కోసం అధికారులు ప్రజా అభిప్రాయ సేకరణ కోసం గ్రామ సభలు నిర్వహించారు. పోలవరం ప్రాజెక్ట్ నుండి ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా గడిగెడ్డ రిజర్వాయర్‌కు నీరు అందిస్తే గుర్ల, గజపతినగరం మండలాలు సస్యశ్యామలం అవుతాయని రైతులు చెబుతున్నారు.

ఇంగ్లండ్‌లో డ్రగ్స్ సరఫరా కేసులో భారత సంతతి మహిళకు జైలు శిక్ష

లండన్ : ఇంగ్లండ్‌లో ఒక భారీ ఎత్తున డ్రగ్స్ సరఫరా కేసులో ఒక భారత సంతతి మహిళకు జైలు శిక్ష విధించారు. ఈ కేసులో ఉత్తర లండన్‌కు చెందిన 41 ఏళ్ల మాన్‌దీప్ కౌర్‌ను దోషిగా నిర్ధారిస్తూ అయ్‌లెస్‌బురీ క్రౌన్ కోర్టు నాలుగేళ్ల ఎనిమిది నెలల జైలు శిక్ష విధించింది. డ్రగ్స్ సరఫరా చేసే ముఠాతో కౌర్‌కు సంబంధాలు ఉన్నాయని, డ్రగ్స్ సరఫరా చేయడానికి కౌర్ సహాయం చేస్తుందని విచారణలో గుర్తించారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking | సిండికేట్ Syndicate
విజయవాడ ఎమ్‌పిఎఫ్ బ్రాంచ్ మిల్క్ ప్రొడక్ట్స్ ఫ్యాక్టరీ ప్రాంగణం, విజయవాడ-1. ఫోన్: 8331015691

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
(1). పిట్టల శివ సీతారామయ్య, తండ్రి: పి. జ్ఞాన సుందర ప్రసాద్, డి.నెం. 49-3-115-2, గాంధీజీ కాలనీ, మాచవరం, విజయవాడ-520004. **(2).** పిట్టల నాగ శేషు కుమారి, భర్త: పి. శివ సీతారామయ్య, డి.నెం. 49-3-115-2, గాంధీజీ కాలనీ, మాచవరం, విజయవాడ-520004.
డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, విజయవాడ ఎమ్‌పిఎఫ్ బ్రాంచ్ నుండి పిట్టల శివ సీతారామయ్య మరియు పిట్టల నాగ శేషు కుమారి పొందిన లోన్/ఋణసౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	బకాయి మొత్తం	వడ్డీ రేటు
HL-PMAY అకౌంట్ నెం. 2425630000005	రూ. 34.90 లక్షలు తేది: 02.12.2020	రూ. 34,98,369.86	11.45%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది **03.05.2023** న నిరర్ధక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ. **34,98,369.86 (అక్షరాల ముప్పై నాలుగు లక్షల తొంభై ఎనిమిది వేల మూడు వందల అరవై తొమ్మిది రూపాయలు మరియు ఎనభై ఆరు పైసలు)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

ఐటెం నెం.1: కృష్ణా జిల్లా, విజయవాడ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ఏరియా, పటమట సబ్-రిజిస్ట్రీ, కానూరు గ్రామ పంచాయితీ ఏరియా, కానూరు గ్రామం, సర్వే నెం. 25/6, 25/7 నందు 311.1 చ॥గ॥ లేదా 260.12 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు 45.0 చ॥గ॥ లేదా 37.62 చ॥మీ॥. హద్దులు: తూర్పు: ఇతరుల ఆస్తి-50.00 అ॥, దక్షిణం: ఎస్. శుష్మ ఆస్తి-57.00 అ॥, పడమర: 33 అ॥ వెడల్పు రోడ్డు -50.00 అ॥, ఉత్తరం: కంచర్ల విజయ సారథి ఆస్తి-55.00 అ॥.
ఐటెం నెం.2: పైన తెలిపిన ఐటెం నెం.1లో నిర్మించిన "రియాన్స్ ప్లాజా అపార్ట్‌మెంట్", మూడవ అంతస్తులోని ప్లింత్ ఏరియా 1280 చ॥అ॥, ఉమ్మడి ఏరియా 120.00 చ॥అ॥, యూసేజ్ ఏరియా 130.0 చ॥అ॥ మరియు కారు పార్కింగ్ 70.0 చ॥అ॥ గల **ఫ్లాట్ నెం. TF-1. హద్దులు:** తూర్పు: ఓపెన్ ఏరియా, మెట్లు, ఉమ్మడి ఏరియా, దక్షిణం: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం:శూన్యాకాశం.
టైటిల్ హోల్డర్: పిట్టల శివ సీతారామయ్య మరియు పిట్టల శేషు కుమారి.

తేది: 04.05.2023, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking | సిండికేట్ Syndicate
విజయవాడ ఎమ్‌పిఎఫ్ బ్రాంచ్ మిల్క్ ప్రొడక్ట్స్ ఫ్యాక్టరీ ప్రాంగణం, విజయవాడ-1. ఫోన్: 8331015691

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
(1). ధనలకోట వెంకట ధనలక్ష్మి, భర్త: డి. తారకేశ్వరరావు, డి.నెం. 4-1-155, కరణం గారి వీధి, భీమన్నవారి పేట, విజయవాడ-520009. **(2).** ధనలకోట తారకేశ్వరరావు, తండ్రి: డి. సత్యనారాయణ, డి.నెం. 4-1-155, కరణం గారి వీధి, భీమన్నవారి పేట, విజయవాడ-520009.
డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, విజయవాడ ఎమ్‌పిఎఫ్ బ్రాంచ్ నుండి ధనలకోట వెంకట ధనలక్ష్మి మరియు ధనలకోట తారకేశ్వరరావు పొందిన లోన్/ఋణసౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	బకాయి మొత్తం	వడ్డీ రేటు
హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 2425619002751	రూ. 9.39 లక్షలు తేది: 01.06.2013	రూ. 9,00,786.96	10.95%
ఎడ్యుకేషన్ లోన్ అకౌంట్ నెం. 2425651002834	రూ. 4.00 లక్షలు తేది: 01.02.2021	రూ. 5,70,431.39	12.50 %

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది **03.05.2023** న నిరర్ధక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ. **9,00,786.96** [illegible] + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. [illegible]
SARFAESI చట్టం నందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. [illegible]

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

కృష్ణా జిల్లా, విజయవాడ [illegible] సర్వే నెం. 40/1A, [illegible] నెం. 3774A, [illegible] 159 [illegible]

తేది: 04.05.2023, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

వేదికపై ఖాళీ కుర్చీ

- తీస్తాకు అరుదైన గౌరవం

న్యూఢిల్లీ : మతతత్వంపై గళం విప్పుతూ మానవ హక్కుల పరిరక్షణ కోసం అనునిత్యం పోరాటం సాగిస్తున్న సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు అరుదైన గౌరవం దక్కబోతోంది. ఈ వారంలో స్లొవేనియాలోని బ్లెడ్‌లో జరిగే 55వ అంతర్జాతీయ రచయితల (శాంతి కమిటీ) సమావేశంలో ఆమెను ఖాళీ కుర్చీతో గౌరవిస్తారు. 2002లో గుజరాత్‌లో జరిగిన మతపరమైన హింసాకాండలో ప్రధాని మోడీ పాత్రపై తీస్తా విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. న్యాయం కోసం పోరాటం చేస్తున్న బాధితులకు ఆమె గత రెండు దశాబ్దాలుగా అండగా ఉంటున్నారు.తన కృషికి దేశంలో ఎదురు దెబ్బలు తగులుతుంటే అక్కడ తగిన గుర్తింపుతో గౌరవం దక్కడం చాలా సంతోషాన్ని ఇస్తోందని తీస్తా తెలిపారు. 'నా తోడ్పాటుతో నడుస్తున్న స్వచ్ఛంద సంస్థ సిటిజన్స్ ఫర్ జస్టిస్ అండ్ పీస్‌కు, మా బృందానికి, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సమాజాలకు ఇది గొప్ప విషయం' అని వ్యాఖ్యానించారు. దేశంలో అత్యంత శక్తివంతమైన వారు తనను లక్ష్యంగా చేసుకొని నిందలు వేస్తున్న సమయంలో ఈ గౌరవం లభించిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సమావేశాన్ని పెన్ ఇంటర్నేషనల్ అనే సంస్థ ఏర్పాటు చేసింది. 'గత సంవత్సరం జూన్ 25న గుజరాత్ పోలీసులకు చెందిన ఉగ్రవాద నిరోధక దళం సెతల్వాద్‌ను ముంబయిలోని ఆమె నివాసంలో అరెస్ట్ చేసింది. గుజరాత్ హింసకు ప్రభుత్వాన్ని బాధ్యురాలిని చేసే ప్రయత్నంలో నేరపూరిత కుట్రకు పాల్పడిందని, నకిలీ సాక్ష్యాలను సృష్టించిందని ఆరోపించింది. గుజరాత్ హింసలో రాష్ట్ర ప్రభుత్వ అధికారుల పాత్రపై నిగ్గు తేల్చేందుకు కేసును పునర్విచారించాలని తీస్తా, మరికొందరు దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చిన మరునాడే ఆమెను అరెస్ట్ చేశారు' అని పెన్ ఇంటర్నేషనల్ తెలిపింది. జైలుశిక్ష విధించబడిన, ఆచూకీ తెలియకుండా పోయిన రచయితలను గౌరవించేందుకు ఈ సంస్థ వేదికపై ఖాళీ కుర్చీలు వేస్తుంది. ప్రయాణ నిషేధం విధించబడిన వారిని కూడా గౌరవిస్తుంది. తీస్తాకు బెయిల్ మంజూరు చేసిన సమయంలో విధించిన షరతుల కారణంగా ఆమె తన పాస్‌పోర్టును పోలీసులకు అందజేశారు. కాగా ప్రముఖ రచయిత సాల్మన్ రష్దీకి తొలిసారిగా ఇలాంటి గౌరవం లభించింది. మన దేశానికి సంబంధించి వరవరరావు, ఢిల్లీ యూనివర్సిటీ విద్యావేత్త హనీ బాబు ఎంటీలకు ఈ గౌరవం దక్కింది.

నల్లధనం దాచుకునేవారికి రెడ్ కార్పెట్

- రూ.2వేల నోట్ల ఉపసంహరణపై చిదంబరం

న్యూఢిల్లీ : నల్ల ధనం మార్చుకునే బడా కార్పొరేట్లకు మోడీ ప్రభుత్వం రెడ్ కార్పెట్ పరిచిందని కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం అన్నారు. 2016 నాటి పెద్ద నోట్ల రద్దు అనంతరం మోడీ ప్రభుత్వం నల్ల ధనాన్ని వెలికి తీసేందుకు మరోసారి రూ.2,000 నోట్లను ఉపసంహరించుకుంటోందని ఎద్దేవా చేశారు. సాధారణ ప్రజల వద్ద రూ.2,000 నోట్లు లేవని, రోజువారీ చిల్లర నగదు మార్పిడికి అవి పనికిరావని, 2016లో వాటిని ప్రవేశపెట్టినా ప్రజలు పెద్దగా పట్టించుకోలేదని అన్నారు. నల్ల ధనాన్ని కాపాడుకునేవారికి ఇవి సహాయపడ్డాయని, ఇప్పుడు వారు తమ నోట్లను మార్చుకునేందుకు రెడ్ కార్పెట్‌పై మోడీ ప్రభుత్వం స్వాగతం పలుకుతోందని ట్వీట్ చేశారు. 2016లో రూ.2,000 నోటును ప్రవేశపెట్టడం ఓ మూర్ఖపు చర్య అయితే ఏడేళ్ల అనంతరం ఆ మూర్ఖపు చర్యను వెనక్కి తీసుకున్నందుకు సంతోషిస్తున్నానని పేర్కొన్నారు.

ఒడిశాలో ముగ్గురు మంత్రుల ప్రమాణ స్వీకారం

భువనేశ్వర్ : ఒడిశా మాజీ స్పీకర్ బిక్రమ్ కేసరి అరూఖా సహా ముగ్గురు కొత్త మంత్రులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. అరూఖాతోపాటు బిజెడి సీనియర్ ఎమ్మెల్యేలు శారదా ప్రసాద్ నాయక్, సుదామ్ మరాండిలతో రాష్ట్ర గవర్నర్ గణేశిలాల్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సమక్షంలో భువనేశ్వర్‌లోని లోక్ సేవా భవన్‌లోని కన్వెన్షన్ సెంటర్‌లో ఈ కార్యక్రమం జరిగింది. బిక్రమ్ కేసరి అరూఖాకు ఆర్థిక శాఖ, సుదామ్ మరాండికి విద్యాశాఖ, శారదా నాయక్‌కు కార్మిక, ఇఎస్ఐ శాఖలను కేటాయించారు. వచ్చే ఏడాది ఒడిశా అసెంబ్లీ ఎన్నికలతోపాటు లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మంత్రి మండలి పునర్ వ్యవస్థీకరణ చేపట్టడం గమనార్హం. ఐదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నవీన్ పట్నాయక్‌కు ఇది రెండో మంత్రి వర్గ పునర్వ్యవస్థీకరణ.

అరుణాచల్ ప్రదేశ్, మయన్మార్‌లో భూకంపం

చాంగ్లాంగ్ : అరుణాచల్ ప్రదేశ్‌లో సోమవారం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 4.5గా నమోదైందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ (ఎన్‌సిఎస్) వెల్లడించింది. సోమవారం ఉదయం 8.15 గంటలకు అరుణాచల్ ప్రదేశ్‌లోని చాంగ్లాంగ్‌కి 86 కిలోమీటర్ల దూరంలో భూకంపం సంభవించినట్లు ఎన్‌సిఎస్ తెలిపింది. పొడవు 97.04, వెడల్పు 27.05, 14 కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్లు ఎన్‌సిఎస్ ట్వీట్‌లో పేర్కొంది. అరుణాచల్ ప్రదేశ్‌లో భూకంపం సంభవించిన సమయంలోనే మయన్మార్‌లో కూడా ఈరోజు భూకంపం సంభవించింది. సోమవారం ఉదయం 8.15 గంటల సమయంలో.. 4.5 తీవ్రతతో, 14 కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్లు ఎన్‌సిఎస్ వెల్లడించింది. మయన్మార్‌లో ఈ నెల 2న కూడా భూకంపం సంభవించిన విషయం తెలిసిందే.

ఆ లావాదేవీలు అనుమానాస్పదం

- సుప్రీంకోర్టుకు తెలిపిన నిపుణుల కమిటీ
- విచారణ జరుగుతోందని నివేదన

న్యూఢిల్లీ : అదానీ గ్రూప్‌లో అనుమానాస్పద లావాదేవీలు జరిపిన ఆరుగురు పెట్టుబడిదారుల కార్యకలాపాలపై దర్యాప్తు సంస్థలు దృష్టి సారించాయి. వీరిలో నలుగురు విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐలు) కూడా ఉన్నారు. జనవరి 24న హిండెన్‌బర్గ్ నివేదిక విడుదల కాకముందు, ఆ తర్వాత అదానీ గ్రూపు షేర్లకు సంబంధించి ఆరుగురు వ్యక్తులు జరిపిన లావాదేవీలను సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల కమిటీ పరిశీలించింది. ఓ వైపు స్టాక్‌మార్కెట్ పతనమవుతుంటే ఈ ఆరుగురు పెట్టుబడిదారులు గణనీయమైన లాభాలు ఆర్జించారని కమిటీ గుర్తించింది. షేర్ల విలువ తగ్గుతుందని అంచనా వేసినప్పుడు పెట్టుబడిదారులు అమ్మకాలు జరుపుతారు. ఆ తర్వాత తక్కువ ధరకు షేర్లు కొనుగోలు చేసి లాభాలు ఆర్జిస్తారు. హిండెన్‌బర్గ్ నివేదికపై వివాదం చెలరేగిన నేపథ్యంలో దీనిపై విచారణ జరపాలంటూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు మార్చి 2న నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. 2000 మార్చి-2022 డిసెంబర్ మధ్యకాలంలో అదానీ గ్రూప్ కంపెనీల షేర్ల ధరలు పెరగడంలో ఎలాంటి వైఫల్యాలు లేవని ఈ కమిటీ తన నివేదికలో స్పష్టం చేసింది. ఆరుగురు వ్యక్తుల లావాదేవీలపై కొన్ని అనుమానాలు వ్యక్తం చేసింది. వీరిలో నలుగురు ఎఫ్‌పిఐలు, ఒక కార్పొరేట్ సంస్థ, ఒక వ్యక్తి ఉన్నారు. వీరి పేర్లను మాత్రం కమిటీ వెల్లడించలేదు. హిండెన్‌బర్గ్ నివేదికకు ముందు ఈ ఆరుగురు వ్యక్తులు షేర్లను విక్రయించి, నివేదిక బహిర్గతమైన తర్వాత కొనుగోలు చేశారని నివేదిక గుర్తించింది. తక్కువ ధరకు షేర్లను కొనుగోలు చేయడం ద్వారా గణనీయమైన లాభాలు ఆర్జించారని తెలిపింది. ఈ ఆరుగురు పెట్టుబడిదారుల లావాదేవీలపై సవివరమైన విచారణ జరుగుతోంది.

ఖర్గే, రాహుల్‌తో నితీష్ భేటీ

- ప్రతిపక్షాల ఐక్యతపై చర్చ
- నెలన్నర వ్యవధిలో ఇది రెండో సమావేశం



న్యూఢిల్లీ : కేంద్రంలోని అధికార బిజెపికి వ్యతిరేకంగా దేశంలోని వివిధ పార్టీల నాయకులతో చర్చలు జరుపుతూ వస్తున్న బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఆ పార్టీ మాజీ చీఫ్ రాహుల్ గాంధీని కలిశారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో బిజెపిని ఎదుర్కోవడానికీ, ప్రతిపక్షాల ఐక్యతను బలోపేతం చేసే ప్రయత్నాలలో భాగంగా ఇది గత నెలన్నరలో జరిగిన రెండో సమావేశం కావటం గమనార్హం.

న్యూఢిల్లీలోని 10, రాజాజీ మార్గ్‌లోని కాంగ్రెస్ చీఫ్ నివాసంలో నితీశ్.. ఖర్గే, గాంధీని కలిశారు. ఈ సమావేశంలో ప్రతిపక్షాల ఐక్యతను పటిష్టం చేసేందుకు రోడ్‌మ్యాప్‌తో పాటు పాట్నాలో ప్రతిపక్ష నేతల సమావేశం గురించి చర్చించినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ (ఆర్గనైజేషన్) కెసి వేణుగోపాల్, జెడి (యు) చీఫ్ లాలన్ సింగ్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

శనివారం కర్నాటక ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య ప్రమాణ స్వీకారోత్సవానికి బీహార్ సిఎం నితీష్‌కుమార్, తేజస్వీ యాదవ్, జార్ఖండ్ సిఎం హేమంత్ సోరెన్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) అధ్యక్షుడు శరద్ పవార్, తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా హాజరైన విషయం తెలిసిందే. ప్రతిపక్షాల ఐక్యత ప్రదర్శనలో భాగంగా బీహార్ సిఎం నితీష్ దేశంలో వివిధ ప్రతిపక్ష నాయకులు, ప్రాంతీయ పార్టీల అధ్యక్షులు, నాయకులను కలుస్తున్నారు.

ఆస్ట్రేలియా చేరుకున్న మోడీ

సిడ్నీ: మూడు రోజుల ఆస్ట్రేలియా పర్యటన కోసం సోమవారం రాత్రికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సిడ్నీ చేరుకున్నారు. సిడ్నీవిమానాశ్రయం లో ఆస్ట్రేలియా హైకమిషనర్ బారీ ఓ ఫారెల్ ప్రధాని మోడీకి ఘనస్వాగతం పలికారు. అలాగే విమానాశ్రయంలో ప్రవాస భారతీయులు ప్రధాని మోడీకి స్వాగతం పలికారు. ప్రధానిని కలిసేందుకు వచ్చిన ప్రవాస భారతీయుల పిల్లల బృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వారితో మోడీ ముచ్చటించారు. వారికి ఆశీస్సులు అందించారు. పపువా న్యూ గినియా నుంచి మోడీ ఆస్ట్రేలియా చేరుకున్నారు. ముందుగా జి-7 సమావేశం కోసం జపాన్ వెళ్లిన మోడీ అక్కడ నుంచి పవునా న్యూ గినియా వెళ్లారు.

ఆస్ట్రేలియా పర్యటనలో ప్రధాని ఆంథోని అల్బనీస్‌తో ప్రధాని మోడీ ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సమావేశంలో ఇరుదేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఆర్థిక సహకారం ఒప్పందం, ఇరుదేశాల ప్రజల మధ్య సత్సంబంధాల బలోపేతం, పునరుత్పాదక ఇంధనం, రక్షణ, భద్రత సహకారం సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నారు. ఈ మేరకు ఆస్ట్రేలియా ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. అలాగే ఆస్ట్రేలియా వ్యాపారవేత్తలతో మోడీ సమావేశం జరపునున్నారు. ఆస్ట్రేలియాలోని భారతీయ ప్రవాసుల కమ్యూనిటీ ఉత్సవాల్లో ఇరుదేశాల ప్రధానులు పాల్గొననున్నారు. సెప్టెంబర్‌లో ఢిల్లీలో జరిగే జి-20 సమ్మిట్‌లో ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ పాల్గొననున్నారు.

జవాన్ల శవాలపై 2019 ఎన్నికలు

- జమ్ముకాశ్మీర్ మాజీ గవర్నర్ మాలిక్
- అదానీ సంపద అంతా ప్రజలదే

జైపూర్ : కేంద్ర ప్రభుత్వంపై జమ్ముకాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ మరోసారి నిప్పులు చెరిగారు. 2019 లోక్‌సభ ఎన్నికలు సైనికుల మృతదేహాల పైనే జరిగాయని విమర్శించారు. పుల్వామా ఘటనపై విచారణ జరిగి ఉంటే అప్పటి కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రాజీనామా చేయాల్సి వచ్చేదని, అనేక మంది అధికారులు జైలుకు వెళ్లే వారని, పెద్ద వివాదమే చెలరేగేదని ఆయన అన్నారు. పుల్వామా దాడి జరిగిన వెంటనే ఆ విషయాన్ని ప్రధాని నరేంద్ర మోడీకి తెలియజేశానని, ఆయన మౌనంగా ఉండాలంటూ హుకుం జారీ చేశారని చెప్పారు. రాజస్థాన్‌లోని ఆల్వాల్ జిల్లా బన్సూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాలిక్ ఈ వ్యాఖ్యలు చేశారు.

పుల్వామా ఉగ్ర దాడి జరిగిన సమయంలో ప్రధాని మోడీ జిమ్ కార్బెట్ జాతీయ పార్కులో షూటింగ్‌లో ఉన్నారని మాలిక్ చెప్పారు. ఆయన అక్కడ నుండి బయటికి వచ్చి తనకు ఫోన్ చేస్తే సైనికులు చనిపోయిన విషయం చెప్పానని, తప్పు జరిగిందని అన్నానని, అయితే నోరు విప్పవద్దని ఆయన ఆదేశించారని వివరించారు. అదానీ వ్యవహారంపై కూడా మాలిక్ స్పందించారు. కేవలం మూడేళ్ల కాలంలోనే ఆయన చాలా సంపద పోగేసుకున్నారని తెలిపారు. అదానీ రూ.20 వేల కోట్లు ఆర్జించారంటూ కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ పార్లమెంటులో చెప్పారని, ఆ డబ్బు ఎలా వచ్చిందో ప్రభుత్వం సమాధానం ఇవ్వాలని కోరారని, అయితే ఆ వైపు నుంచి జవాబు రాలేదని అన్నారు. రాహుల్ రెండు రోజులు మాట్లాడినా ఎవరూ బదులివ్వలేదని, ఎందుకంటే మోడీ వద్ద జవాబు లేదని చెప్పారు. అదంతా మన సొమ్మేనని తాను చెబుతున్నానని అన్నారు.

'వాళ్ల వారి ముఖ్యమంత్రుల నుండి దోచుకొని అదానీకి ఇచ్చారు. ఆయన దానితో వ్యాపారం చేశాడు. ఆ డబ్బంతా మనదేనని అంటున్నా' అని మాలిక్ చెప్పారు. తాను గోవాలో ఉన్నప్పుడు అక్కడి ముఖ్యమంత్రి అవినీతిపై మోడీకి ఫిర్యాదు చేశానని, ఫలితంగా తనను గవర్నర్ పదవి నుంచి తొలగించారని, సిఎం మాత్రం పదవిలో కొనసాగారని వివరించారు. ప్రధాని పర్యవేక్షణలోనే అవినీతి జరిగిందని, అందులో ఆయనకూ వాటా ఉందని, మొత్తం డబ్బంతా అదానీకి పోతుందని విమర్శించారు. ప్రభుత్వాన్ని మార్చాల్సిందిగా మాలిక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 'మీరు మళ్లీ వారికే ఓటేస్తే ఆ తర్వాత మీకు మరోసారి ఓటేసే అవకాశమే ఉండదు. ఆయన మిమ్మల్ని ఓటు వేయనీయడు. ప్రతిసారీ నేనే గెలుస్తాను. అనవసరంగా ఎన్నికలపై దండగ ఖర్చు ఎందుకని అంటాడు' అని ఎద్దేవా చేశారు.

గ్రీస్‌లో హంగ్ పార్లమెంట్

- ఏకైక అతి పెద్ద పార్టీగా కిరియాకోస్ మిత్సో పార్టీ
- కమ్యూనిస్టులకు పెరిగిన ఓటింగ్ శాతం

ఏథెన్స్: ఆదివారం జరిగిన గ్రీస్ పార్లమెంటు ఎన్నికల్లో ప్రధాన మంత్రి కిరియాకోస్ మిత్సో టాకిస్ నేతృత్వంలోని మితవాద న్యూ డెమొక్రసీ పార్టీ ఏకైక అతి పెద్ద పార్టీగా నిలిచినప్పటికీ, అది మెజార్టీకి దూరంలో ఉంది. 96 శాతం ఓట్లు లెక్కించేసరికి కిరియాకోస్ మిత్సో పార్టీ 40 శాతం ఓట్లు సాధించింది. సిరిజా నేతృత్వంలోని ప్రతిపక్ష పార్టీకి 20 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. సోషలిస్టుల కంచుకోట అయిన క్రీట్‌లో మితవాద పార్టీ ఊహించని విధంగా పుంజుకుంది.గ్రీస్ కమ్యూనిస్టు పార్టీ (కెకెఇ) 7.2 శాతం ఓట్లు సాధించింది. గతసారితోపోల్చితే కమ్యూనిస్టులకు ఓటింగ్ పెరిగింది. ఇది నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా సాగించిన పోరాటానికి లభించిన విజయంగా గ్రీస్ కమ్యూనిస్టు పార్టీ పేర్కొంది. సిప్రాస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన నూతన దామాషా ఎన్నికల విధానం ప్రకారం 300 మంది సభ్యులున్న పార్లమెంటులో కనీస మెజార్టీకి అవసరమైన 151 సీట్లు సాధించాలంటే కనీసం 46 శాతం ఓట్లు రావాలి. కిరియాకోస్ మిత్సో పార్టీకి 40 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. గత ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన యూనిస్ పరాఫ్‌కి చెందిన మేరా 25 పార్టీ, మరి కొన్ని చిన్న పార్టీలు పార్లమెంటులో ప్రవేశానికి అవసరమైన 3 శాతం ఓట్లను సాధించలేకపోయాయి. మొత్తం మీద ఈ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు ఏక పార్టీ పాలనకు వ్యతిరేకంగా ఉందన్నది స్పష్టం. సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు కిరియాకోస్ మిత్సో సుముఖత చూపడం లేదు. ప్రస్తుత ప్రతిష్టంభనకు మళ్లీ ఎన్నికలు నిర్వహించడమే మార్గమని ఆయన అన్నారు.

బిబిసికి ఢిల్లీ హైకోర్టు సమన్లు

న్యూఢిల్లీ : 'ఇండియా ది మోడీ క్వశ్చన్ డాక్యుమెంటరీ' సిరీస్‌ను పోస్ట్ చేసిన బ్రిటీష్ బ్రాడ్‌కాస్ట్ కార్పొరేషన్ (బిబిసి)కి ఢిల్లీ హైకోర్టు సమన్లు జారీ చేసింది. జస్టిస్ సచిన్ దత్తా ధర్మాసనం సోమవారం బిబిసి సహా ప్రతివాదులకు సమన్లు జారీ చేసింది. సెప్టెంబర్ నెలలో పరిశీలిస్తామని జాబితా చేసినట్లు తెలిపింది. యుఎస్‌కి చెందిన బిబిసి విడుదల చేసిన డాక్యుమెంటరీ భారతదేశం, న్యాయవ్యవస్థతోపాటు ప్రధాని మోడీ ప్రతిష్టకు భంగం కలిగించిందంటూ గుజరాత్‌కు చెందిన ఓ ఎన్‌జిఒ సంస్థ పరువునష్టం దావా వేసిన సంగతి తెలిసిందే. ప్రధాని మోడీపై రూపొందించిన బిబిసి డాక్యుమెంటరీని ప్రచురించకుండా అడ్డుకోవాలంటూ దాఖలైన పిటిషన్‌పై ఇటీవల ఢిల్లీ రోహిణి కోర్టు కూడా బిబిసికి సమన్లు జారీ చేసింది. గుజరాత్ 2002 అల్లర్లకు అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న మోడీనే కారణమని బిబిసి డాక్యుమెంటరీ పేర్కొంది. మోడీ ప్రధాని బాధ్యతలు స్వీకరించిన 2014 నుంచి భారత్‌లో పరిస్థితులపై చర్చించింది.

నిషేధిత కార్బిన్ చిత్రం జూన్ 25న ప్రదర్శన

ప్రధాని పెరట్లోనే

లండన్: నిషేధిత జెరిమి కార్బిన్ ఫిల్మ్‌ను ప్రధానమంత్రి రిషి సునాక్ సొంత పెరటి దొడ్డిలో వచ్చే నెల 25న ప్రదర్శించనున్నారు. ప్రధాని సునాక్ ప్రాతినిధ్యం వహిస్తున్న నార్త్ యార్క్‌షైర్‌లోని రిచ్‌మండ్ లేబర్ పార్టీ మాజీ నాయకుడు జెరిమి కార్బిన్‌ను టార్గెట్‌గా చేసుకుని 'కొన్ని స్వార్థపర శక్తులు పన్నిన కుట్ర' ను బట్టబయలు చేసేదిగా 'ఓహ్ జెరిమి కార్బిన్- ది బిగ్ లై' చిత్రం ఉండడంతో, దీనిని ప్రదర్శించకుండా చేసేందుకు ప్రభుత్వం నిషేధం విధించింది. కార్బిన్ చిత్రాన్ని నిషేధించడం ద్వారా వారు కార్బినిజాన్ని పాతి పెట్టవచ్చని భావించారు. కానీ, దానికి భిన్నంగా ఇటీవల 70 వేల మంది లేబర్ పార్టీ సభ్యులు, సానుభూతి పరులు మిస్టర్ కార్బిన్‌ను తిరిగి లేబర్ పార్టీలోకి తీసుకోవాలని కోరుతూ పిటిషన్‌పై సంతకాలు చేశారు. కార్బిన్ చిత్ర నిర్మాత నార్మన్ థామస్ మాట్లాడుతూ, నిషేధం విధించినప్పటికీ, వేసవిలో మరిన్ని ప్రదర్శనలు నిర్వహిస్తామని అన్నారు. జూన్25న (ఆదివారం) మధ్యాహ్నం రెండు గంటలకు రిచ్‌మండ్‌లోని కమ్యూనిటీ, సంగీత వేదిక కామ్రేడ్స్ క్లబ్‌లో దీనిని ప్రదర్శించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఉక్కుపై ఇంకా గోప్యమే

- సెక్షన్ 8 (1) మేరకు చెప్పకూడదన్న కేంద్రం
- కర్మాగారం విలువ ఖరారు చేయలేదని వెల్లడి
- ఆర్‌టిఐ దరఖాస్తుపై ఆర్ఐఎన్ఎల్ విముఖత

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటుపరం చేస్తున్నట్లు కేంద్రం స్పష్టం చేస్తున్నప్పటికీ, అందుకు సంబంధించిన విధానాలను మాత్రం గోప్యంగా ఉంచుతోంది. అసలు కర్మాగారం వాస్తవ విలువ ఎంత, ఆ సంస్థకు ఇప్పటివరకు పెడుతున్న పెట్టుబడులు, కేంద్రం అందిస్తున్న సహాయ కార్యక్రమాలు వంటివి కూడా చెప్పేందుకు ఆర్ఐఎన్ఎల్ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్) కూడా విముఖత వ్యక్తం చేస్తోంది. ఉక్కు కర్మాగారం పరిస్థితిపై స.హ చట్టం కార్యకర్త ఇనగంటి రవికుమార్ కేంద్రాన్ని కోరగా అనేక అంశాలపై గోప్యతతో కూడిన సమాధానాలనే ఇవ్వడం గమనార్హం.

విశాఖ ఉక్కును వంద శాతం పెట్టుబడుల ఉపసంహరణపై అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఇంతవరకు కర్మాగారం వాస్తవ విలువనే నిర్ధారించలేదని స్పష్టం చేయడం విశేషం. విలువను నిర్ధారించేందుకు ఏర్పాటుచేసిన ఎర్నస్ట్-యంగ్ ఎల్ఎల్‌పి సంస్థ, న్యాయసలహాదారుగా ఉన్న చాంద్‌లోక్, మహాజన్‌ల నుంచి ఎటువంటి సమాచారం ఇంకా రాలేదని కేంద్రం స్పష్టం చేసింది. ముందుగా ఈ వివరాలు కావాలని దీపం శాఖను కోరగా, ఈ దరఖాస్తును ఆర్ఐఎన్ఎల్‌కు బదలాయించారు. అక్కడి నుంచి కూడా సమాధానం రాలేదు. సహ చట్టంలోని 8 (1) కింద ఈ వివరాలు ఇవ్వలేదని తేల్చిచెప్పడం గమనార్హం. కేంద్రం నుంచి విశాఖ ఉక్కుకు ఇచ్చే సహాయం, రిలీఫ్ కార్యక్రమాల వివరాలు కూడా ఇదే సెక్షన్ కింద వివరాలు చెప్పలేమని స్పష్టం చేయడం గమనార్హం. ఇందుకు ఆ శాఖ చెప్పిన కారణాలు ఆశ్చర్యం కలిగించేవిగా కనిపిస్తున్నాయి. ఉక్కు ప్రైవేటీకరణ టెండర్లలో పాల్గొనే సమయంలో ఈ వాణిజ్య రహస్యాలు, మేథో సంపత్తి వివరాలు హాని కలిగిస్తాయని చెప్పడం గమనార్హం. చివరకు ప్రజా ప్రయోజనాలు కూడా దెబ్బతింటాయని అందులో పేర్కొన్నారు. మరికొన్ని అంశాలపై తమ వద్ద సమాచారం లేదని ఆర్ఐఎన్ఎల్ పేర్కొంది. కర్మాగారాన్ని పరిరక్షించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి కేంద్రానికి వెళ్లిన లేఖలు, సంస్థ ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేసేందుకు, సంస్థ భూములను విక్రయించేందుకు తీసుకుంటున్న చర్యల వివరాలు కూడా తమవద్ద లేవని స్పష్టం చేసింది. పెట్టుబడుల ఉపసంహరణపై కన్సల్టెంట్ల నివేదికలు, బిడ్డింగ్‌లో అనుసరిస్తున్న విధానాలపైనా వివరాలు లేవని పేర్కొంది.

సొంత గనులు లేకనే..

విశాఖ ఉక్కు కోసం ఇతర ప్రాంతాల నుంచి ఇనుప ఖనిజం కేటాయింపులపై అడిగిన ప్రశ్నలకు కూడా గతంలో జరిగిన సంప్రదింపుల వివరాలను అందించారు. ప్రధానంగా విశాఖ ఉక్కు కేవలం ఎన్ఎండిసిపైనే ఆధారపడడం, సొంత గనులు లేకపోవడం వల్లే కర్మాగారానికి నష్టం వాటిల్లుతున్నట్లు ఆర్ఐఎన్ఎల్ చెప్పింది.

నార్కోటిక్ పరీక్షలకు సిద్ధం

- బ్రిజ్ భూషణ్ ఛాలెంజ్‌ను స్వీకరించిన రెజ్లర్లు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

నార్కోటిక్ పరీక్షకు సిద్ధమని అగ్రశ్రేణి రెజ్లర్లు స్పష్టం చేశారు. ఎంపి బ్రిజ్ భూషణ్ సవాల్‌ను ఢిల్లీలో నిరసన తెలుపుతున్న అగ్రశ్రేణి రెజ్లర్లు స్వీకరించారు. ఆదివారం రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షులు, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ తనతోపాటు వినేష్ ఫోగట్, బజరంగ్ పూనియాలకు నార్కోటెక్ పరీక్ష చేయించుకోవాలని డిమాండ్ చేశారు. వినేష్ ఫోగట్, బజరంగ్ పునియా మాత్రమే కాకుండా మైనర్ రెజ్లర్ సహా ఏడుగురు ఫిర్యాదుదారులు కూడా తనిఖీకి సిద్ధంగా ఉన్నారని నిరసనకారులు మీడియాకు తెలిపారు. ఈ పరీక్షను దేశం ముందు ప్రత్యక్ష ప్రసారం చేయాలని వినేష్ ఫోగట్ డిమాండ్ చేశారు. బిజెపి ఎంపి నుంచి బాలికలు ఎదుర్కొంటున్న బాధలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. ఈ పరీక్షలు సుప్రీంకోర్టు పర్యవేక్షించాలని కూడా ఆందోళనకారులు డిమాండ్ చేశారు. అబద్ధాలు ఆడుతున్న బ్రిజ్‌భూషణ్ ప్రజలను తప్పుదోవ పట్టించడం మానేయాలని బజరంగ్ పూనియా కోరారు. మంగళవారం సాయంత్రం ఇండియాగేట్‌లో నిర్వహించనున్న క్యాండిల్‌లైట్ మార్చ్, 28న నూతన పార్లమెంట్ ముట్టడి నిరసనపై పోలీసులు బలప్రయోగం చేయొద్దని క్రీడాకారులు అభ్యర్థించారు. ఆందోళన శాంతియుతంగా ప్రారంభమైందని వినేష్ ఫోగట్ తెలిపారు. 28న పార్లమెంట్ ముట్టడి నేపథ్యంలో ఢిల్లీ సరిహద్దుల్లో వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని పోలీసులు నిర్ణయించారు.

బెంగాల్‌లో గ్రామీణ పేదలకు ఉపాధి హామీ దూరం

- కోటి సంతకాలతో సిజెఐకు విజ్ఞప్తి
- ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి వెంకట్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశమంతా ఉపాధి హామీ పనులు సాగుతూ ఉంటే పశ్చిమ బెంగాల్‌లో ఏడాదిగా గ్రామీణ పేదలు ఉపాధి హామీకి దూరమయ్యారని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యుయు) జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ అన్నారు. మమతా బెనర్జీ ప్రభుత్వం అవినీతి, అరాచకత్వానికి తోడు కేంద్ర ప్రభుత్వం ద్రోహం వల్ల కోట్లాది మంది బెంగాల్ గ్రామీణ పేదలు ఉపాధి హామీని కోల్పోయారని అన్నారు. బెంగాల్‌లో ఉపాధి హామీ పనులు, గ్రామీణ పేదల స్థితిగతులను పరిశీలించేందుకు ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి వెంకట్, బెంగాల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుషార్ ఘోష్ నాయకత్వంలోని ఒక బృందం సోమవారం అనేక గ్రామాల్లో పర్యటించింది. ఉపాధి హామీ పనులు లేక, ఇతర పనులేమీ లభించక, వలసలు పోలేక జీవనం కడు దుర్భరంగా మారిందని గ్రామీణ పేదలు బృందానికి చెప్పుకున్నారని వెంకట్ తెలిపారు. ఉపాధి పనులు ఆపివేయటానికి ప్రధాన కారణం రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఎంసి ప్రభుత్వం అండతో ఆ పార్టీ కార్యకర్తలు హోల్ సేల్‌గా ఉపాధి హామీ నిధులను కాజేశారని, జాబ్ కార్డులు కూలీల వద్ద కాకుండా మస్టర్లు వేసే సూపర్ వైజర్లు స్వాధీనం చేసుకున్నారని అన్నారు. ఏడాది క్రితం ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు రూ.5,520 కోట్లకుపైగా ఉపాధి బకాయిలు ఉన్నాయని, నిజమైన లబ్ధిదారులకు ఏడాది కాలంగా ఈ డబ్బులు అందక నిస్సహాయ స్థితిలో ఉన్నారని తెలిపారు.

మతాంతర వివాహానికి పరివార్ అడ్డు

- విధిలేక వాయిదా వేసుకున్న బిజెపి నేత

డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్‌కు చెందిన ఓ బిజెపి నాయకుడు తన కుమార్తెను ముస్లిం యువకుడికి ఇచ్చి వివాహం చేసేందుకు సిద్ధమయ్యాడు. ఆహ్వాన పత్రికలు కూడా అచ్చయ్యాయి. అవి సోషల్ మీడియాలోనూ వైరల్ అయ్యాయి. ఔరా... ఇంత పని చేస్తావా అంటూ విహెచ్‌పి, బజరంగ్‌దళ్ కార్యకర్తలు ఆ నాయకుడిపై ఫైర్ అయ్యారు. నానా రభస సృష్టించారు. దీంతో చేసేదేమీ లేక ఆయన ఆ వివాహాన్ని వాయిదా వేసుకున్నాడు. 'నేను నా కుమార్తె వివాహాన్ని ఓ ముస్లిం యువకుడితో జరపాలని నిర్ణయించాను. అందరికీ తెలియజేశాను కూడా. ఇది 21వ శతాబ్దమని, యువతీ యువకులు తమకు నచ్చిన వారిని వివాహం చేసుకోవచ్చని అంటూ అందరూ ఈ పెళ్లికి అంగీకరించారు' అని మాజీ ఎమ్మెల్యే, పౌరీ మున్సిపల్ కార్పొరేషన్ ఛైర్మన్ యశ్‌పాల్ బెనమ్ విలేకరులకు చెప్పారు. ఈ వివాహం ఈ నెల 28న జరగాల్సి ఉంది. వివాహం జరిపేందుకు పరిస్థితులు అనుకూలంగా లేవన్న విషయం అర్థమైందని, దీంతో వాయిదా వేశామని ఆయన వివరణ ఇచ్చారు. వివాహ ఆహ్వాన పత్రిక సామాజిక మాధ్యమాలలో వైరల్ కాగానే విహెచ్‌పి, బజరంగ్‌దళ్ కార్యకర్తలు పౌరీ ఘర్వాల్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మలు తగలబెట్టారు. వివాహాన్ని వ్యతిరేకిస్తూ తనకు వ్యక్తిగతంగా సందేశాలు వస్తున్నాయని యశ్‌పాల్ చెప్పారు. పోలీసు రక్షణలో వివాహం జరిపించడం తనకు ఇష్టం లేదని, ఈ కష్టకాలంలో వరుని కుటుంబం తనకు అండగా నిలిచిందని తెలిపారు.

సంఘ్ పరివార్ సీనియర్ నేతలు కొందరు తనను కలిశారని యశ్‌పాల్ అన్నారు. 'ప్రపంచంలో అన్ని రకాల ప్రజలు ఉంటారు. కొందరేమో నాతో గౌరవంగా మాట్లాడారు. మరికొందరు కటువుగా మాట్లాడారు. వరుని కుటుంబసభ్యులు మంచి వారు. కేవలం ముస్లింలు అన్న కారణంతో వారిని నిర్లక్ష్యం చేయడం సరికాదు. నా రాజకీయ జీవితాన్ని నాశనం చేస్తానని చాలా మంది బెదిరించారు. నాకు నా కుమార్తె సంతోషమే ముఖ్యం' అని స్పష్టం చేశారు. లక్నో యూనివర్సిటీలో చదువుతున్న సమయంలోనే యశ్‌పాల్ కుమార్తె ముస్లిం యువకుడిని ప్రేమించింది.

గయానా పాఠశాలలో అగ్ని ప్రమాదం

- 20 మంది చిన్నారులు మృతి

జార్జ్ టౌన్ (గయానా) : గయానాలోని ఒక పాఠశాల వసతిగృహంలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో 20 మంది చిన్నారులు మృతి చెందారు. అనేక మంది గాయాలపాలైనట్లు అధికారులు తెలిపారు. మహదియా పట్టణంలోని ఒక సెకండరీ పాఠశాలకు చెందిన వసతి గృహంలో ఈ అగ్ని ప్రమాదం జరిగిందని గయానా ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. సోమవారం తెల్లవారుజామను చిన్నగా ప్రారంభమైన అగ్ని ప్రమాదం తరువాత ఒక్కసారిగా భవనం మొత్తం వ్యాపించాయని తెలిపింది. అదే సమయంలో భారీ ఉరుములు, తీవ్రమైన గాలులతో వర్షం కురువడంతో సహాయక కార్యక్రమాలకు ఆటకం కలిగిందని ప్రభుత్వం తన ప్రకటనలో తెలిపింది. అయినా చిన్నారులను రక్షించడానికి సహాయక బృందాలు శక్తి మేరకు అన్ని ప్రయత్నాలు చేశాయని తెలిపింది. అనేక మందికి గాయాలయ్యాయని, ఇందులో ఏడుగుర్ని చికిత్స కోసం రాజధాని జార్జ్ టౌన్ తరలించినట్లు అధికారులు చెప్పారు.

మణిపూర్‌లో మళ్లీ హింసాకాండ

(మొదటి పేజీ తరువాయి)

సంగతి తెలిసిందే. సుమారు వారం రోజులు పాటు కొనసాగిన ఘర్షణల్లో 70 మందికి పైగా మరణించగా, వందల సంఖ్యలో వ్యక్తులు గాయపడ్డారు. 35 వేలకు పైగా ఇళ్లను పూర్తిగానూ, పాక్షికంగానూ దగ్ధమయ్యాయి. దీంతో వేలాది మంది నిరాశ్రయులయ్యారు. కుకీలు, మైతీలకు మధ్య సమస్యను కేంద్రం, రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వాలు తప్పుగా అర్థం చేసుకోవడం వల్లే మణిపూర్ అల్లకల్లోలమైందని ప్రతిపక్షాలు విమర్శించాయి.

మాజీ ఎమ్మెల్యేతో సహా ముగ్గురి అరెస్టు

సోమవారం అల్లర్లకు సంబంధించి ఒక మణిపూర్ మాజీ ఎమ్మెల్యేతో సహా ముగ్గుర్ని అరెస్టు చేసినట్లు ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ సోమవారం సాయంత్రం వెల్లడించారు. న్యూ చెకాన్ ప్రాంతంలో ఇళ్లను దగ్ధం చేయడం, షాపులను బలవంతంగా మూయించడంలో ఈ ముగ్గురి పాత్ర ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. వీరు ముగ్గురూ ఆయుధాలు ధరించి స్థానికులను భయపెట్టారని చెప్పారు. అస్సాం రైఫిల్స్ వీరిని అదుపులోకి తీసుకుని స్థానిక పోలీసులకు అప్పగించారని, వారి వద్ద నుంచి మూడు షాట్‌గన్స్ కూడా స్వాధీనం చేసుకున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

వేసవి విడిది

ఫ్యాషన్



- వడ్డే కుశాగ్ర,
3వ తరగతి,
ఉయ్యూరు, కృష్ణా జిల్లా.

మామిడి పండు



పండు పండు మామిడి పండు
వేసవిలో దొరికే పండు
పిల్లలు పెద్దలు మెచ్చే పండు
అందరికి తెగ నచ్చే పండు
బంగినపల్లి మామిడి పండు
పసుపు రంగులో ఉండే పండు
కొరికి తింటే కమ్మగ ఉండు
జ్యూసు తాగితే తియ్యగా ఉండు
అందరం తిందాం...ఆరోగ్యంగా ఉందాం.

- నీలం అభిజ్ఞ,
5వ తరగతి,
శ్రీ చైతన్య స్కూలు,
నంద్యాల.



- మౌర్య నాగ తేజ్,
5వ తరగతి,
గోపువానిపాలెం,
కృష్ణా జిల్లా.

అభినందించిన వేళ...

హాయ్ నేస్తాలు! నా పేరు సూర్యతేజ ఆచారి. ఎం.తిమ్మాపురం ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాను. నాకు డ్రాయింగ్ వేయటం అంటే చాలా ఇష్టం. విరామ సమయంలో బొమ్మలు వేస్తుంటాను. మా పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం జరిపినప్పుడు తెలుగు వంటల ప్రదర్శన, కవుల చిత్రపటాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. అందులో మా తెలుగు ఉపాధ్యాయుడు నేను వేసిన తెలుగు కవులు, రచయితల బొమ్మలను కూడా ప్రదర్శనలో ఉంచే అవకాశం ఇచ్చాడు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన కళారాధన అధ్యక్షుడు డా. జి రవికృష్ణ , మా ప్రిన్సిపాల్ కె.లక్ష్మణరావు నా ప్రతిభను చూసి నన్ను ఎంతగానో మెచ్చుకున్నారు. ఇది నాకు చాలా సంతోషాన్ని కల్గించింది. మరి మిమ్మల్నీ ఎవరైనా అభినందించారా? మరి వేసవి విడిదిలో పంచుకోండి.

- యస్ . సూర్యతేజ ఆచారి
9వ తరగతి
యం.తిమ్మాపురం ఆదర్శ పాఠశాల
మహానంది, నంద్యాల జిల్లా

బొమ్మరిల్లు

- కె. సందీప్,
4వ తరగతి,
ప్రొఫెసర్. ఎం.వి.ఎస్.కె. ఎం.
యు.పి స్కూలు,
గుంటూరు జిల్లా.

- నీలం ఆస్మిత,
నంద్యాల.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

జీవన the family

JEEVANA

మీకోసం :

చర్మంపై దద్దుర్లు, మంట, వాపు, నొప్పి వంటి సమస్యలున్నప్పుడు ఆ ప్రాంతంలో అరటిపండు తొక్కతో రుద్దాలి.

జీవన సౌరభం

భయంతో ఏ పనిచేసినా విజయాన్ని సాధించలేము.. వివేకంతో చేసే పని సత్ఫలితాన్నిస్తుంది.

మూడు గంటలు స్విమ్మింగ్ చేసి

చెన్నైలో తొరైపాక్కమ్‌కు చెందిన లక్షయ్ కృష్ణ కుమార్ అందరి పిల్లాడిలా కాదూ... మానసిక ఎదుగుదల సమస్యతో బాధపడుతున్నాడు. అయినా 11 ఏళ్ల వయస్సుకే సముద్రంలో సుమారు మూడు గంటల పాటు స్విమ్మింగ్ చేసి, సంగీతం నేర్చుకుని, అందులో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి ఆసియా బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించాడు.

లక్షయ్ కృష్ణ మూడేళ్ల వయస్సులో ఉన్నప్పుడు అతని కదలికలో మార్పులను తల్లిదండ్రులు ఐశ్వర్య, కృష్ణకుమార్ గుర్తించారు. వైద్యులను సంప్రదించగా ఆటిజంతో బాధపడుతున్నట్లు తెలిపారు. చాలా విషయాల్లో స్పందించని లక్షయ్ కొన్ని విషయాల్లో హైపర్‌యాక్టివ్‌గా ఉండటంతో అతన్ని భరించడం కష్టంగా ఉండేది. దాంతో వైద్యులను సంప్రదించగా చైల్డ్ పాథాలజిస్టులు, ఆక్యుపేషనల్ థెరపిస్టులు చేయించమని నిపుణులు సూచించారు. స్విమ్మింగ్‌లో శిక్షణ ఇవ్వమని కోరారు. కాని లక్షయ్ తండ్రి ఆ వైపుగా ఆలోచన చేయలేదు. ఓ రోజు కుటుంబం మొత్తం కలిసి విహారయాత్రకు బీచ్‌కు వెళ్లారు. అక్కడ లక్షయ్ నీళ్లలో మునిగి, ఆడుకుంటూ ఉత్సాహాన్ని కనబరిచారు. అది గమనించిన తండ్రి చెన్నైలోని యాధావి స్పోర్ట్స్ అకాడమీ ఫర్ స్పెషల్ నీడ్స్‌లో చేర్చారు. కోచ్ సతీష్ శివకుమార్ ఆధ్వర్యంలో స్విమ్మింగ్‌లో శిక్షణ తీసుకున్నారు.

శిక్షణలో...

మొదట్లో భయపడిన లక్షయ్ అంచెలంచెలుగా కోచ్ చెబుతున్న అంశాలను గుర్తు పెట్టుకోవడం, ఆచరించడం మొదలుపెట్టి ఈతలో సామర్థ్యాలను పెంపొందించుకున్నాడు. కొద్ది రోజుల్లోనే హెడ్-డౌన్ స్ట్రోక్, బట్టర్ ఫ్లై స్ట్రోక్, బ్రెస్ట్ స్ట్రోక్‌ల్లో నైపుణ్యం సాధించాడు. స్విమ్మింగ్‌కు వెళుతున్న దగ్గర నుంచి లక్షయ్‌లో చాలా మార్పు వచ్చిందని తల్లి ఐశ్వర్య గుర్తించింది. కొన్ని నెలల తర్వాత స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొనడం మొదలుపెట్టారు. కొచ్చి స్విమథాన్‌లో జరిగిన పోటీల్లో పాల్గొని 2 కి.మీల దూరాన్ని ఒక గంట,30 నిమిషాల్లో గమ్యస్థానానికి చేరుకుని అందర్నీ ఆశ్చర్యపరిచాడు. అక్టోబరు 2022లో పూణెలో జరిగిన 5 కి.మీ ఈతని 3 గంటల 33 నిమిషాల్లో పూర్తి చేశాడు. ఎప్పటికప్పుడు తన లక్ష్యాన్ని పెంచుకుంటూ శిక్షణ తీసుకున్నాడు. తర్వాత అదే 5 కి.మీ. దూరాన్ని 2 గంట 40 నిమిషాల్లో పూర్తిచేసి ప్రేక్షకులను విస్మయానికి గురి చేశాడు. ఆటిజం ఉన్న లక్షయ్ అవిశ్రాంత ప్రయత్నాలు విశేషమైన ప్రతిఫలాలను ఇచ్చాయి. ఈ మార్పు అతని తల్లిదండ్రులు ఊహించలేదు. సముద్రం, సరస్సుల్లో ప్రాక్టీసు సెషన్‌ల్లో పాల్గొన్నాడు. 15 కిలోమీటర్ల ఓపెన్ వాటర్ ఈత కొట్టాలనుకున్నాడు. అప్పుడు శిక్షణ ఇచ్చిన కోచ్ వెనకాడారు. లక్షయ్ మాత్రం స్విమ్మింగ్ చేస్తానని నమ్మకం ఇచ్చాడు. దాంతో మూడు నుంచి నాలుగు గంటలు ఈత కొట్టగల సామర్థ్యాన్ని ప్రదర్శించాడు. అతనిపై పూర్తి విశ్వాసంతో గత నెల 30న చెన్నైలో జరిగిన పోటీల్లో పాల్గొని, నీలంకరై నుంచి మెరీనా బీచ్‌లోని ఐకానిక్ కన్నగి విగ్రహం వరకు సుమారు 15 కి.మీ. లను 3 గంటల18 నిమిషాల్లో పూర్తి చేసి ఆసియా బుక్‌ఆఫ్ రికార్డులో ఎక్కడంతో పాటు అందరి ప్రశంసలు అందుకున్నాడు. ప్రస్తుతం లక్షయ్‌కు మాటలు కూడా స్పష్టంగా పలకలేడు. అయినా సంగీతం నేర్చుకునేందుకు సంవత్సరం క్రితం ఆసక్తి కనబరిచాడు. దాంతో వాళ్ల అమ్మ రోజూ క్లాసులకు తీసుకెళ్లి, తీసుకొస్తూ ఉంటుంది. ఆమె ప్రోత్సాహంతో తమిళ థాయ్ వజ్తు పాటను అద్భుతంగా పాడతాడు. పియానో వాయించడం కూడా నేర్చుకుంటూ తోటి పిల్లలకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.

ఎండల వేళ వీటికి దూరంగా ఉండండి..

ఎండలు మండుతున్న వేళ మన శరీరాన్ని ఆరోగ్యంగా, శక్తివంతంగా ఉంచడానికి కావలసిన ఆహారాలపై శ్రద్ధ పెట్టడం చాలా అవసరం. అయితే ఏయే ఆహారపదార్థాలు మేలు చేస్తాయో తెలుసుకుని తినాలి. అలాగే ఏవి తింటే హానికరమో తెలుసుకోవాలి. తినకూడని ఆహారాలను తరచూ తీసుకుంటుంటే విపరీతమైన విరేచనాలు, వాంతులు, కడుపునొప్పి, జీర్ణ సమస్యలు, గ్యాస్ట్రిక్ సమస్యలు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వేసవిలో తినకూడని ఆహారాలేమిటో ఇప్పుడు చూద్దాం..

వేయించిన ఆహారాలు : వేసవిలో వేయించిన పదార్థాలు తరచూ తినడం వల్ల నీరసం, కడుపులో అసౌకర్యం కలుగుతుంది.

మసాలా వంటకాలు : కారం ఎక్కువగా ఉండే వంటకాలను తీసుకోవడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి అధిక చెమట పడుతుంది. వాటికి బదులుగా తేలికపాటి రుచుల్లో ఆహారం సిద్ధం చేసుకోవాలి.

కార్బోనేటేడ్ డ్రింక్స్ : కార్బోనేటేడ్ డ్రింక్స్ ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతాయి. ఈ పానీయాలలో అధిక స్థాయి చక్కెర, ఆర్టిఫిషియల్ రంగులు, రుచులు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మంచివి కావు. వీటికి బదులుగా నీరు, తాజా పండ్ల రసాలు లేదా హెర్బల్ టీ వంటి ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలి.

డెజర్ట్స్ : క్రీమీ డెజర్ట్‌లు తీసుకోవడానికి బదులు తాజా పండ్ల సలాడ్‌లు, పెరుగు లేదా సోర్బెట్‌లు వంటి తేలికపాటి ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలి.

రెడ్ మీట్ : వేసవిలో రెడ్ మీట్ వంటకాలు తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థపై చెడు ప్రభావం పడుతుంది. శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. అందువల్ల దీనికి బదులుగా చేపలు, చికెన్ లేదా ఆకుకూరలను తినడం మంచిది.

సహజనటుడిగా ప్రత్యేక గుర్తింపు

శరత్‌బాబు సినీ ప్రస్థానం

శ్రీకాకుళం జిల్లాలోని ఆమదాలవలసకు చెందిన విజయశంకర దీక్షితులు సుశీలాదేవిల కుమారుడే శరత్‌బాబు. చిన్నతనం నుంచి ఐపీఎస్ కావాలని కలలు కన్న ఆయన అనుకోకుండా నాటకరంగం వైపు వచ్చారు. కళాశాలలో చదువుతున్న రోజుల్లో ఎన్నో నాటకాలు వేసిన శరత్‌బాబు 1973లో విడుదలైన 'రామరాజ్యం'తో హీరోగా తొలి అడుగు వేశారు. రెండో సినిమా కోసం విలన్ పాత్ర పోషించి.. హీరోగానే కాకుండా విలన్, సహాయనటుడిగా సుమారు 250కు పైగా చిత్రాల్లో నటించారాయాన. 'మరో చరిత్ర', 'గుప్పెడు మనసు', 'శృంగార రాముడు', 'ఇది కథ కాదు', '47 రోజులు', 'సీతాకోక చిలుక', 'సితార', 'అన్వేషణ', 'స్వాతిముత్యం', 'సాగరసంగమం', 'సంసారం ఒక చదరంగం', 'క్రిమినల్', 'అన్నయ్య' ఇలా ఎన్నో సినిమాలు ఆయనకు నటుడిగా మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి. శరత్‌బాబు సినిమాల్లోనే కాకుండా సీరియల్స్‌లోనూ రాణించారు. ఈటీవీలో ప్రసారమైన 'అంతరంగాలు' ధారావాహిక ఆయన్ని బుల్లితెర ప్రేక్షకులకు మరింత చేరువ చేసింది. చివరిగా పవన్ కళ్యాణ్ వకీల్‌సాబ్ సినిమాలో కనిపించారు. 'మళ్లీ పెళ్లి'లో నటించారు.

ఇంత త్వరగా చనిపోతారనుకోలేదు : మురళీ మోహన్

శరత్‌బాబు అనారోగ్యంగా ఉన్నారని తెలుసనీ, అయితే ఇంత త్వరగా చనిపోతారనుకోలేదని సీనియర్ నటుడు మురళీమోహన్ అన్నారు. శరత్‌బాబు భౌతిక దేహాన్ని సందర్శించేందుకు ఆయన ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు.



ఇండస్ట్రీకి తీరని లోటు : పోసాని కృష్ణమురళి

ఏపీ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, నటుడు పోసాని కృష్ణమురళి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంచి మనిషి, అజాత శత్రువు అయిన శరత్ బాబు మరణం సినిమా ఇండస్ట్రీకి తీరని లోటని అన్నారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు ప్రకటించారు.

ఒటిటిలో పిఎస్-2

మణి రత్నం తెరెక్కించిన పీరియాడికల్ యాక్షన్ డ్రామా పిఎస్-2 చిత్రం త్వరలో ఓటీటీలోకి రాబోతోంది. విక్రమ్, ఐశ్వర్య రాయ్, త్రిష, కార్తి, జయం రవి, ఐశ్వర్య లక్ష్మి, శోభితా ధూళిపాళ్ల, ప్రకాశ్‌రాజ్, శరత్‌కుమార్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం మే 26 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ కానుంది. అయితే మొదట రెంటల్ సర్వీస్ ప్రాతిపదికన స్ట్రీమింగ్ అవ్వనున్నట్లు సమాచారం. జూన్ రెండో వారం నుంచి అమెజాన్ సబ్‌స్క్రైబర్లకు ఉచితంగా అందుబాటులోకి ఉండనుంది. లైకా ప్రొడక్షన్స్, మద్రాస్ టాకీస్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మించాయి. ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూర్చారు.

బ్రహ్మానందం రెండోకుమారుడి నిశ్చితార్థం

కమెడియన్ బ్రహ్మానందం ఇంట పెళ్లి సందడి మొదలైంది. ఆయన చిన్న కుమారుడు సిద్ధార్థ్ త్వరలో పెళ్లి పీటలెక్కబోతున్నారు. ఐశ్వర్య అనే అమ్మాయిని ఆయన వివాహం చేసుకోనున్నారు. హైద్రాబాద్‌లో ప్రముఖ డాక్టర్ కుమార్తె అయిన ఐశ్వర్య కూడా వైద్య వృత్తే చేస్తున్నారు. వీరి నిశ్చితార్థ వేడుక హైదరాబాద్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఇరు కుటుంబసభ్యులు, బంధువుల సమక్షంలో సిద్ధార్థ్-ఐశ్వర్య ఉంగరాలు మార్చుకున్నారు. ఈ వేడుకకు అలీ, సుబ్బిరామిరెడ్డి సహా పలువురు ప్రముఖులు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. సిద్ధార్థ్ ఉన్నత విద్యను అభ్యసించి, విదేశాల్లో ఉద్యోగం చేస్తున్నారు.

కమల్ ఖాతాలో మరో రికార్డు

ఆరు దశాబ్దాలుగా విలక్షణ నటనతో అలరిస్తున్న కమల్‌హాసన్ ఖాతాలో మరో అవార్డు చేరనుంది. సినీ రంగానికి ఆయన చేసిన సేవలకు గానూ జీవిత సాఫల్య పురస్కారం అందుకోనున్నారు. ఈ నెల 27న అబుదాబిలో జరగనున్న అంతర్జాతీయ భారతీయ చలనచిత్ర వేడుకల్లో కమల్ హాసన్ ఈ అవార్డును అందుకోనున్నారు. ఈ విషయాన్ని ఐఫా నిర్వాహకులు వెల్లడించారు. విశ్వనాయకుడిగా కమల్ ఇప్పటికే ఎన్నో అవార్డులు అందుకున్నారు. ఇప్పుడీ లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు రావడంతో అభిమానులు హర్షిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు చెబుతున్నారు.

తొలి అడుగు ఎవరిదో?

- సూపర్‌కింగ్స్, టైటాన్స్ ఢీ నేడు
- ఫైనల్లో చోటు కోసం అమీతుమీ
- చెపాక్‌లో ఫేవరేట్‌గా ధోనీసేన
- రాత్రి 7.30 నుంచి క్వాలిఫయర్ 1 పోరు

గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్ క్వాలిఫయర్1 పోరుకు సిద్ధమయ్యాయి. ఐపీఎల్16 ఫైనల్లో తొలి అడుగు వేసేందుకు నేడు చెపాక్‌లో స్పిన్ సవాల్‌కు సై అంటున్నాయి. డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటాన్స్ వరుసగా రెండో ఫైనల్లోకి చేరుకునేందుకు ఎదురుచూస్తుండగా.. నాలుగు సార్లు చాంపియన్ చెన్నై సూపర్‌కింగ్స్ రికార్డు స్థాయిలో మళ్లీ తుది పోరులో తలపడేందుకు ఉవ్విళ్లూరుతోంది. గ్రూప్ దశ మ్యాచుల్లో టాప్-2 నిలిచిన గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్ అంతిమ సమరానికి చేరుకునేందుకు రెండు అవకాశాలు దక్కించుకున్నాయి. తొలి చాన్స్‌లోనే ఫైనల్లోకి అడుగుపెట్టే జట్టు ఏదో నేడు చెపాక్‌లో తేలనుంది.

చెన్నై : నిలకడ, బాధ్యతల్లో స్పష్టత, నిరూపించుకునే అవకాశం ఇవ్వటం, సహజశైలిలో రాణించేందుకు స్వేచ్ఛ కల్పించటం.. చెన్నై సూపర్‌కింగ్స్, గుజరాత్ టైటాన్స్ విజయ మంత్ర ఇదే. సూపర్‌కింగ్స్, టైటాన్స్ మైదానంలో అనుసరించే వ్యూహాలు పూర్తి భిన్నం. కానీ జట్టును విజయ పంథాలో నడిపించేందుకు అనుసరించే మార్గాలు మాత్రం ఒకటే కావటం యాదృచ్ఛికం ఏమీ కాదు. ఎం.ఎస్ ధోని నాయకత్వ లక్షణాల నుంచి ప్రేరణ పొందిన హార్దిక్ పాండ్య.. మహి తరహాలోనే కూల్‌గా గుజరాత్ టైటాన్స్‌ను నడిపిస్తున్నాడు. అరంగేట్ర సీజన్లోనే చాంపియన్‌గా నిలిచిన టైటాన్స్.. రెండో సీజన్లో మళ్లీ టైటిల్ నిలుపుకునేందుకు సిద్ధమవుతోంది. ఇక ఐపీఎల్ ఆరంభం నుంచీ అత్యంత నిలకడగా సూపర్‌కింగ్స్‌కు సారథ్యం వహిస్తూ ఏకంగా 12వ సారి చెన్నైకి ప్లే ఆఫ్స్‌కు చేర్చిన నాయకుడు ఎం.ఎస్ ధోని. ఇప్పుడు క్వాలిఫయర్ 1 పోరులో ధోని, హార్దిక్ నాయకులుగా మరోమారు ముఖాముఖి పోరుకు సిద్ధమయ్యారు. సీజన్ ఆరంభ మ్యాచ్‌లో టైటాన్స్, సూపర్‌కింగ్స్ మ్యాచ్‌లో పాండ్యసేన పైచేయి సాధించగా.. ఇప్పుడు సీజన్ 71వ మ్యాచ్‌లో చెన్నై లెక్క సరిచేస్తుందేమో చూడాలి. చెన్నై సూపర్‌కింగ్స్, గుజరాత్ టైటాన్స్ క్వాలిఫయర్ 1 పోరు నేడు చెపాక్‌లో రాత్రి 7.30 గంటలకు ఆరంభం. స్టార్‌స్పోర్ట్స్, జియో సినిమాలో మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారం అవుతుంది.

పిచ్, పరిస్థితులు : చెన్నైలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. చెపాక్ పిచ్ సహజసిద్ధంగా స్పిన్ స్వర్గధామం. ఇక్కడ రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేసే జట్టు మంచు ప్రభావం నుంచి తప్పించుకునే మార్గాలు అన్వేషించాల్సిందే. ఈ సీజన్లో చెపాక్‌లో జరిగిన ఏడు మ్యాచుల్లో నాలుగింట రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసిన జట్టు విజయం సాధించింది. మంచు ప్రభావం సైతం అందుకు ఓ కారణం కావచ్చు!. టాస్ నెగ్గిన జట్టు ఎటువంటి ఆలోచన లేకుండా తొలుత బౌలింగ్ ఎంచుకునే అవకాశం కనిపిస్తుంది.

తుది జట్లు (12 అంచనా) :

గుజరాత్ టైటాన్స్ : శుభ్‌మన్ గిల్, వృద్ధిమాన్ సాహా (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్య (కెప్టెన్), విజయ్ శంకర్, డెవిడ్ మిల్లర్, దసున్ శనక, రాహుల్ తెవాటియ, రషీద్ ఖాన్, యశ్ ధయాల్, మహ్మద్ షమి, నూర్ అహ్మద్, మోహిత్ శర్మ.

చెన్నై సూపర్‌కింగ్స్ : డెవాన్ కాన్వే, రుతురాజ్ గైక్వాడ్, అజింక్య రహానె, శివం దూబె, మోయిన్ అలీ, అంబటి రాయుడు, రవీంద్ర జడేజా, ఎం.ఎస్ ధోని (కెప్టెన్, వికెట్ కీపర్), దీపక్ చాహర్, మహీశ్ తీక్షణ, తుషార్ దేశ్‌పాండే, మతీశ పతిరణ.

ఖోఖోలో సత్తా చాటిన విజయనగరం

- రాష్ట్ర విజేతగా జిల్లా బాల, బాలికల జట్లు

విజేతగా నిలిచిన విజయనగరం బాలుర జట్టు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

రెండు రోజులుగా విజయనగరం కస్పా హైస్కూల్ మైదానంలో జరిగిన అండర్-19 రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో విజయనగరం జిల్లా బాల బాలికల జట్లు విజేతలుగా నిలిచాయి. బాలికల విభాగంలో విజయనగరం విజేతగా నిలవగా తూర్పు గోదావరి జట్టు రెండో స్థానంలో, విశాఖ జట్టు మూడో స్థానంలో నిలిచాయి. బాలుర విభాగంలో విజయనగరం విజయం సాధించగా, ద్వితీయ, తృతీయ స్థానాలను ప్రకాశం, విశాఖ జట్లు కైవశం చేసుకున్నాయి. విజేతలకు విజయనగరం డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, సెట్విజ్ సిఇఒ రామ్ గోపాల్ బహుమతులు ప్రదానం చేశారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో రాణించి రాష్ట్ర ప్రతిష్టను ఇనుమడింపజేయాలని అతిథులు ఆకాంక్షించారు. అనంతరం జాతీయ పోటీలకు ప్రాపబుల్స్‌తో కూడిన జట్టును ఎంపిక చేశారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68